RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 183, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 13 - అక్టోబర్ - 2025, వెల రూ.5/-

## భారత్‌తో దోస్తీ.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర

భారత్-ఆఫ్ఘనిస్థాన్ ఉమ్మడి ప్రకటనపై పాక్ తీవ్ర ఆగ్రహం



ఇస్లామాబాద్‌లోని ఆఫ్ఘన్ రాయబారికి సమన్లు జారీ కశ్మీర్‌ను భారత్‌లో భాగంగా పేర్కొనడంపై తీవ్ర అభ్యంతరం ఉగ్రవాదం పాక్ అంతర్గత సమస్య అన్న ఆఫ్ఘన్ మంత్రి వ్యాఖ్యల తిరస్కరణ

## మా దేశంలో హిందువులపై దాడులు అబద్ధం



హిందువులపై హింస వార్తలను ఖండించిన బంగ్లాదేశ్ చీఫ్ యూనస్

ఇదంతా భారత్ సృష్టిస్తున్న ఫేక్ న్యూస్ అని తీవ్ర ఆరోపణ

జరుగుతున్నవి సాధారణ స్థానిక గొడవలేనని వెల్లడి

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు: మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



- అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య
- ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ
- ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



## వేములవాడలో దర్శనాల నిలిపివేత.. ఈవోపై బండి సంజయ్ ఫైర్

రాజన్న సిరిసిల్ల: వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ వివాదం కాంగ్రెస్, బీజేపీ మధ్య పొలిటికల్ టర్న్ తీసుకుంది. నేటి నుండి వేములవాడ రాజన్న దర్శనాలు నిలిపేస్తున్నట్టుగా ప్రకటన నేపథ్యంలో ఆలయ ఈవోపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడుతున్నారు. మరోవైపు.. ఆలయ ఆర్జిత సేవలను భీమన్న ఆలయానికి మార్చడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీజేపీ శ్రేణులు.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. నేటి నుంచే నామినేషన్లు

- షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధింపు
- నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికే లోపలికి అనుమతి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు.. బీజేపీపై ఉత్కంఠ
- 18 చెక్‌పోస్టులతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు




హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. సోమవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు

# కారు కావాలో.. బుల్డోజర్ కావాలో తేల్చుకోండి..

## జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ సూచన

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉన్నది
- హైదరాబాద్‌లో అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాల్సిందే
- ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజమని అన్నారు
- ఒక్క ఇల్లు కట్టలేదు.. ఒక్క ఇటుక పెట్టలేదు..



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా.. బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. హైదరాబాద్ షేక్‌పేట డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు చెర్క మహేశ్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

# ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

ఢిల్లీ: ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈజిప్ట్ వేదికగా సోమవారం జరగబోయే గాజా శాంతి ఒప్పందానికి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించారు. ఈ మేరకు జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. వివరాల ప్రకారం.. ఈజిప్ట్ వేదికగా నేడు ఇజ్రాయెల్,





## 'రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం.. ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?'

హైదరాబాద్: యూపీఏ హయంలో చారిత్రాత్మక చట్టాలు అమల్లోకి వచ్చాయని చెప్పుకొచ్చారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఇదే సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్టు తెలిపారు. బీజేపీ.. బీసీ వ్యతిరేక పార్టీ.. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే: సీఎం రేవంత్ రెడ్డి



- ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఖరారు
- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్... అధికారం కోసమే కొత్త నాటకాలు!



- వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఎమ్మెల్యే బాలకృష్ణ
- మళ్లీ అధికారం కోసమే వారి పనికిమాలిన ప్రసంగాలు అంటూ విమర్శ
- గత ప్రభుత్వ హయాంలో హిందూపురం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపణ
- వైద్య కళాశాలల అభివృద్ధిని వైసీపీ పట్టించుకోలేదని ధ్వజం

# అమరావతి రైతుల తాజా డిమాండ్స్..!

- ★ రాజధాని ప్రాంతంలో పనుల్ని తిరిగి ప్రారంభించిన కూటమి సర్కార్
- ★ అమరావతి రైతులు తాజాగా మరోసారి తమ గళం వినిపించారు
- ★ అమరావతి రైతు జెఎసి సమావేశం పలు తీర్మానాలు
- ★ ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి



అమరావతి: ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో పనుల్ని తిరిగి ప్రారంభించిన కూటమి సర్కార్.. ఇప్పుడు వాటిని పరుగులు తీయిస్తున్నట్లు చెబుతోంది. అయితే రైతుల విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో న్యాయం జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి రైతులు తాజాగా మరోసారి తమ గళం వినిపించారు. ప్రభుత్వానికి ఈసారి బహిరంగంగానే పలు డిమాండ్లు చేశారు. రేపు సీఆర్డీఏ భేటీ వేళ ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అమరావతి రైతుల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య విధానంపై ఇవాళ గుంటూరులో జరిగిన అమరావతి రైతు జెఎసి సమావేశం పలు తీర్మానాలు చేసింది. ప్రభుత్వ తీరుపై అమరావతి రైతులు తొలిసారి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, సీఆర్డీయేలో అవినీతి పెరిగిందని తీర్మానించారు. పది రోజుల్లో ప్రభుత్వం స్పందించక పోతే

## విశాఖకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ రాక.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన



### మంగళవాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు

### ఏపీకి సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్

అమరావతి: విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్ 3లో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు.

మంగళవాయిద్యాలతో మంత్రికి స్వాగతం..

మధురవాడలోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు

## జగన్ వస్తున్నారని తెలిసి ఆ హామీ ఇచ్చారు: రోజా



- సుమారు రూ. 540 కోట్ల బకాయిలు చెల్లించలేదని రోజా ఆరోపణ
- సీజన్ ముగిసి నాలుగు నెలలైనా రైతులకు అందని డబ్బులు
- జగన్ పర్యటనను దృష్టిలో పెట్టుకునే హామీ ఇచ్చారని విమర్శ
- రైతులు సమావేశం పెట్టుకోవడానికి కూడా అనుమతి నిరాకరిస్తున్నారంటూ ఆగ్రహం

## భారత్‌తో దోస్తీ.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర

ఢిల్లీ: భారత్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల న్యూఢిల్లీలో వెలువడిన భారత్-ఆఫ్ఘనిస్థాన్ సంయుక్త ప్రకటనపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, ఇస్లామాబాద్‌లోని ఆఫ్ఘన్ రాయబారికి సమన్లు జారీ చేసింది. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ ప్రస్తుతం భారత్‌లో ఆరు రోజుల పర్యటనలో ఉన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి (పశ్చిమాసియా, ఆఫ్ఘనిస్థాన్), ఆఫ్ఘన్ రాయబారితో సమావేశమై తమ దేశ తీవ్ర ఆందోళనలను తెలియజేశారు. ముఖ్యంగా, అక్టోబర్ 10న విడుదలైన ఉమ్మడి ప్రకటనలో జమ్మూకశ్మీర్‌పై చేసిన ప్రస్తావనను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. "జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో భాగంగా పేర్కొనడం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలకు స్పష్టమైన ఉల్లంఘన" అని పాక్ విదేశాంగ శాఖ తన అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించిందని, భారత ప్రభుత్వానికి, ప్రజలకు సంఘీభావం ప్రకటించిందని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా, పొరుగు దేశాల నుంచి వెలువడుతున్న అన్ని రకాల ఉగ్రవాద చర్యలను ఇరు దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. ఇదే సమయంలో, తన భారత పర్యటనలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి ముత్తఖీ "ఉగ్రవాదం పాకిస్థాన్ అంతర్గత సమస్య" అని చేసిన వ్యాఖ్యలను కూడా పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఉగ్రవాదాన్ని నియంత్రించడంలో బాధ్యతను తమపైకి నెట్టడం ద్వారా ఆఫ్ఘన్ తాత్కాలిక ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోలేదని పాక్ విదేశాంగ శాఖ పేర్కొంది. గత నాలుగు దశాబ్దాలుగా సుమారు 40 లక్షల మంది ఆఫ్ఘన్ శరణార్థులకు తమ దేశం ఆశ్రయం కల్పించిందని పాకిస్థాన్ గుర్తుచేసింది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంటున్నందున, పాకిస్థాన్‌లో అనధికారికంగా నివసిస్తున్న ఆఫ్ఘన్లు తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. తమ భూభాగంలో నివసిస్తున్న విదేశీ పౌరులను నియంత్రించే హక్కు ప్రతి దేశానికీ ఉంటుందని పాక్ స్పష్టం చేసింది. ఇస్లామిక్ సౌభ్రాతృత్వం, మంచి పొరుగు సంబంధాల స్ఫూర్తితో ఆఫ్ఘన్ పౌరులకు మెడికల్, స్టూడెంట్ వీసాలను జారీ చేస్తూనే ఉన్నామని వివరించింది. ఆఫ్ఘనిస్థాన్ శాంతియుతంగా, స్థిరంగా, అభివృద్ధి పథంలో పయనించాలని పాకిస్థాన్ కోరుకుంటుందని, ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించే ప్రయత్నాలకు మద్దతు కొనసాగిస్తామని పాక్ విదేశాంగ శాఖ తన ప్రకటనను ముగించింది.

## మా దేశంలో హిందువులపై దాడులు అబద్ధం

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై హింస జరుగుతోందంటూ వస్తున్న వార్తలను ఆ దేశ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ తీవ్రంగా ఖండించారు. ఇదంతా భారత్ నుంచి ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్న "ఫేక్ న్యూస్" అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. గత వారం అమెరికన్ జర్నలిస్ట్ మెహదీ హసన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం భారత్‌లో ఫేక్ న్యూస్ ఒక ప్రత్యేకతగా మారిపోయింది. అక్కడి నుంచి తప్పుడు వార్తలు వెల్లువెత్తుతున్నాయి" అని యూనస్ ఆరోపించారు. దేశంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను మతపరమైనవిగా చిత్రీకరిస్తున్నారని, అవి కేవలం భూవివాదాలు వంటి స్థానిక సమస్యల కారణంగా పొరుగువారి మధ్య జరిగిన గొడవలు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్ నిరంతరం ఒత్తిడి తెస్తున్నందున తమ ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు పెరిగాయని అంతర్జాతీయంగా వచ్చిన నివేదికలను ఆయన తోసిపుచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడులను 'అనాగరికమైనవి' అని అభివర్ణించడంపై యూనస్ స్పందిస్తూ, "అసలు డొనాల్డ్ ట్రంప్ అలాంటి వ్యాఖ్యలు చేశారో లేదో, బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో ఆయనకు ఎంతవరకు తెలుసో కూడా నాకు తెలియదు" అని అన్నారు. అయితే, యూనస్ ప్రభుత్వ వాదనలకు భిన్నంగా, గత ఏడాది నవంబర్‌లో సుమారు 30,000 మంది హిందువులు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఢాకా వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. తమపై జరుగుతున్న దాడులు, వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. హిందూ మత గురువు చిన్మయ్ కృష్ణ దాస్‌పై పెట్టిన దేశద్రోహం కేసును ఉపసంహరించుకోవాలని కూడా వారు కోరారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజానికి యూనస్ ఒక విజ్ఞప్తి చేశారు. "మిమ్మల్ని మీరు కేవలం హిందువులుగా కాకుండా, ఈ దేశ పౌరులుగా చూడండి. నన్ను హిందువుగా భావించి రక్షించాలని అడగవద్దు. నేను ఈ దేశ పౌరుడిని, నాకు రాజ్యం నుంచి అన్ని రక్షణలు పొందే హక్కు ఉందని చెప్పండి. అప్పుడు మీకు మరింత రక్షణ లభిస్తుంది" అని ఆయన సూచించారు.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు: మమతా బెనర్జీ

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, "బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి" అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.

అసలేం జరిగింది?: ..ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు. కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## వేములవాడలో దర్శనాల నిలిపివేత.. ఈవోపై బండి సంజయ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఆలయ ఆర్జిత సేవలను భీమన్న ఆలయానికి మార్చడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీజేపీ శ్రేణులు.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో దర్శనాలను నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తుల దర్శనాల కోసం భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారికి సమర్పించే అన్ని రకాల ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, నిత్యకల్యాణం, చండీహోమం తదితర మొక్కులు చెల్లించుకునేందుకు భీమేశ్వర సన్నిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీరాజరాజేశ్వర ఆలయంలో కేవలం ఏకాంత సేవలు మాత్రమే నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులందరూ దీనికి సహకరించాలని అధికారులు కోరారు. అయితే రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా దర్శనాల నిలిపివేత కొన్ని నెలలు పాటు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దర్శనాల నిలిపివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఉన్నపళంగా భక్తుల దర్శనాలు నిలిపివేయడంపై సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులను భీమన్న దేవాలయానికి వెళ్ళ మనడంపై అభ్యంతరం తెలిపారు. ముందస్తుగా ప్రకటన చేయకుండా భక్తులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో ఆలయ అధికారులకు బండి సంజయ్ ఫోన్ చేయడంతో మళ్లీ దర్శనానికి అధికారులు అనుమతిచ్చినట్టు తెలుస్తోంది. దీంతో, ఆర్జిత సేవల తరలింపుపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా హడావిడిగా భీమన్న ఆలయానికి మార్చేస్తున్నట్టుగా ప్రకటన విడుదల చేయడంపై బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఆలయ ఆర్జిత సేవలను భీమన్న ఆలయానికి మార్చడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీజేపీ శ్రేణులు.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో, పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. నేటి నుంచే నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ల కేంద్రంగా ఉన్న షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఉప ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ర్యాలీలుగా వచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల కార్యాలయం వద్దకు వాహనాలను పూర్తిగా నిషేధించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు కేవలం నలుగురిని మాత్రమే కార్యాలయంలోకి అనుమతించనున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే 18 మార్గాల్లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచారు. మరోవైపు, ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉన్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ తరఫున మాగంటి సునీత పేరును ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ కుమార్ బరిలో నిలవనున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. నామినేషన్లు వేయడానికి పది రోజుల సమయం ఉండటంతో, అభ్యర్థులు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారు. పశ్చిమ మండలం డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. అడిషనల్ డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, ఐదుగురు సీఐలు, 9 మంది ఎస్ఐలతో పాటు 59 మంది సిబ్బంది, రెండు ప్లాటూన్ల బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు ఈ భద్రతా వలయం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

మొదటి పేజీ తరువాయి

వివరాల ప్రకారం.. ఈజిప్ట్ వేదికగా నేడు ఇజ్రాయెల్, గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది. ఈ శాంతి ఒప్పందంలో ప్రధాని మోదీ హాజరు కావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకాంక్షించారు. ఈ మేరకు మోదీకి ఆహ్వానం పంపించారు. మరోవైపు.. ఈజిప్ట అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం. చివరి నిమిషంలో ప్రధాని మోదీకి ఈ ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. మోదీ హాజరుపై ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఇరు పక్షాల అంగీకారం..

ఇదిలా ఉండగా.. ఆకలి చావులతో రెండేళ్లుగా అల్లాడిపోతున్న కల్లోలిత గాజాలో శాంతి సాధనకు అడుగులుపడిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో మొదటి దశను వైరిపక్షాలైన ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయి. ఈ మేరకు ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేయబోతున్నాయి. రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం పూర్తిగా ముగింపునకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి దశ ఒప్పందం ప్రకారం.. గాజాలో దాడులు వెంటనే ఆపేయాలి. తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలను అతిత్వరలో హమాస్ మిలిటెంట్లు విడుదల చేయనున్నారు. అందుకు బదులుగా తమ నిర్బంధంలో ఉన్న పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం విముక్తి కల్పించనుంది. అలాగే గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోనుంది.

రెండు కీలకమైన అంశాలపై రాని స్పష్టత..

హమాస్ అధీనంలో 20 మంది బందీలు సజీవంగా ఉన్నట్లు అంచనా. భగవంతుడి దయతో వారందరినీ స్వదేశానికి తీసుకొస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోషల్ మీడియాలో పోస్టుచేశారు. హమాస్ సైతం స్పందించింది. ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లిపోవాలని, గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వం అనుమతించాలని పేర్కొంది. ఇజ్రాయెల్ బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అందుకు బదులుగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలను తమకు అప్పగించాలని తేల్చిచెప్పింది. మరోవైపు రెండు కీలకమైన అంశాలపై స్పష్టత రాలేదు. ట్రంప్ ప్లాన్ ప్రకారం హమాస్ మిలిటెంట్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాలి. గాజా పరిపాలన బాధ్యతలను నిపుణులతో కూడిన స్వతంత్ర పాలస్తీనా అథారిటీకి అప్పగించాలి. ఈ రెండింటిపై హమాస్ గానీ, ఇజ్రాయెల్ గానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

## విశాఖకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ రాక.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

మధురవాడలోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు మంగళవాయిద్యాలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు.

గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ..

ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాకతో భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకుంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో సిఫీ సంస్థ రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా సీనియర్ నేతల హాజరు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులో పాటు సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్ తో పాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరీంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే



హైదరాబాద్: తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్‌డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## 'రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం.. ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?'

మొదటి పేజీ తరువాయి

బీసీ వ్యతిరేక పార్టీ.. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..'రేపు ఢిల్లీకి వెళ్తాం. సుప్రీంకోర్టు తలుపు తడుతాం. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు మేం భయపడం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై మా చిత్తశుద్ధి ప్రజలకు తెలుసు. బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై వెనక్కి తగ్గేది లేదు. బిల్లులు గవర్నర్ దగ్గర పెండింగులో ఉన్నాయి. ప్రధాని దగ్గరికి వెళ్ళి బీజేపీ నాయకులు ఎందుకు అడగడం లేదు?. బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిస్తే మద్దతు ఇస్తాం. బీసీ సంఘాలు ధర్నా చేసినప్పుడు ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?. బీజేపీ నరనరాన బీసీ వ్యతిరేక పార్టీ. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ విమర్శలు చేశారు.

ఆర్టీఐపై కీలక వ్యాఖ్యలు..

నేటితో ఆర్‌టిఐ చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్ళు అయిన సందర్భంగా స్పందిస్తూ.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం, సోనియా గాంధీ దూరదృష్టి నాయకత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చింది. దేశ చరిత్రలో ఆర్‌టిఐ చారిత్రాత్మక నిర్ణయం. ప్రజలకి వాస్తవాలను తెలుసుకోవడానికి మహత్తర అవకాశం ఆర్‌టిఐ ద్వారా కల్పించారు. ప్రజలకు ఆర్‌టిఐ జీవన రేఖగా మారింది. ఈ చట్టం ప్రజలకు ప్రభుత్వ విభాగాల సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చి పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాన్ని తీసుకొచ్చింది. 2014 నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్‌టిఐ కి తూట్లు పొడుస్తోంది. 2019 సవరణలతో సమాచారం కమిషన్ల స్వతంత్రతను బలహీనపరిచాయి. కమిషనర్ల పదవీకాలం (5 సంవత్సరాలు), సేవా షరతులను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించేలా మార్పులు జరిగాయి. స్వయం ప్రతిపత్తితో నిర్వహించే ఆర్‌టిఐ కమిషనర్లు కేంద్రం ఒత్తిడిలకు తల్లొగ్గే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర సమాచారం కమిషన్ ప్రస్తుతం 11 పోస్టులకు బదులుగా కేవలం ఇద్దరు కమిషనర్లతోనే పనిచేస్తోంది. 2025 సెప్టెంబర్ తర్వాత చీఫ్ కమిషనర్ పదవి కూడా ఖాళీగా ఉంటుంది. ఇంతకంటే దుర్మార్గం లేదు. కేంద్రంలోని ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేసే వ్యక్తులు రక్షణ లేకుండా దాడులు, వేధింపులకు గురవుతున్నారు. 2019 సవరణలను రద్దు చేసి కమిషన్ల స్వతంత్రతను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర కమిషన్లలో ఖాళీలను తక్షణమే పారదర్శకంగా భర్తీ చేయాలి. కమిషన్ల పనితీరుపై నిర్దిష్ట ప్రమాణాలు, ప్రజా నివేదికలు తప్పనిసరి చేయాలి' అని డిమాండ్ చేశారు.

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్... అధికారం కోసమే కొత్త నాటకాలు!

అమరావతి: వైసీపీ నేతలు మళ్లీ అధికారంలోకి రావాలనే ఆశతో పనికిమాలిన ప్రసంగాలు చేస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ఏమాత్రం అభివృద్ధి చేయని వారు, ఇప్పుడు కొత్తగా పీపీపీ మోడల్ పై నాటకాలు ఆడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామంలో పర్యటించిన ఆయన, అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాలకృష్ణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో హిందూపురం నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ నేతలు కేవలం అధికారంపై యావతోనే ఉన్నారు. అప్పట్లో వైద్య కళాశాలల అభివృద్ధికి వారు చేసిందేమీ లేదు. ఇప్పుడు మాత్రం అధికారంలోకి రావాలనే ఉబలాటంతో ఏవేవో ఊహించుకుంటూ మాట్లాడుతున్నారు" అని బాలకృష్ణ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిని, ముఖ్యంగా వైద్య విద్యా సంస్థలను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆయన ఆరోపించారు. తన లక్ష్యం హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమేనని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామానికి చేరుకున్న బాలకృష్ణకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో పలువురు స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## జగన్ వస్తున్నారని తెలిసి ఆ హామీ ఇచ్చారు: రోజా




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు మామిడి రైతులను దారుణంగా మోసం చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ. 540 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. సొంత జిల్లా మామిడి రైతులకు బాబు మార్కు మోసం అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. "మోసానికి మారుపేరు చంద్రబాబు! నమ్మిన వారినే మోసం చేయడం ఆయన ప్రత్యేకత. ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, నమ్మి ఓటేసిన ప్రజలను మోసం చేశారు. ఇచ్చిన హామీల గురించి అడిగితే 'నాలుక మందం' అంటున్నారు. ఇప్పుడు సొంత జిల్లా చిత్తూరు మామిడి రైతులకూ చంద్రబాబు తనదైన శైలిలో మోసం చేస్తున్నారు. మా పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో మామిడి రైతుల సమస్యలపై పర్యటించి, వారికి గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. జగనన్న బంగారుపాళ్యానికి రానున్నారన్న సమాచారం తెలిసి, రైతులను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు కొత్త నాటకం ఆడారు. తోతాపురి మామిడి కిలోకు ఫ్యాక్టరీలు రూ.8, ప్రభుత్వం రూ.4 చొప్పున మొత్తం రూ.12 ఇస్తామని హామీ ఇచ్చి, మామిడి రైతుల సమస్య పరిష్కారమైందని అబద్ధ ప్రచారం చేశారు. చంద్రబాబు మాటను నమ్మిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దాదాపు 30 వేల మంది రైతులు 4.5 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఫ్యాక్టరీల వాటా రూ.360 కోట్లు, ప్రభుత్వ వాటా రూ.180 కోట్లు కలిపి, మొత్తం రూ.540 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ మామిడి సీజన్ ముగిసి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు అందలేదు. తమ ఆవేదనను చర్చించుకోవడం కోసం రైతులు రాజకీయాలకు అతీతంగా బంగారుపాళ్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవాలనుకున్నా, ఆ సమావేశానికి అనుమతి ఇవ్వకపోవడం దారుణం. చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా మామిడి రైతుల బకాయిలు తక్షణం చెల్లించాలని చిత్తూరు జిల్లా ఆడబిడ్డగా నేను డిమాండ్ చేస్తున్నాను. మామిడి రైతుల పోరాటానికి ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుంది" అని రోజా పేర్కొన్నారు.

## కారు కావాలో.. బుల్డోజర్ కావాలో తేల్చుకోండి..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారని.. రాష్ట్రంలో రెండేళ్లుగా అధికారంలో ఉన్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో బుద్ధి చెబితేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తదని అన్నారు. రెండేళ్లలో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఖర్చు పెడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఓటుకు రూ.10 వేలు కూడా ఇస్తామంటారని తెలిపారు. బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే మోరీలో వేసినట్లే అని అన్నారు. హైదరాబాద్‌లో అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాల్సిందే అని కేటీఆర్ అన్నారు. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందే అన్నారు. అప్పుడే ఎన్నికల హామీల అమలులో చేసిన మోసంతో ప్రజలు కోపంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుంటుందన్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4వేల పెన్షన్ వస్తుందని.. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని స్పష్టం చేశారు. అదే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. ప్రజలను.. ఎంత మోసం చేసినా ప్రజలు ఏమీ అనరనే ధీమాలోకి వెళ్లిపోతారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఈ రెండేళ్లుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందని మండిపడ్డారు. ఒక్క ఇల్లు కట్టలేదు.. ఒక్క ఇటుక పెట్టలేదు.. కానీ 2.30లక్షల అప్పు మాత్రం చేసిందన్నారు. గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి, హైదరాబాద్‌లో ఇళ్లు కూలగొట్టిస్తున్నాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ళ ఇండ్లపైన బుల్డోజర్లను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నదని మండిపడ్డారు. అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసన్నారు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని కూడా తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశాడని ఆరోపించారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ముస్లింలకు ఇస్తామని చెప్పిన స్మశానం విషయంలో కూడా మోసం చేశారని తెలిపారు. తెలిసి మరీ ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజమని అన్నారు. ఆయన నిజాయితీగా చెబుతూ మరీ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఆయన గతంలోనే 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిండన్నారు. రెండు సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన రెండు సంవత్సరాలు కేవలం కేసీఆర్ నామం జపం చేసి కాలం గడిపేసిండన్నారు.




## అమరావతి రైతుల తాజా డిమాండ్స్..!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, సీఆర్డీయేలో అవినీతి పెరిగిందని తీర్మానించారు. పది రోజుల్లో ప్రభుత్వం స్పందించక పోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం వచ్చి దాదాపు 15 నెలలు అయినప్పటికీ రైతులకు సంబంధించి అనేక సమస్యలు ఇప్పటికే పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. అనేకసార్లు సిఆర్‌డిఏ అధికారులు, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణకు వినతిపత్రాలు ఇచ్చినా, గ్రీవెన్స్ సదస్సులలోనూ, వారి దృష్టికి తీసుకువచ్చినా నేటి వరకూ పరిష్కారం కాలేదన్నారు. అసైన్డ్ రైతుల సమస్య, కౌలు చెల్లింపు క్రమబద్ధీకరణ, రోడ్డుపోటు ప్లాట్ల సమస్య, ప్లాట్ల కేటాయింపు సమస్య, గ్రామ కంఠాల సమస్య, అసంబద్ధమైన ఎఫ్ఎస్ఐ విధానం, ఇతర సమస్యల పట్ల అధికారుల, ప్రభుత్వ అలసత్వ ధోరణి, క్రిందిస్థాయి అధికారుల అవినీతి చర్యలపై నిర్లక్ష్య ధోరణి పట్ల రైతులు, రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అమరావతి అభివృద్ధి కార్యక్రమాల్లో లోపించిన రైతుల భాగస్వామ్యం, స్వయం ఉపాధి రూపకల్పనలో వైఫల్యం వల్ల రైతులు, రైతు కూలీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించబడుతున్నారని వారు తెలిపారు. అమరావతి ఉద్యమంలో ముందుండి పోరాడిన అమరావతి ఐక్య కార్యాచరణ సమితి(జెఏసి)పై తీవ్ర ఒత్తిడి వస్తున్నందువల్ల గుంటూరులో జేఏసీ సమావేశమై పలు డిమాండ్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. వీటిని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మున్సిపల్‌శాఖ మంత్రి, సంబంధిత ప్రజాప్రతినిధులు రైతు జేఏసీతో రానున్న పదిరోజుల్లో సమావేశం ఏర్పాటు చేయాలని వారు కోరారు. రైతు సమస్యలు పరిష్కారం గురించి చర్చించి కాలవ్యవధిని నిర్ణయించి అమలు చేయాల్సిందిగా డిమాండు చేశారు. ప్రతి రెండు నెలలకు రైతు జెఏసితో సంయుక్త సమావేశం జరపాలని, ఆ సమావేశంలో పురోగతిని సమీక్షించాలని కోరారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భూ సమీకరణకు భూమి ఇచ్చిన రైతులు, రైతు కూలీల విస్తృత సమావేశం జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను నిర్ణయించాలని తీర్మానం చేశారు.



## చాపలు పోసేందుకు తయారైన సింగరేణి జిఎం ఆఫీస్. అతి సులువుగా భూములు తీసుకున్న దళితుల దగ్గర సింగరేణి మరియు ప్రభుత్వ అధికారులు



నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 12: దళితులు భూములు గవర్నమెంట్ ప్రతినిధులు సులువుగా తీసుకొని దళితులను దరిద్రులను చేసిన ప్రభుత్వ అధికారులు మరియు సింగరేణి అధికారులు. భూ నిర్వాసులకు. ఉపాధి కల్పిస్తానని మాటలు చెప్పి అబద్ధాలు చెప్పిన అధికారులు మరియు గవర్నమెంట్ అధికారులు పూటకొ మాటచెప్పిపూటలు గడుపుతున్న నాయకులు ఏమిటి ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం ఎవరు అవకాశంవాళ్లది అన్నట్టు ఉన్నది. 2016లో ఎకరం భూమికి పది లక్షల 50 వేలు ఇచ్చి. 2020లో 20 లక్షలు ఇచ్చిన ఘనత సింగరేణి దే.భూమి.పెరగదు మరి రేటి ఎలా పెరిగింది. పెదోడు పొట్ట కొట్టిన ప్రభుత్వ అధికారులు మరియు సింగరేణి అధికారులు ఇప్పటికేన కళ్ళు తెరవాలి అధికారులు అంటున్న పేద ప్రజలు ఇప్పటివరకు సింగరేణిలో పని చేసే డిఎల్అర్లు గాని హౌస్ కీపింగ్ గాని ఎక్కడ భూమి పోయిందో పాస్ బుక్ జిరాక్సు చూపియాలి లేనిచో వాళ్ళని డ్యూటీలో నుంచి తీసేయాలి. భూ నిర్వహణకు ఉద్యోగాలు ఇవ్వాలి. నిద్రపోతున్న సింగరేణి అధికారులు రా ఇకనైనా తెలుసుకోండి. ఎదుటివాడి పొట్టు కొట్టడం మానేయండి అంటున్న కిష్టారం పేద ప్రజలు. భూ నిర్వాహకులు.

## రంప చోడవరం ఐ టి డి ఎ మరియు చింతూరు ఐ టి డి ఎ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

### ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టన్ని ప్రకటించాలి

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు



కూనవరం: అక్టోబర్ 12: (నేటి శుభోదయం): ఆదివాసి నిరుద్యోగ సంఘం మరియు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రంపచోడవరం ఐ టి డి ఎ అలాగే చింతూరు ఐ టి డి ఎ ముట్టడి కార్యక్రమం(మహా ధర్నా) ను నిరుద్యోగులతో పాటు ఆదివాసి ప్రజానీకం, రాజకీయ పార్టీల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాల వారు అందరూ కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించి ముట్టడి కార్యక్రమం విజయవంతం చేసి ఆదివాసి సమాజ భవిష్యత్ కి బాటలు వేస్తూ ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని సాధించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పిలుపు ఇచ్చారు ,ప్రతి ఒక్కరూ నాది బాధ్యత , నా కోసం నా భవిష్యత్ తరాల ఉనికి కోసం అని భావించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమానికి మా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు...

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14 వ ఏది నాడు జరిగే రాష్ట్ర బందును జయప్రదం చేయండి

### నారాయణ వరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు.




బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 9.ని తీసుకురాగా దానిపై హైకోర్టు స్టే ఇవ్వటాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తారీఖు నాడు రాష్ట్రవ్యాప్తంగా బందు ప్రకటించడం జరిగింది ని దాన్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం లో పలు రాజకీయ పార్టీలు. కుల సంఘాలు. ప్రజా సంఘాల. ఆధ్వర్యంలో. జరిగే బంధు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఆదివారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో పలు పార్టీలు కుల సంఘాల నాయకులు తో ఆయన సమావేశం అయ్యారు ఆ సమావేశానికి కాంగ్రెస్ సిపిఐ సిపిఎం జనసేన మాల మహానాడు ఎమ్మార్పీఎస్ మైనార్టీ లకు సంబంధించిన పలు సంఘాలు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానిక ఉద్దేశించి. కమ్యూనిస్టు నాయకులు. దండు ఆదినారాయణ. సర్వేశ్వరరావు మాట్లాడుతూ 14న జరిగే బంద్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున బీసీ రిజర్వేషన్లు మద్దతు దారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రేపు మరో మారు సాయంత్రం నాలుగు గంటలకు రోడ్లు గల రాణి ఫంక్షన్ హాల్ నందు అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు. ప్రజా సంఘాలతో సమావేశం కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు. అప్పారావు. జాతీయ బిసి సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు. దుస్సా వెంకటేశ్వర్లు. మైనార్టీ నాయకులు. షరీఫ్. ఎమ్మార్పీఎస్ నాయకులు. దాసు. మాల మహానాడు నాయకులు. పిల్లి మల్లికార్జునరావు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి. దార్ల రవి వర్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రం పేటలో ఆకాశాన్ని తాకుతున్న అక్రమ బహులంతస్తుభవనాలు

### 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ బహులంతస్తుల భవనాలకు ఎన్ఓసి ఇచ్చింది ఎవరు?

### తక్షణమే నిర్మాణాన్ని కూల్చివేయాలి......కుంజా శ్రీను



కూనవరం: అక్టోబర్ 12: (నేటి శుభోదయం): చింతూరు మండలం ఎర్రంపేట గ్రామంలో మెయిన్ రోడ్ లో గల చర్చి వెనక వీధి- పాత పోస్ట్ ఆఫీస్ ముందు లైన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా భారీ బహుళ అంతస్తు నిర్మాణం జరిగిందని అసలు ఏజెన్సీ ఏరియాలో నాన్ ట్రైబల్స్ కి ఇంత భారీ భవనం నిర్మించడానికి పంచాయతీ, రెవెన్యూ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా అధికారులను ప్రశ్నించారు. ఒకపక్క న్యాయస్థానాలు, ఏజెన్సీ చట్టాలు మరియు ప్రభుత్వ జీవోలు అక్రమ కట్టడాలను తొలగించాలని ఉత్తర్వులు ఉంటే, ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ ఉత్తర్వులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు. చింతూరు ఎర్రంపేట కేంద్రంలో ఇదివరకే సుమారుగా 250 కు పైగా అక్రమ కట్టడాలు గుర్తించినట్లు సమాచార హక్కు





చట్టం ద్వారా తెలిపిన రెవెన్యూ అధికారులు మరింత భారీ అక్రమ కట్టడం నిర్మిస్తా ఉంటే దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ నిర్మాణం ఉన్న భూమి సర్వే నంబర్ 22 కింద వస్తున్నట్లు అది ప్రభుత్వ భూమిగా తమ దృష్టిలో ఉన్నట్లు ఆయన తెలియజేశారు. చట్టాలను ఉల్లంఘిస్తూ ఈ రకంగా ఏజెన్సీలో బహుళ అంతస్తు భవనాలు కడతా ఉంటే వాటిని నిర్మూలించాల్సినటువంటి రెవెన్యూ పంచాయతీ అధికారులు, వాటిని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారా? లేక ముడుపులకు అలవాటు పడి దగ్గరుండి కట్టిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్మాణం నీ తక్షణమే తొలగించుకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే న్యాయస్థానంలో కేసు వేస్తామని ఆయన హెచ్చరించారు...

# సత్తుపల్లి పట్టణం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోర్ అనే కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది

నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. అక్టోబర్ 12.: ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమంలో భాస్కర్ ని వీరంరాజు మాట్లాడుతూ నిన్న మొన్న సత్తుపల్లిలో కొంతమంది ఓట్ చర్ అనే కార్యక్రమం పై సంతకాలు సేకరణ చేయడం జరిగింది అని మరి అసలు ఓటు చోర్ ఎప్పుడు జరిగింది గతంలో గాంధీ వారసత్వాన్ని చోరీ చేసింది ఎవరు అప్పటినుండి ఇప్పటివరకు కుటుంబ పాలన కుటుంబ ఆధీనంలోనే మీ కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధానమంత్రి అవ్వాల్సి ఉండి 15 ఓట్లుగా 15 ఓట్లు వస్తే అప్పుడు నెహ్రూని ప్రధాని చేశారు ఆయనకి ఒక్క ఓటు రాకపోయినా మరి దాన్ని ఏమంటారు అది ఓట్ చోరీ కాదా ఇందిరాగాంధీ ప్రభుత్వం కూలిపోతుందని ప్రధాని హోదాలో ప్రజాస్వామ్యాన్ని కూలదోసారు మరి అప్పుడు ఓటుచోరు జరగలేదా మొన్న మొన్న తెలంగాణలో అధికారం చేపట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఓటుకు నోటు కేసులో ఉన్నారు మరి దాన్ని ఏమంటారు అది ఓటు చోరీ కాదా అధికారం కోసం పదవుల కోసం పార్టీలు మారుతూ గెలుస్తూ వస్తు అధికారం అనుభవించే మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం





గెలిచినట్టు బిజెపి గెలిపిస్తే ప్రజాస్వామ్యం ఓడినట్లు అడగలేక భొడి మల్లన్న అనేలా ఉంది మీ వ్యవహారం గత 50 ఏళ్లుగా భారతదేశంలో అధికారాన్ని చేపట్టింది ఎవరు కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అంటే ఈ 50 ఏళ్ల కూడా ఓట్ చోర్ చేసే అధికారాన్ని చేపట్టారా మీరు ఇది కూడా చెప్పాలి మీరు గెలిచిన రాష్ట్రాల్లో ఓట్ చోర్ చేయకుండా గెలిచారా మీరు గెలిస్తే అక్కడ ఇటువంటి ఉద్యమాలు రావు బిజెపి గెలిస్తే బట్టలు కాల్చి ఇదేయాలి అనే విధంగా మీ వ్యవహారం శైలి ఉండటం హాస్య స్పందనంగా ఉంది కనుక ఇకనైనా మీ వ్యవహార శైలి మార్చుకోండి తండ్రి ఇంటి పేరు పెట్టుకోని కుల సర్టిఫికెట్ లో వేరే కులాన్ని పెట్టుకొని రాజకీయాల్లో చలామణి అయ్యేవారు కులం చోర్ చేసినట్టు కదా అని ప్రజలు అనుకుంటున్నారు అని అన్నారు పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ మాట్లాడుతూ సత్తుపల్లిలో స్వేచ్ఛగా ఇసుక దందా మట్టి దందా సెటిల్మెంట్ చేసుకుంటూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ అధికారుల్ని అడ్డం పెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కొంతమంది నరేంద్ర మోడీ గారిని వారి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు నరేంద్ర మోడీ ఒక వ్యక్తి కాదు శక్తి కారణజన్ముడు మోడీ తో పెట్టుకున్నా ఏ ఒక్కరికి కూడా రాజకీయ జీవితం మే లేకుండా కావాలంటే గతంలో ఉన్న నాయకులు గత ప్రభుత్వాలు అనుభవాలు కూడా మీరు చూడొచ్చు మనం గెలిస్తే ప్రజలు గెలిపించినట్లు బిజెపి గెలిస్తే ఓట్లు చోరీ జరిగినట్టు మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. మనం ఏదైనా మాట్లాడితే ప్రజలు దాన్ని అర్థం చేసుకునేలా ఉండాలి అంతేగాని ఏది పడితే అది మాట్లాడి మీకున్న విలువలు తగ్గించుకోకపోవటమే మంచిదని అన్నారు ముందుగా సత్తుపల్లి ప్రజలకు మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధిని చూపించండి అలాగే మీరు ఇచ్చిన సత్తుపల్లి జిల్లాను కూడా చేసి చూపించండి వంద పడకల ఆసుపత్రి కూడా ప్రారంభోత్సవం చేయండి అంతేగాని ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉద్యమాలు చేస్తూ సంతకాల సేకరణ చేయటం అనేది దుర్మార్గమైన చర్యగాప్రజలు కూడా అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆచంట నాగ స్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ కార్యదర్శి జొన్ బోయిన కార్తీక్ మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ పరస రాంబాబు తెనాలి అశోక్ సాయి మన్నేని నరసింహమూర్తి వంశి మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం .....

### నాడు ఐటీ రంగానికి హైదరాబాదు మార్గదర్శిగా ఎలా నిలిపారో...... నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగాని ప్రపంచానికి చంద్రబాబు నిలుపనున్నారు..... విశాఖకు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



అమరావతి అక్టోబర్ 12.(**నేటి శుభోదయ**): ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారని ఆయన తెలిపారు రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు గారు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందని ఆయన చెప్పారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నామని పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలల్లోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందని ఆయన తెలిపారు ఈ 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని ఆయన తెలిపారు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి చంద్రబాబు గారు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠాన్ని చేర్చనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకుకొచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడుతాయని ఆయన తెలిపారు హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో. అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధి కి గేమ్ చేంజర్ గా మారనుందని ఆయన తెలిపారు. రూ 55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు దీంతో సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని ఆయన తెలిపారు పెట్టుబడిదారులను ఆదుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని ఆయన తెలిపారు నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో. నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఎపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు గారు నిలపనున్నారని పాతర్లరమేష్ తెలిపారు

## కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసమంతా ఏకం



నేటి శుభోదయ.. బండ్లగూడ..: కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులంతా ఏకంగా ముందుకు వచ్చి అభివృద్ధి పరచుకోవడం అభినందనీయమని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బండ్లగూడ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ వెల్లడించారు. ఆదివారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ను కలిసి కమిటీ హాల్ నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి కమిటీ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ భద్రత కోసం కాలనీ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించాలని అలాగే భూగర్భ జలాలను ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు నేరడు శేఖర్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బాబురావు ఉపాధ్యక్షులు లింగరాజు, గోవింద్, కృష్ణ రావు, కోశాధికారి రామకృష్ణ సభ్యులు వెంకటేశ్వర్లు,రమేష్ గౌడ్, జి రమేష్, దాల్ నాయుడు,చంద్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.,

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### సమ్మేళనం వేదికగా గురువులను ఘనంగా సన్మానించారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 12: మంచాల మండల పరిధిలోని నోముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 2000,21 బ్యాచ్ ఏడో తరగతి చదివిన విద్యార్థులు ఇబ్రహీంపట్నంలోని ఓ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక వేదికపై చేరుకొని సందడి చేశారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బలరాం, పాపిరెడ్డి, గాలయ్య, సంధ్యారాణి, గ్లోరీ, చక్రపాణి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థాయిలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు వస్తుంది అన్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, భాస్కర్, ప్రభాకర్, సంతోష, ఉమా, స్వాతి, మాధవి, కల్పన, రమణమ్మ, రజిత, సునీత, విజయ్ కుమార్, శ్రీనివాస్, రజినీకాంత్, శ్రీకాంత్, మహేష్, భాస్కర్, హరికృష్ణ, రవీంద్రనాథ్, రాజు, కరుణాకర్ తదితర విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.



## దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఏన్కూర్, నేటి శుభోదయం:: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు, మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమం ఆదివారం తుంగతుర్తి లో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ....... దామోదర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను, ఆయనతో తమకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్య కిషన్ నాయక్,మాలోతు నరసింహారావు, ములకలపల్లి రవి, లకావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లు నష్టపరిహారం

### హామీ ఇచ్చిన ప్రకారంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 12: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆదివారం ఎలిమినేడు గ్రామంలో భూములు కోల్పోయిన రైతులు అందరు కలిసి గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలువడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎలిమినేడు గ్రామంలో ఎవరైతే గత ప్రభుత్వంలో భూములు కోల్పోయారో వాలకి నేను ఇచ్చిన మాట ప్రకారం ప్లాట్లు ఇస్తాను అని ఈ రోజు మన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు.నేను స్వయానా ముఖ్యమంత్రిని ఓపించి,నేనే కలెక్టర్ ఆఫీస్ కి వేలి సెప్టెంబర్ మొదటి వారంలో అని ఒపించడం జరిగింది అని ఎమ్మెల్యే చేపడం జరిగింది.తొందరలో మీ గ్రామానికే అధికారులు వచ్చి మొదట్ట చేసిన వెంచర్లో సర్వే రికార్డ్ ప్రకారం నిజమైన రైతులని గుర్తించి వాలకి మాత్రమే ప్లాట్లు ఇవ్వడం జరుగుతుంది.తొందరలో అధికారులు మీ గ్రామానికి వచ్చి మీతో మాట్లాడి ఎలా చేస్తారు అని రైతుల సమక్షములోనే చేయడం జరుగుతుంది.కానీ ఎవరైనా ఇందులో తప్పులు చేసి రైతులని తప్పుదోవ పటించి,లీగల్ టీమ్ అని ఇంకేదో అని ఇష్టం వచ్చినట్లు చేస్తే మాత్రం బాగుండదు అని సీరియస్ గా అధికారులకి చేపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మంకాల శేఖర్ రెడ్డి, పట్నం బీరప్ప, పసుల గోపాల్, ఆర్క బాలరాజ్, పట్నం శివశంకర్, పార్క్ సురేష్, కొట్టముల శ్రీశైలం,ఇక్కె మహేందర్, బిక్షపతి, పొగాకు స్వామి, గుంటి మహేందర్, చెన్నయ్య, బాలయ్య, మల్లయ్య, శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శివ, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, తదితర చాలామంది రైతులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ ను బలపరచాలి



పులిచెర్ల, అక్టోబర్ 12,(నేటి శుభోదయ): హిందూ బంధువులు అందరూ ఐకమత్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ ను బలపరచాలని ఆర్ఎస్ఎస్ పరివార్ పార్థసారథి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో ఆదివారం ఆర్ఎస్ఎస్ విజయదశమి శతాబ్ది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కవాతు నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను కలిసికట్టుగా ముందుకు తీసుకుపోవాలని అన్నారు, కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో
# ఖమ్మంకు నూతన శోభ

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### టీటీడీ దేవస్థానం నిర్మాణం పూర్తయితే జిల్లా ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి
### ఖమ్మంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొత్తగా నిర్మించనున్న తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కావలసిన స్థలాల సేకరణ కోసం ఆదివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దేవాలయంకు సరిపడ అనువైన భూమి కోసం అధికారులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం, అల్లీపురం లోని ప్రభుత్వ భూములు, అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలాల సేకరణ సాధ్యాసాధ్యాలపై మ్యాప్ లను పరిశీలన చేసి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం పలు స్థలాల ప్రతిపాదనలు పరిశీలించామన్నారు. టీటీడీ దేవస్థానం ప్రాశస్త్య ప్రమాణాలకు అనుగుణంగా రహదారి సామీప్యత, ఆలయంతో పాటు ఎక్కువ సంఖ్యలో వసతి గృహాల ఏర్పాటు అనుకూలత ఆధారంగా రెండు, మూడు స్థలాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. టీటీడీ అధికారులు, స్థపతి, పండితులు ఖమ్మం నగరానికి వచ్చి ప్రతిపాదిత స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆలయంకు అనువైన భూమిని ఖరారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి నాగరాజుకు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి



పులిచెర్ల, అక్టోబర్ 12,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుకు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది.డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి కల్పించి చిత్తూరు జిల్లాకు కేటాయించారు.ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖలో మంచి పేరు సంపాదించి. ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడ సమర్థవంతంగా వ్యవహరించి పంచాయతీల పరిధిలో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు. డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన నాగరాజుకు ఎంపీడీవో రాజశేఖర్ బాబు, పరిపాలనాధికారి మునిరాజా,డిప్యూటీ ఎంపీడీవో హరి, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి,జూనియర్ అసిస్టెంట్ జ్యోష్న, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బచ్చన్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు.



### స్కూల్ డైరెక్టర్స్ బాబ్జి,జ్యోత్స్న.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 12: యాచారం మండల కేంద్రంలోని మాల్ పట్టణంలో బచ్చన్ స్కూల్ డైరెక్టర్ బాబ్జి మాట్లాడుతూ,మా స్కూల్ విద్యార్థుల తాతయ్య అమ్మమ్మల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాము. స్కూల్ కి వచ్చిన విద్యార్థుల నానమ్మలు తాతయ్యలు అమ్మమ్మలు వీళ్ళ యొక్క ప్రాముఖ్యతను,విద్యార్థులకు గుర్తించాలని తెలిపారు. మన జన్మలకి సార్థకత ఉంది అంటే తాతయ్య నానమ్మలు ముఖ్యమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తాతయ్యలు అమ్మమ్మలు నానమ్మలు పాల్గొని,ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రాండ్ పేరెంట్స్ డే అంటే ఇలా కూడా ఉంటుందా అని హాయిగా, ఆనందంగా ఉత్సాహంగా ఆనంద ఉత్సవంలో మునిగితేలారు.





నానమ్మ తాతయ్య లేకుంటే మన అమ్మానాన్న ఉండే వాళ్ళు కాదు,అమ్మానాన్న ఉన్నారు కాబట్టి తాత నాన్న ఉన్నారు కాబట్టి మనము ఎప్పుడు కానీ నానమ్మ తాతయ్యల పట్ల మనం ఎంతో ప్రేమను అభిమానాన్ని చూపించవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం చాలా ఉత్సాహంగా ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమ తెరలు, నిత్యావసర సరుకులు వితరణ

### నిరుపేదలకు సేవ చేయడమే మా లక్ష్యం.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల పరిధిలోని కొత్త మేడే పల్లి గ్రామానికి చెందిన గిరిజన కోయ అడవి బిడ్డలకు 23 వేల రూపాయలతో కూడిన 60 కుటుంబాల గ్రామస్తులకు 60 దుప్పట్లు,60 దోమ తెరలు అందజేశారు. గర్భిణీ బాలింత లకు బెల్లం, పల్లీలు,సున్నుండలు, రొట్టెలు, పల్లీ చెక్కలు, చిన్నారులకు బిస్కెట్స్, చాక్లెట్స్,మిఠాయిలు,నూతన వస్త్రాలు, షర్ట్స్, నిక్కర్లు అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. హైదరాబాద్ లో నివాసం ఉంటున్న రమావత్ దన్ సింగ్ వారి ధర్మ పత్ని ఇందిరా దేవీ కుమారుడు అనీష్ కోడలు హారతి మనవడు దర్శిక్ నిరుపేద కుటుంబాలకు అండగా చేయూత నందించారు .మా రత్నమ్మ స్వచ్ఛంద సేవ సొసైటీ, సత్య నాగా స్వచ్ఛంద సేవ సొసైటీ నిర్వాహకులు సహాయ సహకారాలతో ఈ వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, లబ్ధిదారులు అనీష్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అక్షిత మీడియా యాజమాన్యం రంజిత్ కుమార్, డా.కావేటి రాధా కృష్ణ మూర్తి, డా. శ్రీనివాస్, ఇస్సన్నపల్లి సైదమ్మా, నాగ మల్లేశ్వరి, హర్షిని, హర్షిత, మల్లా సుక్కి, ఐతా, సోమా, మనిష్, చుక్కయ్య, ఉంగి, బీమ్లా, దేవా,సమ్మయ్య, భీమే, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం వీడిఓస్ కాలనీలో ఉద్రిక్తత

### అధికార పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని ఇంటిపై దాడికి యత్నం
### మిక్కిలినేని దంపతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 54 డివిజన్ వీడిఓ స్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి . శనివారం సాయంత్రం నుండి ఆదివారం వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అధికార పార్టీ కి చెందిన స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ భర్త, ప్రముఖ



కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ పై దాడికి కొంతమంది ప్రయత్నించారని ఆరోపిస్తూ మిక్కిలినేని వర్గీయులు ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం నుండి కార్పొరేటర్ మంజుల తన వర్గీయులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పోలీసులు వారికి సర్దిచెప్పి ఆందోళన విరమింప చేశారు.



ఆదివారం ఉదయం కొంతమంది వ్యక్తులు మిక్కిలినేని ఇంటిపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితి తిరిగి ఉద్రిక్తంగా మారింది. దాడి జరిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో మిక్కిలినేని వర్గీయులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితులు మరింత భయానకరంగా తయారయ్యాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం



చేసి ఇరు వర్గాలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, ఆమె భర్త, కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆయన వర్గీయులు భారీ స్థాయిలో పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సమీపంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 32 రోజులుగా డివిజన్ పరిధిలో వీడివోస్ కాలనీ లో చెరుకూరి సుజాత, చంద్రశేఖర్ దంపతులు రౌడీ లతో ఘర్షణ వాతావరణం చేస్తున్నారు. నిన్న నా భర్త నరేందర్ పై




దాడి చేసి బెదిరించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ లో వారిపై చర్యలు తీసుకోవాలని కేసు పెట్టాను. నిన్న రాత్రి వరకూ వారిపై ఎటువంటి చర్యలుతీసుకోలేదు.అయినామేముశాంతియుతంగా వ్యవహరించాము. ఆదివారం ఉదయం ఓట్ ఫర్‌చోరీ కార్యక్రమం జరుగుతుంటే సుజాత చిటికెలు వేసి అవహేళన చేసింది. మేము మరలా నిరసనకు దిగితే మమ్మల్ని స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు రాకేష్ పై డోర్నకల్ రౌడీలు దాడి చేశారు. రాకేష్ పరిస్థితి ఎలా ఉందో కూడా మాకు తెలియట్లేదు. నా డివిజన్ లో రౌడీ మూకలను ఉంచొద్దని ఎన్నిసార్లు మొత్తుకున్నా పోలీసులు పట్టించుకోవట్లేదు. ఖమ్మం లో ఎప్పుడూ లేని విధంగా రౌడీ బ్యాచ్ లు తిరుగుతుండటం స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది. నాకు న్యాయం జరిగే వరకూ నేను పోరాటం చేస్తూనే ఉంటా అని స్పష్టం చేశారు.

# సంగీత విభావరుల ముఖచిత్రాన్ని మార్చిన నగేష్

ఖమ్మం కల్చరల్ , నేటి శుభోదయ ::: సంగీత విభావరి అంటే సంగీతపు రాత్రి అని అర్థం. రాత్రి వేళల్లో నిర్వహించే కార్యక్రమమని చెప్పవచ్చు. గత నలభై ఏళ్లుగా ఖమ్మంలో పలు సాంస్కృతిక సంస్థలు ఈ సంగీత విభావరులను రాత్రిపూట మాత్రమే నిర్వహించేవి. కొన్ని



సంస్థలు పగలు ఔత్సాహిక గాయకుల కోసం పాటల పోటీలు నిర్వహించి ఉత్తమ గాయకులను ఎంపిక చేసి బహుమతులందించి ప్రోత్సహించేవి.రాత్రిపూట ప్రముఖ గాయకులచేత సంగీత విభావరి నిర్వహించేవి. కాలక్రమంలో పాటలపోటీలు నిర్వహించడం తగ్గింది. కేవలం సంగీత విభావరులకే పరిమితమయ్యాయి.ఈ నేపథ్యంలో



రెండేళ్ల క్రితం ఆవిర్భవించిన స్వరమధురిమ సంస్థ ఏడాదిన్నర కిందట నిర్విరామ సుదీర్ఘ గానలహరిని రోజున్నరపాటు నిర్వహించి కొత్తపుంతలు తొక్కింది.ఇసనపల్లి నగేష్ సారథ్యంలోని ఈ సంస్థ ఏకంగా మూడు అంతర్జాతీయ రికార్డులను సృష్టించి అందర్నీ ఆకర్షించింది.దీంతో ఖమ్మం కళారంగంలో నూతన ఒరవడికి నగేష్ శ్రీకారం చుట్టారు.అప్పటి వరకు సాగిన పరిమిత కార్యక్రమాల స్థానంలో దీర్ఘ,సుదీర్ఘ సంగీత కార్యక్రమాల వైపు దృష్టి మళ్లింది. ఈ క్రమంలో భక్తిగీతాల గాయకుడు నాగసాయి నేతృత్వంలోని ఎన్ ఎస్ సాంస్కృతిక సంస్థ పన్నెండు గంటల నిరవధిక భక్తిగీతాల ఆలాపన చేసి మరో ప్రపంచ రికార్డు నెలకొల్పింది.గుంటూరుకు చెందిన గాయని నాగశ్రీ ,యువ గాయకుడు పేరం నవీన్ లు కూడా దీర్ఘ సంగీత గానాలాపన కార్యక్రమాలు చేపట్టారు.ఈ మధ్యలో నగేష్ రాయల్ రికార్డుల పేరిట మరో రెండు దీర్ఘ ఈవెంట్లను నిర్వహించడం జరిగింది.ఈ దీర్ఘ,సుదీర్ఘ ఈవెంట్లకు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పదుల సంఖ్యలో గాయకులను రప్పించి పాటలు పాడించడం భారీ ఏర్పాట్లతో పాటు ఎన్నో వ్యయప్రయాసలు నిర్వాహకులు భరించక తప్పలేదు.అయినా సరే ఎక్కడా రాజీ పడకుండా విజయం సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. నగేష్ ఆధ్వర్యంలో మరో భారీ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించబోతున్నారు.ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి దీర్ఘ సంగీత కార్యక్రమాలే ఎక్కువగా జరుగుతున్నాయి.ఇదొక సరికొత్త ట్రెండ్ గా మారింది. చాలా ఏళ్ల కిందట దీర్ఘ భక్తి కచేరీలు జరిగాయి.సుధాస్ ఎంటర్ టైన్మెంట్స్ కూడా ఘంటసాల ఆరాధనోత్సవం పేరుతో దీర్ఘ సినీ గీతాలాపన కార్యక్రమం ఒకటి నిర్వహించింది.ఈమధ్య కాలంలో దీర్ఘ,సుదీర్ఘ సంగీత కార్యక్రమాల ట్రెండ్ ను ప్రవేశపెట్టింది మాత్రం నగేష్ అని చెప్పక తప్పదు.అదే మాదిరిగా గాయనిగా అంతర్జాతీయ రికార్డు సృష్టించిన వంజా మాలతి సొంత బేనరైన వియంయన్ కల్చరల్ ఆర్గనైజేషన్ సారథ్యంలో మరో ప్రపంచ రికార్డు సాధన కోసం త్వరలో ఖమ్మంలో భారీ సంగీత యాగానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో రెండు భారీ ఈవెంట్లను నిర్వహించడం జరిగింది. ఏది ఏమైనా ఖమ్మం సాంస్కృతిక రంగంలో ముఖ్యంగా సినీ సంగీత కార్యక్రమాల నిర్వహణలో నూతన పోకడలను నెలకొల్పి సంగీత విభావరుల ముఖచిత్రాన్ని మార్చివేసిన ట్రెండ్ సెట్టర్ గా నగేష్ ను పలువురు అభివర్ణించారు, అభివర్ణిస్తున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లోసిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్(ప్రజాపంథా) అభ్యర్థులను గెలిపించండి

### - కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు

తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థులు గెలిపించి తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు . ఆదివారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని తెట్టెలపాడు, దమ్మాయిగూడెం ఎంపీటీసీ పరిధి ఎన్నికల జనరల్ బాడీ తెట్టెలపాడు గ్రామం పార్టీ కార్యదర్శి అంగడి నరేందర్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక జనరల్ బాడీ సమావేశంలో పోటు రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు .పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీకి ఉంటుందన్నారు .ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు .రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని రంగారావు కోరారు గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల



ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు .గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్( ప్రజాపంథా) కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని గెలవాలని రంగారావు కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు .మాస్ లైన్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా 90 గ్రామపంచాయతీలలో 50 ఎంపీటీసీలలో 20 జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయాల నిర్ణయించిందన్నారు . గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారావు పిలుపినిచ్చారు . తెట్టెలపాడు మాజీ సర్పంచ్. సర్పంచుల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పుసులూరి నరేందర్ మాట్లాడుతూ మండలంలో మాస్ లైన్ కు ప్రత్యేక స్థానం గుర్తింపు ఉందని అన్నారు. మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జూనియర్ కళాశాల. రప్పించడంలో, ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు .రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని నరేందర్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతం పేరుతో. ఫాసిజం పేరుతో. తప్పుడు పద్ధతులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న మతతత్వ. కులతత్వం బిజెపి . కాంగ్రెస్ . బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) సీనియర్ నాయకులు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు. పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు రేపాకుల శివలింగం. మాజీ ఎంపీటీసీ మల్లీ ది నాగేశ్వరరావు. మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కమ్మ కోమటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు. పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పుసులూరి గిరిబాబు, గొడుగు విజయ్, వెంకట అప్పారావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు పమ్మి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ సుంచు రాములు, సుంచు వెంకన్న, తుపాకుల నాగేశ్వరరావు, కుమ్మజాడ భారతమ్మ, చింతలపూడి శ్రీను,ఉన్నాం నరేష్, ఉన్నాం రామయ్య,తుపాకుల సైదులు, శేఖర్, బిల్లగిరి వెంకటేశ్వర్లు, పరికపల్లి మధు, బొమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈసి శేఖర్ గౌడ్ (మామ)కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వాలి.

### కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు. కావాలి బుగ్గ రాములు ముదిరాజ్.
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 12: మంచాల మండలం కేంద్రంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సె ల్ అధ్యక్షుడుకావాలి బుగ్గ రాములు ముదిరాజ్,సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్ మాట్లడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన ఈసీశేఖర్ గౌడ్ (మామ) గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ నిఉంటూపదవి ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజలకుసేవ చేస్తున్న గొప్ప బీసీ నాయకుడు శేఖర్ గౌడ్ మామ అన్నారు. అలాంటినాయకుడినికాంగ్రెస్ పార్టీ అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో కిందిస్థాయినాయకులు



ఆందోళనచెందుతున్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒకబీసీ నేతగామంచిపట్టున్ ఈసీ శేఖర్ గౌడ్ మామకేపార్టీలోగాని నామినేటెడ్,పదవుల్లోచోటు దక్కలేదు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో మనపరిస్థితి ఏమిటి అని కిందిస్థాయి నాయకులు అనుకుంటున్నారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొదటి నుండికాంగ్రెస్ పార్టీలో అన్యాయంజరుగుతుంది అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ నుండిఎమ్మెల్యేగా ఎవ్వరూ పోటీలోఉన్న ఈసీ శేఖర్ గౌడ్ మామ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసంకృషిచేశాడు అన్నారు.అయినా ఇప్పటివరకు శేఖర్ మామకు న్యాయం జరగలేదు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఏర్పాటుకానే నాకునామినేటెడ్ పదవి కావాలి అని పార్టీ పెద్దలను కలిసివిన్న వించుకున్నాడు. ఎన్నిప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా,పోయిందిఅన్నరు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో ఒక బీసీ నాయకుడిగా మంచి పట్టున్న ఈసీ శేఖర్ గౌడ్ మామకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపదవి ఇవ్వాలని మీడియా ద్వారా పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం,ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండు జైపాల్ రెడ్డి మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి మెగావత్ జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కాంగ్రెస్ నేత రాపర్తి ఆధ్వర్యంలో ఓట్ చోరీ కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ




ఖమ్మం , నేటి శుభోదయ ::: ఎఐసిసి, పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్ల నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది. అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాబు, టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రి తుమ్మల పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకేసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను పార్టీ నాయకులు అందించారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాల వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడారు...మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆదేశాలు మేరకు ఆర్థిక .సహాయం ను అందించినట్లు తెలిపారు. బాధితులకు మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతీ పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందించటంతో పాటు...ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, విజయ్కుమార్, రాగూర్ రాంసింగ్, నీలం నాగేశ్వరరావు, చెరుకూరి సురేష్, కంకణాల శివాజీ, వత్సవాయి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు అండగా ఉంటాం : ఏలూరి శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్సిపాలిటీ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న జేఏఓ, ఏఓ లకు గెజిటెడ్ హోదా కల్పించాలని ఏఓస్ శివలింగం అధ్యక్షతన ఆదివారం టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టిజి ఈజేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయి శతవర్షి జన్మదిన కార్యక్రమం ఖమ్మంలో సత్య సాయి ట్రస్ట్ అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీజెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు కుల మతా వర్ణాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు అద్వితీయం అని






తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న ఎందరో వృద్ధులకు ఈ ఆశ్రమం ఒక దేవాలయముగా ఉంది అని తెలిపారు. ఇక్కడ వారికి ఇస్తున్న సర్వీసు చాలా గొప్పది అని చెప్పారు. అంతేకాకుండా మెడికల్ క్యాంపు ఉచితంగా అన్ని రకాల సరుకులు, రైస్ పేదవారికి అందించడం చాలా గొప్ప ఔదార్యం



అని తెలిపారు. తప్పనిసరిగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు యావత్తు రాష్ట్ర ఉద్యోగులు పక్షాన తప్పక అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. పంచాయతీరాజ్ విభాగంలో ఎంపీఓగా చేసిన అరుణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది .




ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీంద్ర ప్రసాద్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనదన శ్రీనివాసరావు, టి జి ఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష బాబు, సోషల్ వెల్ఫేర్ వార్డెన్ అసోసియేషన్ రుక్మారావు, అస్లాం మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, ఉపేందర్, చంద్రకళ, సందీప్, ఆశాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ విజేతలు

### నిశిత క్యాంపస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలకి చెందిన విద్యార్థులు.. హాయతనగర్‌లో 8/10/2025 న జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి అండర్-19 బాలుర కబడ్డీ పోటీల్లో,కందుకూరు నిశిత క్యాంపస్ ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాల విద్యార్థులు పి. శ్రీనాథ్ మరియు డి. కార్తిక్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ దీప, పిడిగణేష్,పిఈటీ హనుమంత్ మరియుస్టాఫ్‌సభ్యులు విద్యార్థులను అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరచి ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాలకు మంచి పేరు తెచ్చేలా కోరారు

## ముగిసిన టేబుల్ టెన్నిస్ తెలంగాణ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ ఆటల పోటీలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక నగరంలో గల సర్దార్ పటేల్ స్టేడియం నందు గత మూడు రోజులపాటు జరిగిన 1వ సన్యాసయ్య మెమోరియల్ టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు క్రీడలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ బహుమతులు ప్రధానోత్సవానికి నగర మేయర్




పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి యుగంధర్




మాట్లాడుతూ క్రీడలను సమన్వయంతో ఆడాలని గెలుపు ఓటమిలు సహజమని ప్రతి ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని,క్రీడల ద్వారా సాంఘిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని మానసికంగా ఆటలు దృష్టిని, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి , మానసిక ఒత్తిడి తగ్గించడానికి కూడా క్రీడలు సహాయపడతాయని సూచించారు. అలాగే శారీరక సమతుల్యత ఓర్పు వంటి నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని అన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడానికి,క్రీడ సంస్కృతిని ప్రోత్సహించడానికి బాలసాని విజయ్ బాలసాని సన్యాసయ్య పేరుమీద విజయ్ అధ్యక్షతన ఈ పోటీలు నిర్వహించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బాలసాని విజయ్ ని అభినందించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి టేబుల్




టెన్నిస్ క్రీడలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి వరకు క్రీడల్లో పాల్గొనేందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ వి సాంబమూర్తి విలువైన సమయాన్ని గుర్తు చేశారు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రీడలకు ఖర్చు వెచ్చించి తన కుమారుడు విజయ్ క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడలను బలోపేతం చేయడానికి చేసే కృషి కి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ మధ్యకాలంలో నూతనంగా సర్దార్ పటేల్ స్టేడియం నందు రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా మరియు పెద్దల సహకారంతో టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియంను క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసుకోగలిగామని, అంతే కాకుండా ఈ మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లను తన తండ్రి పేరు మీద నిర్వహించడం పట్ల ఆనందంగా ఉందని లక్ష్మీనారాయణ అన్నారు. ఈ టోర్నమెంట్లు జరగటానికి సహకరించిన పెద్దలకు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులకు మరియు ఇతర సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. క్రీడలు ముగింపు సందర్భంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కేకే మహేశ్వరి, తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి క్రీడాకారులను, విజేతలను అభినందించారు. ౧- విజేతల వివరాలు బాలికల విభాగంలో అండర్- 11 నందు వి.అపర్ణ విన్నర్, యశశ్రీ రన్నర్ గా నిలిచారు. అండర్-13 నందు డి అవంతిక విన్నర్, బి.వి మహిమ కృష్ణ రన్నర్ గా నిలిచారు. అండర్-15 నందు బి వి మహిమ కృష్ణ విన్నర్, యస్ గాయత్రీ కృష్ణ రన్నర్ గా నిలిచారు. అండర్ -17 నందు డి అవంతిక విన్నర్, పి జలని రన్నర్ గా నిలిచారు. అండర్ -19 నందు కె శ్రేష్ట విన్నర్, వైష్ణవి రన్నర్ గా నిలిచారు. బాలురు విభాగంలో అండర్- 11 నందు యం విహాన్ విన్నర్,నివాన్ రన్నర్




గా నిలిచారు.అండర్-13 నందు విరాట్ సాగర్ విన్నర్, పి వేదాన్ష్ రన్నర్ గా నిలిచారు. అండర్-15 నందు జె ఎ విలోహిత్ విన్నర్, ప్రమాణ్ రన్నర్ గా నిలిచారు. అండర్-17 నందు యం ధర్మ తేజ సాయి విన్నర్, పి శ్రీ హనీష్ రన్నర్ గా నిలిచారు.అండర్-19 నందు యం ఆరూష్ రెడ్డి విన్నర్, యం దేవాన్ష్ సింగ్ రన్నర్ గా నిలిచారు. మెన్స్ సింగిల్స్ విభాగంలో స్వర్ణెందుచౌదరి విన్నర్, బి వరుణ్ శంకర్ రన్నర్ గా నిలిచారు. ఉమెన్స్ సింగిల్స్ విభాగంలో నిఖితాభాను విన్నర్, వరుణి జైస్వాల్ రన్నర్ గా నిలిచారు.

## అలర్ట్..నేడే హైదరాబాద్ తో సహా పలు ప్రాంతాలకు నీటి సరఫరా బంద్



రాజేంద్ర నగర్,అక్టోబర్12(నేటి శుభోదయ): కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లైప్రాజెక్ట్ (కేడిడబ్ల్యు ఎస్ బి) ఫేజ్--III పైప్‌లైన్‌లో హెచ్‌ఎండబ్ల్యూఎస్-ఎస్‌బీ ప్రధాన మరమ్మతు పనులను చేపట్టింది.ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లోని నివాసితులు సోమవారం ఉదయం నుండి 36 గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఎదుర్కొంటారని అధికారులు తెలిపారు.కృష్ణా నీటి పైపులైన్ మరమ్మతు పనులు కోదండపూర్ నుండి గొడకొండలకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళే 2375 మి.మీ.డయా ప్రధాన పంపింగ్ పైప్‌లైన్‌లో పెద్ద లీకేజీని గుర్తించారు,ఇది నగరంలోని ఎక్కువ ప్రాంతానికి సరఫరా చేస్తుంది.ఈ సమస్యను సరిదిద్దడానికి,జలమండలి విస్తృతమైన నిర్వహణను చేపడుతుంది,ఇందులో ఎయిర్ వాల్వ్‌లు,గేట్ వాల్వ్‌లు,ఇతర పనిచేయని భాగాలను ఆ స్ట్రెచ్‌లో భర్తీ చేయడం వంటివి ఉంటాయి.మరమ్మతు కార్యక్రమం అక్టోబర్ 13,సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై,అక్టోబర్ 14,మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల పాటు కొనసాగుతుంది.నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలు కేడి డబ్ల్యు ఎస్ పి ఫేజ్-III రింగ్ మెయిన్-1 నెట్‌వర్క్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం కొనసాగుతుంది.ప్రభావిత ప్రాంతాలలో ఇవి ఉన్నాయి..గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్,అయ్యప్ప సొసైటీ,కావూరి హిల్స్,ప్రశాసన్ నగర్,ఫిల్మ్ నగర్,జూబ్లీహిల్స్,తట్టి ఖానా,భోజగుట్ట, షేక్‌పేట్,హకీంపేట్,కార్వాన్,మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్,గోల్కొండ,లంగర్ హౌజ్, దుర్గా నగర్,బుద్వేల్, సులేమాన్ నగర్,గోల్డెన్ హైట్స్,9వ నంబర్,కిస్మత్‌పూర్,గంధంగూడ,బండ్లగూడ,శాస్త్రిపురం, అల్లబండ, మధుబన్, ధర్మసాయి (శంషాబాద్),సాహెబ్ నగర్,ఆటో నగర్,సరూర్ నగర్,వాసవి నగర్,నాగోల్,ఎన్టీఆర్ నగర్,వనస్థలిపురం,దేవేందర్ నగర్,ఉప్పల్,స్నేహపురి,భరత్ నగర్,రాంపల్లి,బోడుప్పల్,చెంగిచెర్ల,మాణిక్ చంద్,మల్లికార్జున్ నగర్,పీర్జాదిగూడ,పెద్ద అంబర్‌పేట్ ప్రజలకు సలహా ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులు తగినంత నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని,అంతరాయ కాలంలో దానిని వివేకవంతంగా ఉపయోగించుకోవాలని హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్‌ఎస్ బి విజ్ఞప్తి చేసింది.నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని బోర్డు హామీ ఇచ్చింది.

## పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### గత 21 నెలల్లో 12 కోట్ల 47 లక్షతో అభివృద్ధి పనులు చేపట్టాం

### ఎదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, నేటి శుభోదయ ::: పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి పొంగులేటి , జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బిసి కాలనీ నుండి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గడిచిన 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు



చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం, ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, నిరుపేదలకు నూతనంగా 17 లక్షల రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం లోని 25 లక్షల



పైగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేశామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు. మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతలలో రాజకీయాలకతీతంగా సొంత ఇండ్లు ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి



పేదలకు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కోటి 71 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం కోదాడ రోడ్డు కనెక్టివిటీ వస్తుందని అన్నారు. మంత్రి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలో అదనపు నిధులు మంజూరు చేసుకుంటూ కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో అదనపు సౌకర్యాలైన డ్రైయిన్, త్రాగునీరు, అంతర్గత రోడ్ల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమ అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇళ్ళని మంత్రి, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిర్మాణ పనులు పూర్తిచేసి, పేదలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రత్లవత్ టిక్లి కుటుంబానీ పరామర్శించిన డా. తీగల అనిత రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కేసి తండాలో.. మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ.. కె.సి.తండా నివాసి కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ రత్లవత్ టిక్లి మరణంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే గంగారం తండా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునవత్ రవి తల్లి మునవత్ ద్రోణి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆవుల యాదయ్య, ఆద్యనాయక్, రాజు నాయక్,పాండు నాయక్,అల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన సూతకాని జైపాల్



వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు అయిన సూతకాని జైపాల్ ఆదివారం ఖమ్మం లో డిసిసిబి ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన కే మహేందర్ ను కలిసి జిల్లా కాంగ్రెస్ ప్రత్యక్ష నామినేషన్ సమర్పించారు . ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ నెంబర్ మచ్చ రామారావు, వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రేచర్ల సత్యం, ఎన్ ఎస్ యు వైరా నియోజకవర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ ,దార్నా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు సన్మానం




వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: వైరా పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులను ఆదివారం ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా వైరా పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి ఏఎస్ఐగా పదోన్నతి పొంది మహబూబాబాద్ వెళ్తున్నారు ,అదేవిధంగా వైరా పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహించి అందరి మనల్ని పొందిన మాతంగి విజయ్ బదిలీపై తల్లాడ వెళ్తుండగా వీరిద్దరికీ పోలీస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పినపాక వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తం మృతి



వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: తల్లాడ నుంచి వైరా వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తుతెలియని వాహనము ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి పవన్ (22) కొనిజర్ల గ్రామానికి చెందిన వ్యక్తి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు 108 ద్వారా ఆసుపత్రికి తరలింపు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో డ్రైవర్ కు సోషల్ వర్కర్ లతీఫ్ చేయూత




వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: ఆటో డ్రైవర్ కు సోషల్ వర్కర్ తోటి ఆటో డ్రైవర్ లతీఫ్ చేయూతనందించి మానవత్వం చాటుకున్నారు మండల పరిధిలోని నారపనేని పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజు గత పది రోజుల క్రితం పొలం దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి కింద పడిపోయాడు గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్ కి తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మెదడులో రక్తం గడ్డకట్టి ఆపరేషన్ చేశారు విషయం తెలుసుకున్న సోషల్ వర్కర్ లతీఫ్ ఆదివారం హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజును తోటి డ్రైవర్లతో కలిసి రాజు ఇంటికి వెళ్లి పరామర్శించి 1000. రూపాయలు ఆర్థిక సహాయం అందించిమానవత్వంచాటుకున్నారు ఈ సందర్భముగా ఆయన వెంట తోటి ఆటో డ్రైవర్లు రాంబాబు. జై కృష్ణ. నారపోగు శ్రీధర్ . శోభన్ బాబు. తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు మరమ్మతు చేయాలి గుంతలు పూడ్చాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ కార్యదర్శి ఎలదండి బాబు



వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: వైరా మండలం తాటిపూడి, సోమవరం, వైరా పట్టణంలో ఆర్ అండ్ బి రోడ్లు వర్షాలకు గుంటలుపడి శిథిలావస్థకు చేరుకున్నాయని, కనుక అధికారులు తక్షణమే రమ్మతులు చేసి ప్రయాణానికి అనుకూలంగా సౌకర్యంగాంతంగా చర్యల చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కమిటీ కార్యదర్శికె అర్జున్ రావు, మండల కార్యదర్శిఎలదండిబాబుఆదివారం ఒక



ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో బోనకల్లు, మధిరవెళ్లే రహదారులు వర్షాలకు పెద్దపెద్ద గోతులుగా ఏర్పడి, పగలు రాత్రి వేళల్లో ప్రయాణాలు చేసే బాటసారులకు ప్రమాదాలు జరిగే వృక్షవాతపడే అవకాశాలు ఉన్నాయని, తక్షణమే ఆ రోడ్లను మరమ్మతుల చేసే ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట దేవరపల్లి హైవే రోడ్డు సోమవారం సర్వీస్ రోడ్డు వద్ద కూడా రోడ్డు గుంటల పడి, స్పీడ్ బ్రేకర్ల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, లారీలు బస్సులు కంటైనర్లు నిత్యం రాకపోకలు సాగుతున్నాయని, రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా తాటిపూడి గ్రామం వద్ద కిలోమీటర్ వరకు రోడ్డు పూర్తిగా ధనసమైందని, నెల క్రితం బైకు ప్రమాదం జరిగి,ఒక యువకుడు చనిపోయినాడు అని వారు తెలిపారు.

## కోరుకొండ, సీతానగరం ప్రాంతాలలో జోరుగా కొనసాగుతున్న నాటుసార విక్రయాలు..!!

### పొద్దు గుణికే సమయానికి పల్లెల్లో విహరిస్తున్న తెల్ల 'పావురం' గుడ్లప్పగించి చోద్యం చూస్తున్న అధికారులు..!?

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం మండలాలలో నాటుసారవిక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. నియోజవర్గం నలుమూలల విభిన్నమైన ప్రకృతి స్వరూపాలు ఇక్కడ



చోటు చేసుకోవడం నాటు సారా విక్రయ దారులకు తమకు అణువుగా మలుచుకుంటున్నట్లు సమాచారం. ఒకపక్క గోదావరి పరివాహక ప్రాంతం, మరో వైపు ఏజెన్సీ ముఖద్వారం ఉండడంతో సారా తయారీకి, రవాణాకు కూడా ఈ ప్రాంతాన్ని అడ్డాగా మార్చుకున్నట్లు గతంలో సంఖ్యాకంగా జరిగిన దాడుల నేపథ్యమే తెలియజేస్తుంది. గోదావరి లంకలు, ఏజెన్సీలతో పాటుగా కోరుకొండ పరిసర గ్రామాలలోనూ దొంగ సారా వ్యాపారం రాజ్యమేలుతున్నట్లు



తెలుస్తుంది. ప్రధానంగా కోటి కేశవరం, బుల్లెద్దు పాలెం, శ్రీరంగపట్నం ,గుమ్ములూరు, బుచ్చంపేట, మునగాల, కూనవరం, కనుపూరు, కాటవరం, రాపాక, శరభవరం తదితర గ్రామాల లో నాటు సారా విక్రయాలు కుటీర పరిశ్రమల మాదిరిగా మారిపోయాయని స్థానికులు వాపోతున్నారు. అయితే వీటిని బారిన పడిన మందుబాబులు ఆరోగ్యాలు పాడు చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని మహిళా సంఘాలు దిమ్మెత్తి పోస్తున్నాయి. మండల కేంద్రమైన కోరుకొండ పోలీస్ స్టేషన్కు కూసింత దూరం లోనే దొంగ సారా విక్రయాలు గుట్టు మట్టుగా కొనసాగుతున్నాయి అంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. సాయంత్రం అయిందంటే కూలి నాలి చేసుకునే నిరుపేదలు, వివిధ వృత్తుల వారు కార్మికులు సైతం ప్యాకెట్ 50 రూపాయలకే దొరికే నాటు సారుకు బానిసలుగా మారిపోయారని సర్వత్ర విలువత్తు తున్నాయి. 'పావురం' వచ్చిందంటే నిరుపేద మందుబాబులకు పండగే అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. చిన్న చిన్న 'పాలీతీన్' తెల్లటి కవర్లో ప్యాక్ చేసి 50 రూపాయల ప్యాకెట్లు వంతున అమ్ముతుండడంతో ముద్దుగా వాటికి



'పావురం' అనే పేరును మందుబాబులు పెట్టుకున్నారు. పొద్దు గునికే సమయానికి ఏదో పెళ్లికి వెళ్లి వస్తున్నట్లుగా మందుబాబులు



సారావిక్రయ కేంద్రాల బాట పడుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అంచనా వేయవచ్చు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి మోటార్ సైకిళ్లు, వివిధ వాహనాల్లో గ్రామాలు పట్టణాల ప్రాంతాలకు నాటుసారని తరలించి చిల్లారి వ్యాపారులు ద్వారా మందు బాబులకు చేరవేస్తున్నట్లు తెలుస్తుంది. ఎంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు గుడ్లప్పగించి చోద్యం చూస్తుండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఇటీవల కాలంగా సారా చిరు వ్యాపారులు, రవాణా దారులు కొంతమంది లీడర్లను పెట్టుకొని ఒక మాఫియా మాదిరిగా బలోపేతం మైనట్టు వార్తలు అందుతున్నాయి. మీరు మరింతగా ముదరకుండా మరిన్ని మందుబాబుల ప్రాణాలు కోల్పోకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని, ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించాలని ప్రజాసంఘాలు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

నేలకొండపల్లి, నేటి శుభోదయ : అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 34వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 145 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ,



మూత్రపిండాల వ్యాధులు, మూర్చ వ్యాధులు, పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు




అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 39 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతినెల ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపిస్తుందన్నారు. బీపీ షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు గురైన రోగులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారన్నారు. . వైద్య శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వినోద్ బాబు మురకొండ ఎంబీబీఎస్, ఎండి, డిఎం నెఫ్రాలజిస్ట్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్, ఎంఎస్, ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు)కు బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, తానీషాకు ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. డాక్టర్ మురకొండ వినోద్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ గార్ల దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వీ రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, జమాల్ పాషా, వాలంటీర్ సేవలు అందించిన మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు, సిహెచ్ భాస్కరరెడ్డి, కొత్త సోమశేఖర్, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, ఏలూరి కోదండ రామారావు, సామాల మల్లికార్జున్, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని అమీర్‌పేట్ గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పెద్దలు పిల్లలకు పోలియో చుక్కలు వేయగా,ఈ కార్యక్రమంలో హైదాబాద్ రాజేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్‌లు,ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కడల భాస్కర్,మాజీ వార్డ్ మెంబర్ సాంబ మల్లేష్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకుడు గల్లా అనిల్ కుమార్,అలాగే ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్ లిమిటెడ్ గ్రూప్ వ్యవస్థాపకుడు మండవ వెంకటరామయ్య సంస్మరణ సభలో ఏలూరు ఎంపీ



ఏలూరు, హైదరాబాద్, నేటి శుభోదయ ::: గత నెల సెప్టెంబర్ 22న మరణించిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) గ్రూప్ వ్యవస్థాపకుడు మండవ వెంకటరామయ్య సంస్మరణ సభ ఈరోజు " సెలబ్రేషన్ ఆఫ్ లైఫ్" పేరుతో హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండవ వెంకటరామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు బాంధవుడిగా అనేక అవార్డులు, ప్రశంసలు పొందిన మండవ



వెంకటరామయ్య 1973లో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ స్థాపించారు. మండవ ఫౌండేషన్ ద్వారా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్న వెంకటరామయ్య రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో కూడా భాగస్వామి అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని తన స్వగ్రామం తుక్కులూరుతో పాటు ఆగిరిపల్లి గ్రామంలో పలు పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. మండవ వెంకటరామయ్య నివాళి కార్యక్రమానికి హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు, వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుతం ఎన్ఎస్ఎల్ గ్రూప్ కు సీఎండీగా వ్యవహరిస్తున్న ఆయన పెద్ద కుమారుడు ప్రభాకరరావును ఎంపీ పరామర్శించారు.

## ఉత్తమ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపికైన ఇంజమూరి వెంకటేష్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ చెందిన ఇంజమూరి వెంకటేష్ ఎంపిక అయ్యారు. సోమాజిగూడ లో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం (స్టేజ్ పై నిలబడి ప్రసంగం చేసే నైపుణ్యం) వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంజమూరి వెంకటేష్ ను అభినందిస్తూ ముఖ్య అతిధులచే అవార్డు మరియు సర్టిఫికెట్ను బహుకరించారు.ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలను శిక్షణ పొందిన 60 మంది హాజరయ్యారు.అందులో తెలంగాణ



రాష్ట్రం నుండి ప్రతిభను కనబరిచిన ఇంజమూరి వెంకటేష్ ను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపిక చేసినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సైకాలజిస్ట్ ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు ఇంజమూరి వెంకటేష్ ను అభినందించారు.ఇకపై ఇంజమూరి వెంకటేష్ ఇంపాక్ట్ ఫౌండేషన్ తరపున వ్యక్తిత్వ వికాస నిపుణులుగా మరియు మోటివేషన్ స్పీకర్ గా వివిధ విద్యాసంస్థల్లో మరియు కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వడానికి అర్హుడని ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్టు నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ ఆది నారాయణ రెడ్డి, నేషనల్ బోర్డ్ అధ్యక్షులు కె మాధవి, ఉపాధ్యక్షులు వి రాజేశ్వరీ ,రికగ్నైస్డ్ అధ్యక్షులు టి చక్రవర్తి, రీజినల్ సెక్రటరీ ఆర్ సుబ్బారావు , గ్రూప్ సభ్యులు,కో ఆర్డినేటర్స్ ,మెంటర్స్ కల్లెపల్లి సుదర్శన్,న్యాకిని శ్రీనివాస్,యేలిజాల్ ధనంజయ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

### జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి

### ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ - అధ్యక్షతన జరిగిన సభలో రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని పట్టించుకోని కేసుల్లో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.



ఇటీవల సుప్రీం కోర్టు కూడా తల్లిదండ్రులను పట్టించుకోని కుమారులకు సంబంధించి వారికి ఇచ్చిన ఆస్తిని



కూడా వెనక్కి తీసుకునే అవకాశం కల్పించిందన్నారు. వయో - వృద్ధులు కోరుకునేది ఆప్యాయత మాత్రమేనని వారికి కుటుంబ సభ్యులు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురు ప్రముఖులు కూతురు కృష్ణమూర్తి, పరిశ పుల్లయ్య, కేదాసు నర్సయ్య, రచ్చా రామారావు, వై. రామలింగా రెడ్డి, గణపతిరాజు, రాయల వెంకటేశ్వర్లు, గాదె వాసుదేవరెడ్డి, వి. రాంమనోహర్, సోమిరెడ్డి దామోదర్ తదితరులు సన్మానించారు. అదేవిధంగా అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎస్. జనార్ధన్రావు, కోశాధికారి కె. సత్యనారాయణరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రమేష్, కళ్యాణం కృష్ణయ్య, డిపిసిరావు, ఎం. సుబ్బయ్య, -మహబూబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. సోమిరెడ్డి, జి. దామోదర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ విజయ్, వయో వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఘనంగా ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం అక్టోబర్ 12 న ఈశ్వర్ జ్యువెలర్స్ బంగారం ,వెండి నగల షోరూం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సర కాలం పాటు బంధుమిత్రుల శ్రేయోభిలాషుల సహకారంతో ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్నారు. మీయొక్క సహకారం ఆదరాభిమానాలు మాకు ఎల్లప్పుడూ ఇదే విధంగా అందిస్తారని ఆశిస్తూ అందించాలని కోరుకుంటూ అందరికీ ఇవే మా నమస్సుమాంజలిలు. ఈ ఈసందర్భంగా ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము . ఈ కార్యక్రమంలో ఈశ్వర్ జ్యువెలర్స్ ఎం డి తురికేపల్లి సుజాత , శరభలింగం ,లతా నాగ వెంకట అమిత్ ,ఉమా మహేష్ ,దండమూడి గిరిజ, రాము రాజేష్, మోహన్ బాబు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్



తిరుమలాయపాలెం అక్టోబర్ 12 ( నేటి శుభోదయ): కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు ఈ కార్యక్రమంలో షేక్.కరీం కాంగ్రెస్ మండల్ నాయకులు జోగులపాడు మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేస్తే అంగవైకల్యం అనే మహమ్మారి దరిచేరదు

- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.





రాజేంద్ర నగర్,అక్టోబర్ 12 నేటి శుభోదయ): అంగవైకల్యం అనే మహమ్మారి సోకకుండా చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలని మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు చేయడానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి చిన్నారులకు,పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లి దండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,హెచ్ ఇ ఓ కేశవ్,చంద్రకళ,రావుల భాస్కర్,బుచ్చి రెడ్డి, బబ్లూ,మజర్,రమేష్ రెడ్డి ఏన్నుశంకర్ రెడ్డి,అంగన్వాడీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించే రౌడీ చర్యలను పోలీసులు పట్టించుకోకుండా, పరోక్ష మద్దతు ఇవ్వడం అన్యాయం

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం వి ద్యా, వైద్య రంగాలకు,ప్రశాంత మైన వాతావరణం కు,శాంతి భద్రతలు, సామరస్య వాతావరణాలకు నగరానికి పెట్టింది పేరు.అలాంటి నగరంలో డోర్నకల్ చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన లిక్కర్ డాన్ కొంత గాంగ్ ను వెంట వేసుకోని ఆస్తి గొడవలలో కలగజేసుకొని బెదిరింపులు,అరాచకాలు సృష్టిస్తూ శాంతి భద్రతల కు భంగం కలిగిస్తున్నా ,కాపాడాల్సిన పోలీసులు మౌనంగా ఉండటం ఏమిటని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్,జి రామయ్య, సి.వై పుల్లయ్య లు ప్రశ్నించారు. ఆదివారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాధలను పరిష్కరించే పేరిట వారాలపాటు గంజాయి బ్యాచ్, తాగుబోతులు, రౌడీషీటర్లు, ఇండ్లలో చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఏ సి పి ఆఫీస్ కి 300 మీటర్ల దూరంలో ఇలాంటి అరాచక బెదిరింపులు నడుస్తుంటే పోలీసులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని వారు ప్రశ్నించారు. ఆస్తితగాధలు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా పెద్దల సమక్షంలో పరిష్కరించటాన్ని మేము ఏమీ తప్పు పట్టడం లేదని వారు అన్నారు. బల ప్రయోగంతో బెదిరింపులకు ,ఆస్తి నష్టంనికి పాల్పడుతూ అరాచకాలను సృష్టిస్తామంటే ఖమ్మం పౌర సమాజం ఆమోదించదని వారన్నారు. నెలలు తరబడిగా గృహ ఆక్రమణలకు గృహనిర్బంధాలు బెదిరింపులు, దౌర్జన్యాలు కొనసాగుతు ఉన్న,బాధితులు పత్రిక ముఖంగా వాపోయిన పోలీసులు ఎందుకు కలగజేసుకోలేదని వారు ప్రశ్నించారు.శాంతి భద్రతలు కాపాడాల్సిన సిపిగారు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఇలా కొనసాగటం ఏమిటని వారు అన్నారు. ఆస్తి పంచాయతీ పేరిట దందాలకు పాల్పడే వారికి పోలీసుల సహకారాన్ని ఖమ్మం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు నిరసించాలని కోరారు. ఆస్తి విషయంలో అన్నదమ్ములు పెద్దల సమక్షంలో కూర్చొని ఈ సమస్యను పరిష్కరించుకోవాలని, లేదా కోర్టు లో తేల్చుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు .ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ జిల్లా నాయకులు కే శ్రీను ,శిరోమణి ,శోభ ,ఇమ్మడి వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు...! చిక్కిరి శ్రీకాంత్

### పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకే.. పల్స్ పోలియో చుక్కలు

### టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. టిఎస్ఎస్ఓరాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, పోలియో రైత సమాజాన్ని నిర్మించేందుకు చిన్న పిల్లల తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు పెద్దపులి నాగారం గ్రామంలో..అంగన్వాడీ సెంటర్ (1) టీచర్ శ్యామల అంగన్వాడి సెంటర్ (2) లలో పెద్ద ఎత్తున పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది అదేవిధంగా నందిపల్లి గ్రామం మరియు పడమటి తండా గ్రామం ఏనుగు చెరువు తండా తీగలకుండా తండా లలో ముఖ్యంగా.. పెద్దపులి నాగారం పల్లె దావకాన డాక్టర్ సౌమ్య ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలను వేయడం జరిగింది





చుట్టుపక్కల లో ఉన్నటువంటి.. ఇటుక బట్టీలలో పనులు చేసుకునే పిల్లలకు సైతం.. పోలియో చుక్కలు వేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రత్యేక శ్రద్ధ వహించి చిన్నపిల్లలకి.. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని.. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## తల్లిదండ్రులు ముందు చూపు లేక పల్స్ పోలియో చుక్కలు వేయకపోతే పిల్లలకు అంగవైకల్యం ఓకే ప్రమాదం:వై శ్రీధర్.



రాజేంద్రనగర్,అక్టోబర్ 12 (నేటి శుభోదయ): తల్లిదండ్రులు ముందుచూపు లేకుండా పిల్లల విషయంలో నిర్లక్ష్యం వహించి పోలియో చుక్కలు వేయకపోతే పోలియో మహమ్మారి సోకి జీవితాంతం అంగవైకల్యంతో ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని బీజేపి పార్టీ రంగరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ తెలిపారు.ఆదివారం రాజేంద్రనగర్ వార్డు కార్యాలయంలో పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపి పార్టీ రంగరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ విచ్చేసి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కకలు తప్పనిసరి వేయించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ముందు జాగ్రత్తగా చిన్నతనంలోనే పోలియో చుక్కలు వేయిస్తే భారతదేశం పోలియో రహిత దేశంగా విరుజిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆశ వర్కర్ తిగపురం మినా,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సంగీత,డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ.వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్రు నరేష్ కు గురుదేవోభవ పురస్కారం



కోదాడ, నేటి శుభోదయ ::: కోదాడ పట్టణంలోనిప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ స్కూల్ లో గణితం ఉపాధ్యాయుడు నంద్రు నరేష్ కు గురుదేవోభవ పురస్కారం లభించింది. నందిగామలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో నంద్రు నరేష్ ను





శాలువాలు, బోకేలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన నంద్రు నరేష్ గత 15 సంవత్సరాలుగా హైదరాబాద్, కోదాడ లలో పలు ప్రవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులకు గణితంలో ఆసక్తిని పెంచి నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి నరేష్ నిర్వహించిన కృషికిగాను గురుదేవోభవ పురస్కారం లభించింది. గురుదేవోభవ పురస్కారం అందుకున్న నంద్రు నరేష్ ను కోదాడ జర్నలిస్ట్ పులి నాగరాజు, హైదరాబాదులో ఫిజిక్స్ సీనియర్ లెక్చరర్ అన్నెపొంగు బాబు , నరేష్ తల్లి నంద్రు పద్మ , సోదరి బేబీ (శిల్ప) బావ సామేలు తదితరులు అభినందించారు.

## ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

### పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

### కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే

### బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ



మంథని, అక్టోబర్-12, నేటిశుభోదయ: అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అందె జనార్ధన్ ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో అందే జనార్ధన్ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం జనార్ధన్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## డిజేఎఫ్ పేరును దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు

### జిల్లాల కమిటీ తర్వాతే రాష్ట్రాధ్యక్షుడి నియామకం

### డిజెఎఫ్ వ్యవస్థాపక నేతల స్పష్టీకరణ




పెద్దపల్లి, అక్టోబర్- 12, నేటిశుభోదయ: జర్నలిస్టు డెమోక్రటిక్ ఫెడరేషన్ పేరును దుర్వినియోగం చేసే వ్యక్తులపై చర్యలుంటాయని ఆ సంఘం వ్యవస్థాపక సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, డిజెఎఫ్ స్థాపించే సమయంలో మానసాని క్రిష్ణారెడ్డి అనేవ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, అయితే సంఘ నిబందనలు విరుద్దంగా, వ్యవస్థాపక సభ్యులకు సమాచారం తెలపకుండా తనను జాతీయాధ్యక్షుడిగా ప్రకటించుకోవడం జరిగిందని వివరించారు. దీంతో అతడిని పదివి నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. ఇకపై డిజేఎఫ్ పేరుతో ఎక్కడైనా కార్యక్రమాలు చేపడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జాతీయ కమిటీలు అన్నింటిని రద్దు చేసినట్లు తెలిపిన వారు జిల్లాల కమిటీల అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షుడి నియామకం ఉంటుందని స్పష్టం చేశారు. నూతన కమిటీలు పూర్తయ్యే వరకు రాష్ట్ర కన్వీనరుగా ఏనుగు మల్లారెడ్డి, కోకన్వీనరుగా శ్రీనివాసరావు జాదవ్, జిల్లా కన్వీనరుగా నారమల్ల విజయ్ కుమార్, కోకన్వీనరుగా అరికిల్ల జయకుమార్ తాత్కాలిక బాధ్యతల్లో కొనసాగుతారన్నారు. ఈ సమావేశంలో డిజేఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బీరం తేజోమూర్తి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు జాదవ్,సం యుక్త కార్యదర్శి మాసం రత్నాకర్, కోశాధికారి ఏనుగు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు నీలాల శ్రీనివాస్, నారమల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ వర్ధంతికి నివాళులు



రాజేంద్రనగర్,అక్టోబర్12(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ తరపున బుద్వేల్ శ్రీ శివాంజనేయ దేవాలయం దగ్గర నివాళులర్పించడం జరిగిందన్నారు.గత 30 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సేవలు అందించారని వారు లేని లోటు వాటికి తీరని నష్టమని పార్టీలో ఎన్నో వడిదడుకులు ఎదుర్కొన్నారని బుద్వేల్లో బిజెపి కార్యకర్తలు లేని టైమ్ నుంచి వారు వాటికి సేవలు అందించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వై శ్రీధర్ కోరని సదానందం,హిమాయత్ సాగర్ సత్యనారాయణ, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,బండారి బాలకృష్ణ,ఎస్ విటల్, రాఘవేంద్ర చారి,పి.సురేందర్,బి.కుమార్, చంద్రమౌళి గౌడ్,రాందేవ్ రెడ్డి,వీరాచారి,విజయ్,ఈ వేణుగోపాల్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎవరయినా సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును. టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి, టపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు. జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు. తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

## మనఇంటి చుట్టూ పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకుందాం. చిక్కిరి శ్రీకాంత్

### జర్నలిస్ట్ శుభ్రం చేస్తున్న సందర్భంలో.. ఫోటో క్లిప్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... శనివారం సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు... కరెంటు స్తంభాలు వేసి.. అడ్డుగా ఉన్న చెట్లను కొట్టివేయడంతో.. ఎవరి ఇంటి ముందువారే శుభ్రంగా ఉంచుకోవాలి అనే ఆలోచనతో.. పడిపోయిన కొమ్మలు అన్ని తీసి అక్కడ వేసిన టువంటి స్తంభానికి మట్టి కరెక్టు వేయకపోవడంతో.. దానిని చూసి కరెంటు పోల్ కి చుట్టుగా.. మట్టి వేసి అక్కడ ఉన్న కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది.. ఇది గమనించిన... బిజెపి పార్టీ సీనియర్ నాయకులు.. రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్.. కారులో వెళ్తూ ఫోటో తీసి.. పంపించడంతో ఆశ్చర్యానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా చేసినట్లయితే.. పెద్దవారికి మరియు చిన్న పిల్లలకి వైరల్ ఫీవర్ లు రాకుండా అరికట్టొచ్చని తెలియజేస్తూ.. అయినప్పటికీ నా ఇంటికి దగ్గర లేకున్నా.. రోడ్డు అవతల రోడ్డు ఉన్నప్పటికీ.. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని.. ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది అని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు పదవికి దరఖాస్తు చేసిన రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్



వైరా అక్టోబర్ 12 నేటి శుభోదయ: వైరా కు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేశారు ఖమ్మంలో ఏఐసిసి పరిశీలకుడు



మహేంద్ర ను నూతి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ కు శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కొండ బాల కోటేశ్వరరావు పొట్ల నాగేశ్వరరావు తో కలిసి నూతి సత్యనారాయణ తన దరఖాస్తు అందజేశారు ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి దొబ్బల సౌజన్య దొడ్డ పుల్లయ్య మచ్చ బుజ్జి రంగా జనార్ధన్ రావు పెద్దప్రోలు లక్ష్మయ్య వేముల రత్నాకర్ శేఖర్ రెడ్డి వేల్పుల మురళి నూతి వెంకటేశ్వరరావు ముందయ్య వీరభద్రం శేఖర్ వేల్పుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి

### నివాళులు అర్పించిన ఆదివాసీలు.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఆదివాసీల ఆరాధ్య దైవం, గోండు బొబ్బిలి, స్వాతంత్ర్య సమరయోధుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఏన్కూర్ మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ ఫౌండేషన్ ఏన్కూర్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయకులు, ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొని భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం పెత్తనంపై పోరాడి ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణాలనే త్యాగం చేశారని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని, ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. ఆదివాసీల సంస్కృతి, హక్కుల పరిరక్షణకు కొమరం భీమ్ వేసిన బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మల్కం గంగులు, వాసం శ్రీకాంత్, పూసం సుధీర్, ముక్తి ఫణిందర్, వాసం సాంబశివరావు ఆదివాసీ ఉద్యోగులు,బొల్లి గోపాల్, గా వాసం నరేష్ బాబు, సిద్ధిబోయిన వెంకటేశ్వర్లు, ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం



ఏన్కూర్, నేటి శుభోదయం:: భక్తి భావం, ఆధ్యాత్మిక వాతావరణానికి పెద్దపీట వేస్తూ ఏన్కూరు గ్రామంలో నూతన కోదండ రామాలయం నిర్మాణానికి గ్రామ పెద్దలు ముందుకు వచ్చారు. ఆదివారం గ్రామంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ, శ్రీరాములవారి ఆలయాన్ని అత్యంత వైభవోపేతంగా, శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని గ్రామ పెద్దలు, ప్రముఖులు తీర్మానించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం తొలి అడుగులు, విధివిధానాలు, నిధుల సమీకరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ... నూతన రామాలయం నిర్మాణం కేవలం భవన నిర్మాణం కాదని, అది గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా, ఐకమత్యానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర కార్యంలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమత బేధం లేకుండా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## జల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో.. పల్స్ పోలియో చుక్కలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని.. జల్పల్లి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకి అంగన్వాడి ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మరియు ఐఎన్టీయూసీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఎస్సీ డెప్టీ చైర్మన్ యంజల వినోద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా పాస్టర్స్ అప్రిసేషన్ డే వేడుకలు

### ప్రేమే మార్గం సేవే లక్ష్యం



మంథని,అక్టోబర్-12(నేటి శుభోదయ) : లోక రక్షకుడగు క్రీస్తు యేసు ప్రేమను ప్రకటిస్తూ ప్రేమే మార్గం సేవే లక్ష్యం అనే నినాదంతో నవ సమాజ నిర్మాణం కొరకు తమ వంతుగా అహర్నిశలు కృషి చేస్తున్న పాస్టర్స్ (దైవ సేవకులు) అందరికీ పాస్టర్స్ అప్రిసేషన్ డే శుభాకాంక్షలు తెలిపిన ఎంసిపిఎఫ్ కమిటీ ప్రెసిడెంట్ ఐతు దేవిడ్ .ఈ సందర్భంగా మంథని సామాజిక వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు.

# సోలిపురం గ్రామంలో నీటి కోసం కష్టాలు

### సమస్యలతో సతమవుతున్న ప్రజలు పట్టించుకునే నాధుడే లేని సోలిపురం గ్రామపంచాయతీ.. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజల ఆవేదన....





తిరుమలాయపాలెం అక్టోబర్ 12 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని సోలిపురం గ్రామపంచాయతీ సమస్యలతో అస్తవ్యస్తంగా మారిపోయింది. ఒకప్పుడు ప్రశాంతంగా పరిశుభ్రంగా ఉన్న ఈ గ్రామం ఇప్పుడు మంచినీటి కొరతతో మురుగు



సమస్యలతో తలడిల్లుతుంది. తండా ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు వచ్చిన తర్వాత స్థానికంగా ఉండే బోర్లు బావులను ఎండబెట్టినారు. పొరపాటున మిషన్ భగీర నీటి సరఫరా ఆగిపోతే వ్యవసాయ బావుల నుండి నీరు తీసుకొచ్చే పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వ్యవసాయ బోర్ల వద్ద నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తుంది. ప్రతిరోజు నీటి కోసం బిందెలతో చుట్టూ తిరగటం ఒక భాగం అయిపోయింది. కనీసం చిన్నపిల్లలకు స్నానాలు చేయించడానికి కూడా మంచినీరు సౌకర్యం గా లేదని ఇక్కడి తండావాసులు వాపోతున్నారు పిఖ్యతండా, పిక్యా తండా మంగలి తండా, అలావత్ తండా ఈ మూడు తండాలను కలుపుకొని సోలిపురం గ్రామపంచాయతీ గా ఏర్పరిచినారు. ముఖ్యంగా పీక్యా తండాలో పరిస్థితి మరి దారుణంగా ఉంది కనీస మంచి నీటి సౌకర్యాలు లేక ఇక్కడ తండావాసులు ఎదుర్కొంటున్నారు. పీక్యా తండాలో మురుగు సమస్యలు గ్రామంలో మరో తలనొప్పిగా మారాయి. ఎక్కడ మురుగు అక్కడ నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి నెలకొంది. చెత్త దుర్వాసన దోమల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని తండావాసులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు ఒకసారి వస్తామని చెబుతారు కానీ తిరిగి కనిపించరు ఎవరు పట్టించుకోవడం లేదు ఈ పరిస్థితి మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని తండావాసులు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ తండావాసులు ఇప్పుడు అధికారులు ఎప్పుడు వస్తారని మంచినీటి సౌకర్యాన్న ఎప్పుడు మెరుగుపరుస్తారని. లో ఉన్న మురుగును ఎప్పుడు శుభ్రం పరిష్కారం, ఎదురుచూస్తున్నారు. అలాగే గ్రామంలో మూలనపడి ఉన్న పాత బోర్లను బాగు చేయించి మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి సోలిపురం గ్రామంలో నేడు ప్రభుత్వం దృష్టి సారించకపోతే రేపటి రోజుల్లో ప్రజా ఆరోగ్యం సంక్షోభం తలెత్తే అవకాశం ఉన్నందున ఆ గ్రామం పై దృష్టి సారించి, ఉన్న మురుగునుతొలగించి గ్రామంలో మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరిచి. మంగ్యా పాత తండాలో ట్రాన్స్ఫారం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి ఇది సౌకర్యం పునర్దించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఇక్కడ ప్రజలు ఆశిస్తున్నారు.

# మానవత్వం మరిచిన పోలీస్ కానిస్టేబుల్

- అదనపు కట్నం కోసం వేధింపులు
- వేరే మహిళా తో అక్రమ సంబంధం, భార్య దగ్గర అనుచిత ప్రవర్తన
- భార్య పై విచక్షణా రహితంగా దాడి
- కాళ్ళు పట్టుకొని వదిలిపెట్టమని వెడుకున్నా కనికరించని రాక్షసుడు
- ఒళ్లంతా పిడిగుద్దుల తో గాయాలు, స్పృహ కోల్పోయేలా కొట్టిన నరరూప రాక్షసుడు
- డిప్యూటీ సిఎం ఇలాకాలో దళిత మహిళా కి రక్షణ కరువు
- చేసేది పోలీస్ డ్రైవర్ ఉద్యోగం, ఇంట్లో చేసేది గూండాగిరి
- ఉన్నతాధికారుల మాటలు లెక్కచేయని ర(బ)క్షకుడు
- పడక గది లో సీసీ కెమెరాలు, కెమెరాల ముందే భార్యతో కాపురం
- వివస్త్రను చేసి మరీ దాడి చేసిన కాకిచకుడు
- మానవత్వం మరిచిన పోలీస్ కానిస్టేబుల్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, మధిర పట్టణంలో గత ఏడేళ్లుగా అక్రమ సంబంధాలు పెట్టుకొని ,అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా,శారీరకంగా వేధిస్తున్న కీచక భర్త వనమా శ్రీకాంత్ అనే ఏ ఆర్ కానిస్టేబుల్ పై ఖమ్మం మహిళా పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. ఖమ్మం జిల్లా మధిర పట్టణం లోని బంజార కాలనీ కి చెందిన ఏ ఆర్ కానిస్టేబుల్ వనమా శ్రీకాంత్ తో 7 సంవత్సరాల క్రితం హన్మకొండ కి చెందిన మౌనిక తో వివాహం జరిగింది. శ్రీకాంత్ తో పాటు అతని తల్లి నాగమణి, భార్య మౌనిక ముగ్గురు కలిసి మధిరలోని శ్రీకాంత్ వాళ్ళ ఇంట్లోనే జీవనం సాగించారు.గత కొన్ని సంవత్సరాలుగా అదనపు కట్నం కోసం శ్రీకాంత్ అతని తల్లి నాగమణి లు ఇద్దరూ కలిసి మౌనిక ను అదనపు కట్నం కోసం కొడుతూ,వేధింపులకు గురిచేస్తుండటంతో పలుమార్లు పంచాయితీలు చేసినా కానిస్టేబుల్ శ్రీకాంత్ ప్రవర్తన లో మార్పు లేకపోవటంతో భార్య మౌనిక వెళ్లి పోలీసు ఉన్నతాధికారులను కలిసి తన గోడును చెప్పుకోవటం తో వారు శ్రీకాంత్, అతని తల్లి నాగమణి ఇరువురి తో మాట్లాడి మౌనిక ను వారితో పాటు మధిర పంపించారు. పోలీసు ఉన్నతాధికారులు చెప్పినా శ్రీకాంత్ ప్రవర్తన లో మార్పు రాకపోగా శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు శ్రీకాంత్



281-2025 - FIRST INFORMATION REPORT
c) Occupation Govt. official Non-Gazetted d) Caste e) Gender Male
f) Age 35 Years Nationality India
g) Address House No Street/Village Area/Mandal Madhira
City/District KHAMMAM State TELANGANA PIN Cell No 9908157627
Serial No : 2
a) Name Nagamani Vanama
b) Father's /Husband's Name (Late) Vanama Krishnamurthy
c) Occupation Housewife d) Caste e) Gender Female
f) Age 60 Years Nationality India
g) Address House No Banjara colony Street/Village Area/Mandal Madhira
City/District KHAMMAM State TELANGANA PIN Cell No 9640511919
Physical features, deformities and other details of the Suspect:

| S. No. | Sex | Date/Year of Birth | Build | Height (cms) | Complexion | Identification Marks(s) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | | | | | | |
| 2 | | | | | | |

| Deformalities/ Peculiarities | Teeth | Hair | Eyes | Habbit(s) | Dress Habit(s) | Languages/ Dialect |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |

మౌనికను ఇంట్లో గడియ పెట్టి మరీ సుమారు రెండు గంటలపాటు కొట్టినట్లు శనివారం ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసి బాధితురాలు గోడు వెల్లబుచ్చుకుంది ,చలించిపోయిన ఇన్స్పెక్టర్ ఎన్.చిట్టిబాబు వెంటనే స్పందించి కేసు పూర్వపరాలు తెలుసుకుని ఏ ఆర్ కానిస్టేబుల్ వనమా శ్రీకాంత్, అతని తల్లి వనమా నాగమణి లపై పలు సెక్షన్ల క్రింద కేసునమోదు చేసి, మౌనికను వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించారు.

## పేదల పెన్నిధి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





నల్గొండ, ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల పెన్నిధి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ -2 కు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్సార్ఎస్పీ-2గా నామకరణం చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం తుంగతుర్తిలో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ వారు సేవలను స్మరించుకున్నారు. "రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరం. పార్టీ కోసం, కార్యకర్తల కోసం సొంత





ఆస్తులను త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడు. అయిదు సార్లు శాసనసభ్యుడిగా, మంత్రిగా పనిచేసిన దామోదర్ రెడ్డి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వేలాది ఎకరాల భూములను ప్రజా ప్రయోజనాల కోసం అర్పించారు అని తెలిపారు. నల్గొండ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల కోసం గోదావరి జలాలను తరలించడానికి అలుపెరగని పోరాటం చేశారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజ్ -2 ద్వారా నల్గొండ జిల్లాకు గోదావరి జలాలు తరలించాలని ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సార్ఎస్పీ స్టేజ్-2 ప్రారంభమయ్యేలా పోరాటం చేశారు. అందువల్ల ఎస్సార్ఎస్పీ స్టేజ్-2 కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం వారికిచ్చే నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నిండు ప్రాణానికి రెండు చుక్కలు.. యాతం పవన్ కుమార్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో 11 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగింది తెలంగాణ వ్యాప్తంగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో చుక్కలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా.. పవన్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు



## శరన్నవరాత్రుల అన్నసమరాధన ప్రారంభించిన

### సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి



గుడివాడ అక్టోబర్ 12 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ): పట్టణంలోని 31 వ వార్డు రైల్వే స్టేషన్ రోడ్డులో ని శ్రీ కనకదుర్గమ్మ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు వైభవంగా ముగియడంతో శాంతి నిమిత్తం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నవరాత్రుల అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి భక్తులకు భోజనాన్ని వడ్డిస్తూ సమారాధనను ప్రారంభించారు.14వ వార్షిక శరన్నవరాత్రుల అన్న సమారాధనల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పిన్నమనేని బాబ్జి హర్షం వ్యక్తం చేశారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని బాబ్జి ఆకాంక్షించారు. 2వేల మందికి సమారాధన ఏర్పాట్లు చేసామని కమిటీ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, వెనిగండ్ల రామకృష్ణ,ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్,31వ వార్డు పెద్దలు బొంబాయి శ్రీను,వెంకట్రావు,చింతపల్లి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి చలసాని శౌరి బాబు,చింత నాని,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదకర దశలో ఏన్కూర్ బ్రిడ్జి



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఖమ్మం-భద్రాచలం ప్రధాన రహదారి మీద ఉన్న ఏన్కూరు బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాద కరంగా మారింది. వర్షాల కారణంగా బ్రిడ్జిపై గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో గుంత కనపడక పోవటంతో అనేక వాహనాలు ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేపట్టడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు . దీంతో వాహనదారులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఈ బ్రిడ్జి మీదు గా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి ఇరుకుగా ఉండటమే కాకుండా, బ్రిడ్జి మూలన ఉన్న మూడు అడుగులు లోతు పెద్ద గుంత ఏర్పడింది. ఆ గుంత కారణంగా వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలిగి వెలగని దశలో ఉందని దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు . పలుమార్లు ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలో పడిపోయి గాయపడ్డ ఘటనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గుంత లో నీరు ఉండి స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు గ్రామ పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేసినా, ఎటువంటి ఫలితం లేదని, అధికారులు మౌనంగా ఉన్నారు ని స్థానికులు వాపోయారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం అడొద్దని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.



## 44 వ డివిజన్ లో పాలెపు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్లలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం



ఆదివారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మం నియోజకవర్గంలో ఓటు చోరీకి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా 44 వ డివిజన్లో కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ డివిజన్ లో డోర్ టు డోర్ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# మీకోసం నిర్వహిస్తాం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, అక్టోబర్ 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఈ నెల 13వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.88? ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ?88 స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్నిఅ గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## దేశ రక్షనే స్వయం సేవకుల మొదటి కర్తవ్యం

### ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్



మంథని, అక్టోబర్-12 (నేటి శుభోదయ) : రాష్ట్రీయ సేవాయంసేవక్ సంఘం 100 సంవత్సరాలుగా శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ అన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా వచ్చి మాట్లాడారు. గాంధీ చౌక్ నుంచి లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం మీదుగా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం నుంచి జ్యోతి రావు పూలే విగ్రహం మీదుగా అంబేద్కర్ చౌక్ నుంచి తిరిగి గాంధీ చౌక్ వరకు పథ సంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని ఖండ కార్యవాహ గర్రెపెల్లి వెంకటేశ్వర్లు , ఖండ వ్యవస్థ ప్రముఖ్ మాడిశెట్టి సుదర్శన్ , జిల్లా సేవా ప్రముఖ్ పుట్ట సదయ్య , జిల్లా ఘోష్ ప్రముఖ్ పవన్, జిల్లా ధర్మజాగరణ ప్రముక్ కనుకుంట్ల స్వామి , శిశుమందిర్ కార్యదర్శి మాడిశెట్టి సురేందర్ ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ కెక్కర్ల అనిల్ కుమార్, ఖండ సేవా ప్రముఖ్ లక్కిరెడ్డి అన్వేష్ , ఖండ సంపర్క ప్రముఖ్ లింగం శంకర్ , ఖండ ప్రచార ప్రముక్ రేవెల్లి ఋత్విక్ ఖండ సహ ప్రచార ప్రముఖ్ దువ్వ తిరుపతయ్య, గుంజపడుగు



ఉపమండల ప్రముఖ్ మాధవరావ్ మహేష్, ఖండ సహ శారీరిక్ ప్రముఖ్ బీబ్బిరి విశాల్ గణవేష స్వయంసేవకులు, విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముక్ తూర్పాటి రాము, ఉపాధ్యక్షులు రావుల సతీష్, సత్సంగ ప్రముఖ్ రాజమౌళి గౌడ్ ,గణవేష స్వయం సేవకులు పాల్గొన్నారు.

### సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్

## అడుగుజాడలో ప్రతి ఒక్కరూ నడవాలి

### ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 12 (నేటి శుభోదయ): ఆదివారం వినాయక్ నగర్లోని మహా వీరుల ప్రాంగణంలో నిర్వహించిన సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సద్గురు నాందేవ్ మహారాజ్ 700 సంవత్సరాల



క్రితమే మేరు కులస్తుల ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయి.మేరు సమాజం ఆయన ఆలోచనల ప్రకారం ఐక్యంగా ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలి" అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మేరు కులస్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోల్కం గంగాకిషన్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్ర.కార్యదర్శి,ఈశ్వర్ నామ్ దేవ్ రావు,జిల్లా మేరు సంఘం సోమ హన్మంతరావు అధ్యక్షులు,కొట్టూరు దేవదాస్- ప్ర.కార్యదర్శి,కొట్టూరు చంద్రకాంత్ కోశాధికారి,నగర మేరు సంఘం,మంతెన దశరత్ - అధ్యక్షులు,దర్శస్తు గంగాధర్ - ప్ర.కార్యదర్శి,యెన్ను సుదర్శన్ - కోశాధికారి మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విరిసిన 'సిరివెన్నెల

### ఉత్సాహభరితంగా వార్షికోత్సవ వేడుక






ఖమ్మం , నేటి శుభోదయ ::: విరిసిన వెన్నెలవో..పలికిన కోయిలవో..,ఎవ్వరికోసం ఈ మందహాసం,నేను గాలి గోపురం నీవు ప్రేమ పావురం,నీలకందరా దేవా,తెలుసా మనసా వంటి మధుర గీతాలను అంతే మధురంగా గాయకులు ఆలపించి పాటల ప్రేమికులను ఆకట్టుకున్నారు.ఆదివారం ఖమ్మం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్ వార్షికోత్సవం సదర్భంగా సంస్థ అధ్యక్షుడు డి.ఫణి ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది. ప్రముఖ గాయకులు దేవీప్రియ,ఎస్వీ రమణ, గణపతిరాజు,కీర్తన,ప్రసన్న,శ్రీదేవి ,పున్నయ్య,శేఖర్ బాబు,నాగస్వర్ణశ్రీ, రమేష్ లు ఆలపించిన సినీ గీతాలు విశేషంగా అలరించాయి. అంతకముందు పగలు ఔత్సాహిక గాయకులచే సినీ పాటల ఆలాపన





నిర్వహించారు. నాగభూషణం, బిక్షం, యాదగిరి,ఫణి, భూషణం, ఎల్లయ్య, కీర్తన, లక్ష్మణరాజు, సుధాకర్,శ్రీనివాస్ తదితరుల గీతాలు అలరించాయి. అనంతరం ఫణి అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జల్లా లక్ష్మీనారాయణ,స్వరమాధురి అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,స్వరసుధఅధ్యక్షులు కె మాధవరావు,సద్గురు డా. సెలువోజు చంద్రమౌళి,ప్రముఖ గాయకూలు వీవీ రెడ్డి,కవి,రచయిత విద్యాసాగర్, స్వరమధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్,యలమందల జగదీష్ అతిథులుగా హాజరయ్యారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన మంత్రి వేవిక్ వెంకట స్వామి,వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు

### రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి వివేక్ వెంకట స్వామి,ఎమ్మెల్యే నాగరాజు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 12 (నేటి శుభోదయ): నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లోగల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వేవిక్ వెంకట స్వామి,వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి,వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు భూపతి రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో





ఆపరేటివ్ యూనియన్ చైర్మన్,డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,పీసీసీ అధికార ప్రతినిధి వేణు యాదవ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు భోజన్న,ఉమ్మాజీ నరేష్,ఎఎంసీ భాగరెడ్డి,మాజీ సర్పంచ్ మోహన్,నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి



### పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 12 (నేటి శుభోదయ): దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందగలరు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించగలరు.ఎవ్వరయిన సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884,రూల్స్1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడును. టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను.ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో,సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు. తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పూర్తివివరాలతో కూడిన దరఖాస్తు ఫారంను సంబంధిత ఎ.సి.పి కార్యాలయంలో ఇవ్వగలరు.

## 'సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యలు పరిష్కరించి, ఆదుకోవాలి'

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పార్ట్ టైం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ జాకోబ్ రాజు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె ): రాష్ట్రంలో చాలిచాలని జీతాలతో దీర్ఘకాలికంగా నెలకొన్న తమ 'సమగ్ర శిక్ష ఉద్యోగులు' సమస్యలు పరిష్కరించి, ఆదుకోవాలని పార్ట్ టైం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ జాకోబ్ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం తమ ఉద్యోగుల సమస్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా జాకోబ్ రాజు మాట్లాడుతూ.. సుమారు 14 సంవత్సరముల నుంచి ఈ ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తూ చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకుంటూన్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు న్యాయం చేస్తారని ఉద్దేశంతో ఎన్నో ఆశలు పెట్టుకున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు 'బత్తుల బలరామకృష్ణ' ను కలిసి తమకు మినిమం టైం స్కేల్ హెచ్ ఆర్ పాలసీ లాంటివి, అదేవిధంగా ఈ హెచ్ ఎస్, పిఎఫ్ తదితర ప్రయోజనాలను చేకూర్చే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేసామన్నారు. శాసనసభ్యులు బలరామకృష్ణని కోరుకొండ మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులబలరామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ మీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో మాట్లాడతానని, వీలైతే తదుపరి అసెంబ్లీ సమావేశాల్లో మీ గురించి ప్రస్తావన తీసుకొస్తానని హామీ ఇచ్చారని జాకబ్ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులంతా ఏకంగా ముందుకు రావడం సంతోషం

### - కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్.



రాజేంద్ర నగర్,అక్టోబర్12(నేటి శుభోదయ):కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులంతా ఏకంగా ముందుకు వచ్చి అభివృద్ధి పరచుకోవడం అభినందనీయమని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బండ్లగూడ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ వెల్లడించారు.ఆదివారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ను కలిసి కమిటీ హాల్ నిర్మాణం కోసం సహకరించాలని కోరారు.అందుకు ఆయన స్పందించి కమిటీ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.అనంతరం మాట్లాడుతూ భద్రత కోసం కాలనీ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించాలని అలాగే భూగర్భ జలాలను ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పెంచుకోవాలన్నారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు నేరడు శేఖర్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బాబురావు ఉపాధ్యక్షులు లింగరాజు,గోవింద్,కృష్ణ రావు,కోశాధికారి రామకృష్ణ,సభ్యులు వెంకటేశ్వర్లు,రమేష్ గౌడ్, జి రమేష్,దాల్ నాయుడు,చంద్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.,

## పల్స్ పోలియో చుక్కలు వేయించి చిన్నారులకు పోలియో సోకకుండా నిర్మూలన మనందరి బాధ్యత

### మాజీ కౌన్సిలర్ వెంకటేష్.

రాజేంద్రనగర్,అక్టోబర్ 12 (నేటిశుభోదయ): మన చిన్నారుల జీవితాలను నిర్లక్ష్యం చేసి మనమే అంగవైకల్యానికి గురి చేసే అవకాశం ఉందని మల్లారెడ్డిపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తెలిపారు.ఆదివారం మైలార్ దేవ్ పల్లి



డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లోని మహిళా బిల్డింగ్ లో పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ప్రారంభించి,పిల్లలకు పోలియో చుక్కలు వేసి వరు మాట్లాడుతూ..పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వెంకటేష్ పిలుపునిచ్చారు.పల్స్



పోలియో కార్యక్రమములో స్థానిక నాయకులుతో కలసి పాల్గొనడం జరిగినదని తెలిపారు.0-5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలులక్ష్మీ, అనిత, ఆశవర్కర్స్రేణుక, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, పోతురాజు,మల్లేష్, నరసింహ,నరసింహ్మ,బీమా రాయుడు,నరేష్, బొంబాయి రవి,ఋషి రెనాల్ట్ కుమార్,అమర్,శివ పొట్టి, కార్యకర్తలు, మహిళలుచిన్నపిల్లలా తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయం పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రథమ స్థానానికి తీసుకెళ్తా

### హర్షం వ్యక్తం చేసిన జారే

### ఆయిల్ ఫెడ్ చైర్మన్ ల సమక్షంలో ఆత్మీయ సమ్మేళనం

### ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్

### ఆయిల్ ఫామ్ సాగుపై మెలుకువలు తెలిపిన తుమ్మల

ఖమ్మం, అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అప్పారావుపేట ఆయిల్ ఫ్రాం కర్మకారంలో ఆయిల్ ఫీడ్ చైర్మన్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆధీనంలో ఆయిల్ ఫామ్ రైతు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు, ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విచ్చేశారు, స్థానిక శాసనసభ్యులు జరే ఆదినారాయణ వేదికపై ప్రసంగిస్తూ ఆయిల్ ఫీడ్ రైతులకు అధిక దిగుబడులు రాబడికై మెలుకులు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ తన సొంత మండలంలో ఆయిల్ ఫామ్ కర్మాగారం ఉండటం సంతోషకరమని, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు అధికంగా ఉండటం పట్ల అశ్వరావుపేట నియోజకవర్గంలో రెండు ఆయిల్ ఫ్రాం కర్మాగారాలు ఉండటం రైతులకు ప్రోత్సాహకరమని కొనియాడారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా రైతులందరూ పామాయిల్ తోటలపై ప్రత్యేక దృష్టి పెట్టి సరైన మెలకువలతోటి అధిక దిగుబడి , అశ్వరావుపేట అప్పారావుపేట పామ్ ఆయిల్ కర్మాగారం నిర్మించిన తర్వాత మొత్తం మొదటి సారీ రికార్డు స్థాయి ధర 20వేల రూపాయలు పలకటం రైతులకు శుబదాయికమని , అదేవిధంగా అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో మూడు లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయిన సందర్భంగా కర్మగారం నందు ఆయిల్ ఫీడ్ చైర్మన్ ఆధ్వర్యంలో




రైతులందరూ సమక్షంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా



స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందజేసేది ఆయిల్ ఫామ్ తోటలేనని ఆయిల్ ఉత్పత్తి విషయాలలో అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిల్ ఫీడ్ చైర్మన్ రాఘవరెడ్డి, కలెక్టర్ జితేష్వీ, ప్రసాద్, రైతులు, అభిమానులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



## నేడు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



మంథని, అక్టోబర్-12 (నేటి శుభోదయ) : మంథని నియోజకవర్గం లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోమవారం పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రామగిరి,కమాన్పూర్ ముత్తారం మండలాలకు సంబంధించిన 87 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మంథని 26, రామగిరి 6, కమాన్పూర్ 4, ముత్తారం 2 కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను మంత్రి చేతుల మీదుగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందజేయనున్నారు. అనంతరం మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో లో నిర్మించిన శ్రీపాద స్మారక బస్టాండ్ ను ప్రారంభోత్సవం చేయనున్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

### - పలువురు వక్తల పిలుపు




ఖమ్మం, నేటి శుభోదయ ::: అసమానతలు లేని సమాజానర్ నిర్మాణానికి కృషి చేయాలని పలువురు వక్తలు పిలిపించారు. బామ్ సేఫ్ ఆధ్వర్యంలో ఆదివారం టిటిడిసిలో నిర్వహించిన సదస్సులో పలువురు వక్తలు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మొదటి చైర్మన్ బిఎస్ రాములు మాట్లాడుతూ సామాజిక చైతన్యమే కాకుండా రాజకీయ చైతన్యం తప్పనిసరిగా ఉండాలని ఈ చైతన్యానికి రాజ్యాంగం చదవడం ఆర్టికల్స్ను గుర్తుపట్టుకోవడం మన తక్షణ కర్తవ్యాలు కావాలా అన్నారు. ఎమ్మార్పీఎస్ బలమైన నిర్మాణం ఉన్న చోటనే మందకృష్ణ మాదిగ ఓడిపోవడానికి కారణం రాజకీయ చైతన్యం కొరవడం అని ఉదాహరించారు. మన సాధికారతకు రాజకీయ చైతన్యం తోపాటు పార్టీ లేదా సంస్థ లలో పని చేసే కార్యకర్తలను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. రాజ్యాంగ అవగాహన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , రచయిత దొండి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గురించి అనేక భాష్యాలు చెబుతున్న మేధావులు ప్రజాస్వామ్యం గురించి వక్రీకరించిన మాటలను పల్లె వేస్తున్నారని , అదేవిధంగా ఉత్పత్తి బి పంపిణీ గురించి కూడా ప్రజలకు వాస్తవాలు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారని పేర్కొంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ టీ ఓ ) కారణం గానే భారత దేశ ఆర్థిక రాజకీయ పరిస్థితులు నిర్వీర్య అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



బామ్ సే ఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు గుండ్ల విజయ కుమారి మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రసంగాలు చేసిన వారి జ్ఞానం ను పొందుతూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా పెద్దన్న మాట్లాడుతూ రాజకీయ ప్రజాస్వామ్యం ద్వారానే సామాజిక ప్రజాస్వామ్యాన్ని తద్వారా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించగలమన్నారు. ఈ దిశగా కార్యాచరణ ఉండాలని సూచించారు. బామ్ సేఫ్ నాయకులు సుగుణ రావు, శ్రీనివాస్, శత్రు నాయక్ ,గోవర్ధన్, వీరన్న , బానోతు సోమ్లా , ఎం. రాణి తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 50 వ డివిజన్ లో సంతకాల సేకరణ కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏఐసీసీ, పిసిసి పిలుపుమేరకు మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో ఓటు చోరీకి



మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా 50 వ డివిజన్లో కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బి రెడ్డి రమేష్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఉమర్ , శ్రీను, గిరి , గంటా భీమయ్య , యువజన కాంగ్రెస్ నాయకులు రూపక్, పవన్ ,హరిలాల్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

## నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతో ప్రాముఖ్యం

### ముత్తారంఎస్సై ఎన్ రవికుమార్



ముత్తారం:నేటి శుభోదయ-12: ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ఆదివారం సాయంత్రం ఎస్సై రవికుమార్ ప్రజలకు సీసీ కెమెరాలపై, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని అన్నారు.సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాపారులు వారి భద్రతకై,నేరాలు జరిగినప్పుడు గుర్తింపుకై సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనుమానస్పద ఫోన్లు వచ్చిన మెసేజ్లు వచ్చిన వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ (పల్లి) విత్తనాలు పక్కదారి

### పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం




నేటిశుభోదయ /తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు పక్క దారి పట్టడం జరుగుతుంది, అర్హులైన రైతులు సబ్సిడీ విత్తనాలను సేకరించి,ధనిక రైతులకు వ్యాపారులకు లాభం కోసం విక్రయించడం జరుగుతుంది.దీని వల్ల పేద, సన్నకారు, మహిళా రైతులు నిజంగా అవసరమైన విత్తనాలను కోల్పోతున్నారు.వ్యవసాయ అధికారులు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసినప్పుడు, కొందరు రైతులు వాటిని సేకరించి, అధిక ధరలకు ఇతరులకు అమ్మేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల, నిజంగా సబ్సిడీ విత్తనాలు అవసరమైన పేద మరియు సన్నకారు రైతులు వాటిని పొందలేకపోతున్నారు.ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఇష్ట రాజ్యాంగ వేరుశనగ విత్తనాలను విక్రయిస్తున్న దళారులు

# పెద్ద మునగాల లో రేషన్ బియ్యం డాన్ లదే హవా

ఖమ్మం, నేటి శుభోదయ ::: కొణిజర్ల మండలం పెద్ద మునగాల లో రేషన్ బియ్యం డాన్ లదే హవా నడుస్తోంది. ఖమ్మం జిల్లా పెద్ద మునగాల గ్రామం నందు జోరుగా రేషన్ దందా గత కొన్ని నెలలగా జోరుగా సాగుతుంది. ఈ విషయం అధికారులు తెలిసిన తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. గ్రామంలో ఉన్న రేషన్ దళారులు రేషన్ బియ్యం తీసుకున్నవారు గ్రామ వాసులు పక్కా గ్రామాల నుంచి కూడా, మండలంలో పరిధిలో ఉన్న గ్రామంలో కూడా బియ్యాన్ని సేకరించి పెద్ద మునగాల లో ఉన్న ఈ శ్రీకృష్ణులు వీరిద్దరి హయాంలో యొక్క



రేషన్ దందా జోరుగా నడుస్తుంది నే ఆరోపణలు నిత్యం వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రేషన్



పేదవారికందే రేషన్ బియ్యాన్ని వారి ఇంటికి అందేలా చూడాలని పెద్ద మునగాల ఉన్న డాన్లను అధికారులు, పోలీసులు పలు మార్లు హెచ్చరిక చేసిన శూన్యం. పిడిఎస్ బియ్యం అందరికీ అందే విధంగా చూడాలని కోరుతున్నారు. బియ్యం వ్యాపారం జోరుగా రాత్రి సమయంలో 12 తర్వాత నుంచి తెల్లవారుజామున మూడు గంటల వరకు వీరి యొక్క దందా యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కనిపించడం లేదు. ఇతర రాష్ట్రాల ప్రాంతాలకు తరలిస్తున్నారు. మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు మీ సంగతి చూస్తామని బెదిరింపులకు పాల్పడటం షరా మామూలే. బియ్యం



వ్యాపారం గురించి చెప్పిన వారిపై చర్యలు ఉంటాయని బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. లారీలో బియ్యం ఫోటోస్ వీరి కారులను



ఫోటోలు తీసిన వారిపై వీరు దుండగులతో నీ సంగతి చూస్తామని, ఆయుధాలతో రెచ్చిపోతున్న రేషన్ డాన్లు యొక్క ఇద్దరు డాన్లు కొణిజర్ల మండలంలో ఊరికి వారిలో ఉన్న పెద్ద మునగాల గ్రామం ఎంచుకున్న ఈ డాన్లు ఇద్దరు ఆ గ్రామానికి చెందిన వారుగా బాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ యొక్క ఇద్దరిని డాన్లో వీరు మాకు అధికార యంత్రాంగం నుంచి మాకు అన్ని మేము ఎవరెవరికి ఏమి ఇయ్యాలో మేము వారికి అప్పజెప్తున్నాం మళ్ళీ గ్రామంలో ఉన్న కార్యదర్శి కూడా ఏమి చేయాలి వారికి కూడా మేము మా ముడుపులను మేము ముట్ట చెబుతున్నాం బహిరంగ రహస్యమే. అదే కాకుండా రాజకీయ నాయకులు అండదండలు కూడా మాకు బలంగా ఉన్నాయి. ఏ నాయకుడైన మండల నాయకులు అయిన నియోజకవర్గ నాయకులు మాకు చాలా సపోర్ట్ గా ఉంటారు. వారికి



ఏ కార్యక్రమంలో ఏదన్న కార్యక్రమంలో వారికి మేము వెనకాల ఉండి మేము చూసుకుంటాం వారికి సాయం చేస్తారు మీరేం చేసుకుంటారో



చేసుకోండి పోండి అని అడ్డు వచ్చిన వారిపై వీరు వారిని మీ సంగతి చూస్తా అనే బెదిరింపులకు గురి చేస్తూ వారి మీదకి వెళుతూ వారిని భయాందోళన గురిచేస్తున్నారు. ఇకనైనా అధికారులు సైతం వీరిని పట్టించుకోని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కాకినాడ రూరల్ నియోజకవర్గం లో పర్యటించిన

### కుమ్మర కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్




కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు/కాకినాడ రూరల్ (నేటి శుభోదయ ప్రతినిధి): రాష్ట్ర కుమ్మర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ కాకినాడ రూరల్ నియోజవర్గంలో పెనుమర్తి గ్రామంలో పర్యటించిన చైర్మన్ ఈశ్వర్ ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కుమ్మర కార్పొరేషన్ డైరెక్టర్ బీమాబత్తుల సత్యనారాయణ అనంతరం గ్రామంలో పర్యటించి కొమ్మర ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ కులవృత్తిపై ఆధారపడి జీవించే సామాజిక వర్గీయులకు వృత్తి పనిముట్లు పరికరాలు మట్టి మంజూరుకు కృషి చేస్తామన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి సామాజిక భద్రత పింఛన్, ప్రతి జిల్లాలో కుమ్మరి శాలివాహన భవనం ఏర్పాటు వంటి అంశాలను ఎప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో పసలపూడి సత్యనారాయణ, అమలాపురం దుర్గాప్రసాద్, అమలాపురం సత్యనారాయణ, బాబురావు, నారాయణరావు, చిన్నారావు, వెంకట్రావు, అప్పారావు, కూటమి నాయకులు కార్యకర్తలు, కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు

## దేవీ నవరాత్రులు పురస్కరించుకొని చిన్న శంకర్ల పూడి లో భారీ అన్నసంతర్పణ



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) మండలంలోని చినశంకర్లపూడి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం వద్ద దేవీ నవరాత్రులు



పురస్కరించుకుని భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సత్య ప్రభ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువత, ఏలూరు, భద్రవరం, తదితర గ్రామాల వారి ఈ అన్న ప్రసాదం స్వీకరించారు

## కులం పేరు చెప్పుకుని రాలేదు.. జనం మధ్య నుంచే వచ్చా: జగ్గారెడ్డి

**హైదరాబాద్, :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని, మరలా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పాలనా పరంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏనాడూ సచివాలయానికి రాలేదని, కేవలం వారి ఇళ్ల నుంచే పరిపాలన కొనసాగించారని విమర్శించారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. సదాశివ పేట పట్టణంలోని కందకం రోడ్డు పనులపై ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులతో జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. 'సదాశివ పేట పట్టణంలోని కందకం రోడ్డుకు నేను ఉమ్మడి రాష్ట్రంలో సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మంత్రి మహీధర్ రెడ్డిల సహకారంతో 2014లో రూ.20 కోట్లు మంజూరు చేయించా. 2014లో నిధులు మంజురైతే 11 ఏళ్ల పాటు ఎందుకు పనులు పూర్తి చేయలేక పోయారు. 11 ఏళ్ల తర్వాత మళ్లీ నేనే రివ్యూ చేయాల్సి వస్తుందంటే.. సదాశివ పేట ప్రజలు ఆలోచించాలి. ఉమ్మడి రాష్ట్రంలో 20 కోట్లు మంజూరైతే..11 సంవత్సరాలలో 15 కోట్లు ఖర్చు చేశారు. పనులు ఇప్పటికీ పూర్తి చేయలేక పోయారు. ఇంకా 5 కోట్లు పనులు మిగిలి ఉన్నాయి' అని జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. 'నా రివ్యులకు వచ్చే అధికారులు భయపడాల్సిన అవసరం లేదు. మీపై ఆఫీసర్లు ఎవరైనా ఏమైనా అంటే నా పేరు చెప్పిండి. గెలుపు, ఓటమి నన్ను ప్రభావితం చేయలేవు. నా రాజకీయ ప్రయాణం కష్టాలతో కూడుకున్నది. రాత్రుళ్లు జెండాలు కట్టి.. పగటి పూట ధర్నాలు చేసి ఎదిగిన చరిత్ర నాది. నేను కులం పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదు.. జనం మధ్య నుంచే వచ్చాను' అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

## లెఫ్టిస్ట్.. రైటిస్ట్ అనేది కాదు.. బ్యాలెన్స్ ముఖ్యం



**అమరావతి,:** లెఫ్టిస్ట్.. రైటిస్ట్ అనేది కాకుండా బ్యాలెన్స్ ముఖ్యం అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ.. నా గురించి నాకు ఏమి చెప్పుకోవాలో తెలియదు అన్నారు.. అయితే, తప్పనిసరిగా చెప్పగలను.. నేను రచయితను మాత్రం కాదు అన్నారు.. మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని సూచించారు.. భారతీయ ఆలోచనా విధానం నుంచి వచ్చినవాడిని.. లెఫ్టిస్ట్, రైటిస్ట్ అనేది కాకుండా.. బ్యాలెన్స్ ముఖ్యం అని వ్యాఖ్యానించారు.. చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకున్నా.. సూర్యుడిని కబళించింది పుస్తకంలో మాలతి అనే క్యారెక్టర్ లో ధైర్య సాహసాలు, మేధస్సు కనిపిస్తాయని తెలిపారు.. భారతీయ స్వాతంత్ర్యం, ఆనాటి సంస్కృతి, సంప్రదాయాలు పుస్తకంలో కనిపిస్తాయి.. మనది మాతృస్వామ్య వ్యవస్థ అందుకే మహిళలకు ఆది నుంచి పెద్దపీట వేస్తున్నాం అన్నారు పవన్ కల్యాణ్.. నేను పూజించేది దుర్గా దేవిని.. ప్రతి మహిళను దుర్గాదేవిగా భావిస్తాను అని వెల్లడించారు పవన్ కల్యాణ్.. మన దేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి.. జనసేన మహిళా విభాగానికి ఝాన్సీ వీరమహిళగా పేరు పెట్టాం అన్నారు. మా అమ్మ వంట గది నుంచే ప్రపంచాన్ని చూసిందన్నారు.. మా అమ్మ, వదిన పెంపకంలో పెరిగాను అని తెలిపారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది, అవి త్వరలో అమలు కాబోతున్నాయి అని వెల్లడించారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్..

# ఖర్చు ఎక్కువైనా మంచి వైద్యం అందాల్సిందే..

### నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలు ఉండాల్సిందే ఆరోగ్య సేవల్లో మరింత పారదర్శకత కోరుతున్న ప్రజలు

### ఫిక్కీ, ఈవై-పార్థనాన్ తాజా నివేదిక వెల్లడి

ఆరోగ్య సమస్య తలెత్తితే ఎక్కడ వైద్యం చేయించుకోవాలి అన్నది దాదాపు ప్రతి ఇంటా ఓ సవాలే. సమస్యకు సత్వర పరిష్కారంతో పాటు ఖర్చులు భారం కాకుండా నమ్మకమైన చికిత్స కోసం ఏ హాస్పిటల్ని, ఏ వైద్యుడిని సంప్రదించాలో సన్నిహితులు, స్నేహితుల సలహా తీసుకోవడమూ సహజమే. అయితే మన దేశంలో అత్యధికులు ఆరోగ్య సంరక్షణలో మరింత పారదర్శకతను కోరుకుంటున్నారు. ఈ మేరకు ఆరోగ్య సేవలు నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలకు (సర్టిఫైడ్) అనుగుణంగా లభిస్తే ప్రీమియం చెల్లించడానికి సైతం సిద్ధంగా ఉన్నారని ఓ నివేదిక చెబుతోంది.

### అధిక నాణ్యతకే ప్రాధాన్యం

ఫిక్కీ, ఈవై-పార్థనాన్ తాజా నివేదిక ప్రకారం.. మన దేశంలో వైద్యానికి సంబంధించిన సరైన సమాచారం మూడింట ఒక వంతు మందికి మాత్రమే సులభంగా లభిస్తోంది. బ్రాండ్ లేదా వైద్యుడికి ఉన్న పేరు ప్రఖ్యాతులపై 60%, నోటి మాటపై 79% మంది ఆధారపడుతున్నారు. 83% మంది రోగులు.. చికిత్స కోసం వెళ్లాల్సిన ఆసుపత్రి, ఎంచుకోవాల్సిన వైద్యుల ఎంపిక విషయంలో మార్గనిర్దేశం చేయడానికి నిష్పాక్షికమైన, అందుబాటులో ఉన్న సమాచారాన్ని కోరుకుంటున్నారు. ఇటువంటి సమాచారం కోరిన వారిలో దాదాపు 90% మంది సర్టిఫైడ్, అధిక-నాణ్యత గల ఆసుపత్రిలో వైద్యం కోసం ఎక్కువ చెల్లించేందుకు సిద్ధమని చెప్పారు.



### మహమ్మారి తర్వాత మారిపోయింది..

వైద్య సేవలు ఎక్కడ మెరుగ్గా ఉంటాయో తెలుసుకోవడానికి భారతీయులు.. బంధువులు, సన్నిహితులపై ఆధారపడుతున్నారు. దశాబ్దాలుగా దాదాపు ప్రతి ఇంటా ఈ తంతు సహజంగా జరుగుతోంది. అయితే కోవిడ్%-%19 మహమ్మారి తర్వాత పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయని నివేదిక చెబుతోంది. 'నిజంగా మంచి నాణ్యతతో వైద్యం లభిస్తుందా? ఏ ప్రాతిపదికన చెబుతున్నారు. నేను ఎలా గుర్తించాలి?' అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని నివేదిక పేర్కొంది. సేవల్లో పారదర్శకత కోసమే ఈ డిమాండ్ వస్తోందని తెలిపింది.

### వార్షిక వినియోగాన్ని మించి వ్యయం!

అందుబాటు ధరలో వైద్యం అన్నది ఒక ప్రధాన అడ్డంకిగా మిగిలిపోయిందని నివేదిక తెలిపింది. ప్రై వేట్ ఆసుపత్రిలో చేరితే సగటు ఖర్చు రూ.58 వేలు అవుతోంది. ఇది దాదాపు సగం భారతీయ కుటుంబాలు, 70 శాతం గ్రామీణ కుటుంబాల వార్షిక వినియోగ వ్యయాన్ని మించి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. రోగులు తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని ఆందోళన చెందుతుండడంతో ఇది సున్నితమైన అంశంగా పరిణమించింది. కాగా, 10% కంటే తక్కువ ప్రైవేట్ ఆసుపత్రులు, 2%లోపు డయాగ్నోస్టిక్ ల్యాబ్లు ఎన్ఏబీఎల్ గుర్తింపును కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది.

### పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

వైద్య సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి సమన్వయంతో కూడిన బహుముఖ ప్రయత్నం అవసరమని నివేదిక వెల్లడించింది. మెరుగైన వైద్య సేవలు, వ్యయాలను దృష్టిలో పెట్టుకోవడం, వినియోగదారుల సాధికారతను నొక్కి చెబుతూ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని సూచించింది. మెడికల్ రీయింబర్స్మెంట్, కనెక్టెడ్ ఎకోసిస్టమ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. సర్వేలో పాలుపంచుకున్న 90% మంది వైద్యులు నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.

### ఎవరెవరు పాల్గొన్నారంటే..

సర్వేలో భారత్కు చెందిన 40 నగరాల్లోని 250 ఆసుప త్రులు పాలుపంచుకు న్నాయి. వీటి మొత్తం పడకల సామర్థ్యం 75 వేల పైచిలుకు ఉంది. 1,000 మందికిపైగా రోగులు, 100 మందికిపైగా వైద్యులు, 70 మందికి పైగా సీఈవోలు, సీనియర్ వైద్యులు, నిర్వాహకులు, పెట్టుబడిదారుల నుంచి సమాచారం సేకరించి వాటి ఆధారంగా నివేదిక రూపొందించారు.

## విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదు



న్యూఢిల్లీ : విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. భారతదేశానికి దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్య కొంతమందికే ప్రత్యేక హక్కుగా మారకూడదని, అది స్వేచ్ఛకు పునాదిగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధి చెందే ప్రత్యామ్నాయ తయారీ వ్యవస్థను భారత్ నిర్మించాల్సి వుందని, ముందుకు సాగేందుకు పెరూ లేదా అమెరికా భాగస్వామ్యం మార్గం కావచ్చని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. దక్షిణ అమెరికాలోని విద్యార్థులతో సంభాషించిన వీడియోను కూడా జతచేశారు. విద్య విషయానికి వస్తే.. ఉత్సుకతతో, రాజకీయ లేదా సామాజికంగా ఎటువంటి భయం లేదా పరిమితులు లేకుండా బహిరంగంగా ఆలోచించేందుకు మరియు ప్రశ్నలు అడగేందుకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. విద్య స్వేచ్ఛకు పునాది అని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించే మరియు మన దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యావ్యవస్థ భారతదేశానికి అవసరమని ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీ పెరూలోని పొంటిఫికల్ కాథలిక్ యూనివర్శిటీ మరియు చిలీ యూనివర్శిటీల్లోని విద్యార్థులలో సంభాషించారని కాంగ్రెస్ పేర్కొంది. విద్య, ప్రజాస్వామ్యం, భౌగోళిక రాజకీయ అంశాలపై మరియు బహుళ ధ్రువ ప్రపంచంలో భారతదేశం నేడు ఎలా ముందుకు సాగాలి అనే అంశంపై సంభాషణల్లో దృష్టి సారించారని పార్టీ తెలిపింది. రాహుల్‌గాంధీ వారం రోజుల పాటు కొలంబియా, బ్రెజిల్, పెరూ మరియు చిలీ దేశాల పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.

## రాజ్యాంగం కారణంగానే ఐక్యంగా భారత్



న్యూఢిల్లీ : రాజ్యాంగం కారణంగానే భారత్ ఐక్యంగా ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. పొరుగుదేశాల్లో పౌర నిరసనలు, గందరగోళ పరిస్థితులు తలెత్తినప్పటికీ.. భారతదేశం బలంగా, ఐక్యంగా ఉండేలా రాజ్యాంగం హామీ ఇచ్చిందని అన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని రత్నగిరిజిల్లాలోని మందన్‌గడ్ తాలూకాలోని ఒక కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ”దేశం ఐక్యంగా ఉందని, అభివృద్ధి పథంలో పయనిస్తోంది. అంతర్గతంగా అత్యవసరపరిస్థితిని చూశాం. కానీ మనం బలంగా, ఐక్యంగా ఉన్నాము. దానికి కారణం డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం. రాజ్యాంగం కారణంగానే అల్లర్లు, నిరసనల వంటి పరిస్థితులు నెలకొన్న పొరుగుదేశాల కన్నా భిన్నంగా ఉండగలిగాము” అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త డా.బి.ఆర్.అంబేద్కర్ స్వస్థలమైన అంబాదావే ప్రాంతంలో కోర్టు భవనం నిర్మించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత 22ఏళ్లలో జడ్జీగా, నేను న్యాయవ్యవస్థ వికేంద్రీకరణకు మద్దతు ఇచ్చానని అన్నారు. అనేక న్యాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పూర్తయ్యేలా చూసుకున్నానని అన్నారు. కొల్హాపూర్ సర్క్యూట్ బెంచ్ (బాంబే హైకోర్టు), రెండేళ్లలో పూర్తయిన మందన్‌గడ్ కోర్టు భవనం తనకు పూర్తి సంతృప్తినిచ్చాయని అన్నారు. కలసాకారమైందని, మందన్‌గడ్ కోర్టు భవన నిర్మాణ ప్రాజెక్టును వేగవంతం చేసినందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి సిజెఐ కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదు : చైనా



బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 100శాతం సుంకాల బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదని చైనా ఆదివారం ధీటుగా బదులిచ్చింది. బెదిరింపులతో కాకుండా చర్చలతో విభేదాలను పరిష్కరించుకోవాలని అమెరికాకు సూచించింది. 'అమెరికా సుంకాలపై చైనా వైఖరి స్థిరంగా ఉంది' అని వాణిజ్య శాఖ ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ”మేము సుంకాల యుద్ధాన్ని కోరుకోవడం లేదు. కాని సుంకాలకు భయపడేది లేదు” అని పేర్కొంది. ఏవైనా ఆందోళనలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించింది. అమెరికా బెదిరింపులకు దిగితే.. తమ దేశ చట్టబద్ధమైన హక్కులు మరియు ప్రయోజనాలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇటీవలి వారాల్లో అమెరికా కొత్త ఆంక్షలను ప్రవేశపెట్టిందని, అమెరికా ఎగుమతి నియంత్రణలకు లోబడి ఉన్న చైనా కంపెనీల సంఖ్యను విస్తరించడం కూడా ఉంది. నవంబర్ 1 నుండి చైనా దిగుమతులపై ఇప్పటికే అమల్లో ఉన్న 30శాతం సుంకాలకు మరో 100శాతం అదనంగా విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ట్రంప్, సిసి అధ్యక్షతన గాజా శిఖరాగ్ర సమావేశం



కైరో : అక్టోబర్ 13న జరగనున్న గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరియు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా అల్-సిసి అధ్యక్షత వహించనున్నట్లు ఈజిప్ట్ కార్యాలయం తెలిపింది. సోమవారం మధ్యాహ్నం షర్మ్ ఎల్ -షేక్‌లో ఈ సమావేశం జరగనుంది. ఇరవైకి పైగా దేశాల నేతల భాగస్వామ్యంతో ఈ సమావేశం జరగనుందని ఈజిప్ట్ కార్యాలయం శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. గాజా భూభాగంలో యుద్ధాన్ని ముగించడం, మధ్య ప్రాచ్యంలో శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పేందుకు అవసరమైన ప్రయత్నాలను బలోపేతం చేయడం,ప్రాంతీయ భద్రత మరియు స్థిరత్వంతో కూడిన కొత్త శకానికి నాంది పలకడం ఈ సమావేశం లక్ష్యమని పేర్కొంది. యుఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లు హాజరుకానున్నారని తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ఈ సమావేశంలో పాల్గొంటారా లేదా అన్న అంశంపై స్పష్టత లేదు. అయితే ఈ సమావేశంలో పాల్గొనేది లేదని హమాస్ తేల్చిచెప్పింది. ఈ సమావేశంలో తమ భాగస్వామ్యం ఉండబోదని హమాస్ రాజకీయ విభాగ సభ్యుడు హసమ్ బద్రన్ తెలిపారు. గాజా శాంతి ఒప్పందంపై చర్చల కోసం గతంలో హమాస్ ప్రధానంగా ఖతార్ మరియు ఈజిప్ట్ మధ్యవర్తిత్వంతో వ్యవహరించిందని అన్నారు.

# ప్రకృతి ప్రతీకారం.. రైతులను ముంచిన రుతువులు

ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో నిరాశపరిచినా, చివర్లో విరుచుకుపడి రైతులను ముంచింది. జూన్‌లో వర్షాల మధ్య విరామాలు ఉండగా, తర్వాత ఉపరితల ఆవర్తనాలు, అల్ప పీడనాలు, ద్రోణాలతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్ర సగటు వర్షపాతం 740.6 మి.మి కాగా, 33 శాతం అధికంగా 988.3 మి.మి గా నమోదైంది.

### రుతువులు గతి తప్పి..

నైరుతి ఋతుపవనాలు తిరుగు ముఖం పట్టగా, అక్టోబర్ 15 లోపు పూర్తిగా నిష్క్రమించనున్నాయి. దేశ వ్యాప్తంగా వాతావరణ మార్పులు భూగోళానికి సవాల్ విసురుతున్నాయి. అధిక ఉష్ణో గ్రతలు ఒకవైపు, అకాల వర్షాలు మరొకవైపు ఈ రెండింటి దెబ్బకు రుతువులు గతి తప్పుతున్నాయి. ప్రకృతి పగబట్టి అన్నదాతల ఆరుగాలం శ్రమను ముంచేస్తోంది. 2022-23లో వేడి తీవ్రత సాధారణం కంటే 30 రెట్లు అధికంగా నమోదైంది. గత 40 ఏళ్లలో 30 శాతం జిల్లాల్లో తక్కువ వర్షపాతం, మరోవైపు కొన్ని జిల్లాల్లో అతివృష్టి పెరిగిందని గణాంకాలు తెలుపుతున్నాయి.

### అల్పపీడన ప్రభావంతో..

ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో నిరాశపరిచినా, చివరలో విరుచుకుపడి రైతులను ముంచింది. జూన్‌లో వర్షాల మధ్య విరామాలు ఉండగా, తర్వాత ఉపరితల ఆవర్తనాలు, అల్పపీడనాలు, ద్రోణాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. ప్రస్తుతం నైరుతి ఋతుపవనాలు తిరుగు ముఖం పట్టగా, అక్టోబర్ 15 లోపు పూర్తిగా నిష్క్రమించనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 137 మండలాల్లో అత్యధిక వర్షాలు (60% పైగా), 294 మండలాల్లో అధిక వర్షాలు (20-59%), 187 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ఇలా ప్రకృతి పగతో రైతులు విలవిలలాడుతున్నారు. ముందస్తు వర్షాలకూ, అధిక వర్షాలకూ ఇద్దీ పరిస్థితుల్లోనూ రైతన్నకు నష్టమే.

### ఇది కేవలం వ్యవసాయ సమస్య కాదు..



మొదట్లో పత్తి సాగు ఉత్సాహంగా సాగినప్పటికీ, రెండు నెలల వర్షాభావం పంటల ఎదుగుదల దెబ్బ తీసింది. ఇప్పుడు తిరిగి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి. పత్తి చేలల్లో మొలకలు వస్తున్నాయి, మొక్కజొన్న కుళ్లిపోతుంది, మిర్చి మొక్కలు కాయలతోనే కూలిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 45.47 లక్షల ఎకరాల్లో పత్తి, 6.44 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.2 లక్షల ఎకరాల్లో మిరప సాగు జరిగింది. పంటలపై క్రమ పద్ధతిలో వర్షాభావం- అతివృష్టి దెబ్బ తగిలి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. నీటితో నిండిన పొలాల్లో వేర్లు ఊపిరాడక పంటలు ఎండిపోతున్నాయి. పత్తిలో రసం పీల్చే పురుగులు, మొక్కజొన్నలో కాండం కుళ్లు వ్యాపించాయి. ఇది కేవలం వ్యవసాయ సమస్య మాత్రమే కాదు, వాతావరణ సంక్షో భానికి సంకేతం కూడా. అకాల వర్షాలు, భూకంపాలు, ఆమ్ల వర్షాలు ఇవన్నీ మానవజాతి మనుగడకే ముప్పు తెస్తున్నాయి. ఈ పరి ణామాలపై ప్రపంచ స్థాయిలో చర్చించి నివారణ చర్యలు చేపట్టడం అత్యవసరం.

### మానవ మనుగడను కాపాడాలంటే..

ప్రభుత్వాలు శీఘ్ర ప్రగతి పేరుతో సహజ వనరుల నాశనానికి దారితీసే పారిశ్రామికీకరణను నియంత్రించాలి. భూతాప ఉద్గారాలను తగ్గించే విధానాలు రూపకల్పన చేయాలి. వాతావరణ మార్పులను తట్టుకునే రకాల విత్తనాలను ప్రోత్సహించి, గ్రీన్‌హౌస్ సాగు, రక్షిత వ్యవసాయ పద్ధతులు విస్తరించాలి. రైతులకు కోల్డ్ స్టో రేజీలు, శీతల రవాణా వసతులు, మెరుగైన సరఫరా గొలుసు వ్యవస్థలు అందుబాటులో ఉండాలి. మానవ మనుగడను కాపాడే మార్గం ప్రకృతిని గౌరవించడం ద్వారానే సాధ్యం. ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు అందరూ తమ వంతు బాధ్యత నిబద్ధతతో నిర్వర్తించి నప్పుడే ఈ భూమిపై జీవకోటి నిలబడగలదు.

# 'బంగారు బొమ్మ రావేమే..



'బంగారు బొమ్మ రావేమే.. పందిట్లొ పెండ్లి జరిగేనే' అని పాత సినిమాలో ఒక పాట. అందమైన ఆడపిల్లలను బంగారుబొమ్మలా ఉందని చెబుతాం. ఒక్కరూపం వర్ణించటానికే కాదు, మంచి మనసున్న వారినీ బంగారంలాంటి మనసున్నోడు అనీ అంటాం. అంతేకాదు విలువైన సంబంధాలనూ బంగారంతోనే పోలుస్తాం. రూపంలో మెరిసేది బంగారమే, దాని విలువలోనూ మెరిసేది బంగారమే. అంటే ఇక మనిషిని కానీ, స్థితిని కానీ, విలువని కానీ ఉన్నతమైనదిగా చెప్పాలన్నపుడు బంగారమే ఉపమానంగా గుర్తుకువస్తుంది. ప్రపంచంలో అందరికీ సంపద రూపంగా కూడా ఉన్నది బంగారమే. అన్నిటికన్నా స్థిరమైన ఆస్తి రూపమూ బంగారం. ఇది డబ్బుకు పర్యాయపదం. పూర్వం రాజుల కాలంలో బంగారు నాణాలే నేటి కరెన్సీలా వాడుకలో ఉండేవి. ఇలాంటి బంగారం కథ చాలా ఏండ్ల క్రితందే. ఇప్పుడు బంగారం మరింత ధగధగ మెరిసిపోతున్నది. దాని మెరుపులకు సామాన్యులు దాని దగ్గరకే పోలేకపోతున్నారు. మార్కెట్‌లో బంగారం ధర చుక్కలను దాటిపోయింది. పది గ్రాములు ఒక లక్షా ముప్పయి వేల రూపాయలకు ఎగబాకింది. దాని విలువను మరింత పెంచుకుంది. ఇది దాని నిజమైన విలువనా! లేక వ్యాపార మాయజాలపు పర్యవసానమా అనేది ఆర్థిక నిపుణులు తేల్చాలి. ప్రపంచంలో అంతటికన్నా భారతీయులకు బంగారం అంటే తెగమోజు. సంపదకు, ఆస్తి పరత్వానికి చిహ్నంగా ప్రదర్శించడం గమనించవచ్చు. బంగారం లేకుండా పెండ్లి జరగటాన్ని ఇక్కడ మనం ఊహించలేము. బంగారాన్ని అలంకరణగా ఎక్కువగా వాడేది మహిళలే. ఇప్పుడు పురుషులు కూడా వాడుతున్నారు. అతి సామాన్యుల పెండ్లిలో కూడా, కనీసం తాళిబొట్టుకైనా బంగారం కావాల్సిందే. పెండ్లి మాత్రమే కాదు. ఆఖరుకు చనిపోయాక నోట్లో ఇంత బంగారం పెట్టే దహనం చేస్తారు. స్వర్ణం మీద మోహం సామాన్యమైనది కాదు. అందుకే, 'కీర్తి, కాంత, కనకం' వీటిపై మోహంతోనే యుద్ధాలు, రాజ్యాలు, కూలిపోవడాలు, మరణించడాలు అని వ్యవహారంలో అంటూ ఉంటారు. కనకమంటే ఇక్కడ డబ్బే. పదిహేడవ శతాబ్దాపు వేమన కూడా 'కులము గల్గువాడు, గోత్రంబు కలవాడు, విద్యచేత విర్రవీగువాడు, పసిడిగలుగు వాని బానిస కొడుకులు' అని అన్నాడు. పసిడి ఏదయినా చేయగలదని దానర్థం. ఇక్కడా పసిడి అంటే ధనమే. పసిడి అందరినీ ఆకర్షిస్తుంది. దేవుళ్లను కూడా వదిలిపెట్టలేదు. హిందూ దేవతలను చూస్తే, అందరూ స్వర్ణకాంతులతో మెరుస్తుంటారు. ఒంటినిండా నగలే ఉంటాయి. పురుషదేవతలూ సమృద్ధిగా స్వర్ణాలంకారాలతోనే దర్శనమిస్తారు. ఇక సంపదలు, ధనం సమకూర్చి పెట్టేందుకు ఒక ప్రత్యేక దేవతయే కలదు. రామాయణ కథలో వనవాసం చేస్తున్నప్పుడు, పర్ణశాల పరిసరాల్లో సీతకు బంగారు వర్ణంలో మెరిసిపోతున్న లేడిని చూసి, ఎంత అందంగా ఉందో అని, అది కావాలని రామున్ని కోరింది. ఆ కోర్కెనే రామునితో ఎడబాటుకు కారణమైంది. పసిడి వర్ణంపై మక్కువ అలాంటిది. 'పట్టిందల్లా బంగారం' కావాలని కోరుకోవడం ఎప్పుడో గ్రీకు పురాణాల కాలం నుండి ఉందని తెలుస్తుంది. కథలూ కనిపిస్తాయి. అయితే పన్నెండవ శతాబ్ధం నుండి ఉన్న సామెత. షెక్స్‌పియర్ -మార్చెంట్ ఆఫ్ వెన్నిస్‌లో వాడిన వాక్యం 'మెరిసేదంతా బంగారం కాదు' అని. అంటే మెరుస్తున్నట్టు కనపడేది, విలువైనదిగా అనిపించేది ప్రతిదీ బంగారం కాదని చెప్పడం. ఈ సామెత అన్నిటికీ వర్తిస్తుంది. ఇప్పటి రాజకీయాలకు మరీను. చాలామంది పైపై మెరుపులు మాటలు చూసి, విలువైన వారనీ, మంచివాడనీ మోసపోతుంటాం. బంగారమైతే గీటురాయిపై గీసి,అందులో స్వచ్ఛమెంతో చెప్పేయొచ్చు. కానీ మనుషులు, రాజకీయ నాయకుల గురించి తెలియాలంటే చాలా సమయం పడుతుంది. అప్పుడే హెచ్చరించాడు బద్దెన 'కనకపు సింహాసనమున, శునకమును కూర్చుండబెట్టి శుభలగమునన్, దొనరగ పట్టముగట్టిన, వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ' అనీ. కనకపు సింహాసనమంటే, ఇపుడు మన దేశానికి నాయకులుగా ఎవరినైతే ఎన్నుకుంటామో, వాళ్లు దేశంలోని సంపదను కాపాడే వారేనా? కాదా? సమర్థులా, కాదా! అని తెలుసుకోవాలి. బంగారం అసలైనదో కాదో తెలుసుకోలేకపోతే కొంతమాత్రమే నష్టపోతాం. కానీ దేశ సింహాసనంపై కూర్చోబెట్టే వాళ్లు కల్తీ అయితే దేశ సౌభాగ్యాన్నే కోల్పోతాం. అదలా ఉంచితే, బంగారం ఎంత స్వచ్ఛమైనదో తెలపటానికి మాత్రం మార్కెట్‌లో హాల్‌మార్క్ ఉంది. కేడిఎం అంటున్నారు. వీటిల్లో కూడా 92 శాతమే అసలైన బంగారం. కొనేటప్పుడు అంతా బంగారమే, అమ్మేటప్పుడే మారిపోతుంటది. ఇంతకుముందు వినలేదు కానీ ఈ మధ్య బంగారం కొనేదానికి కూడా ఒక తిథిని ఏర్పాటు చేశారు. అదే అక్షర తృతీయ రోజు బంగారం కొంటే ఇక భాగ్యమే భాగ్యమని ప్రచారం పెంచేశారు. బంగారమంటే ప్రేమ సామాన్య ప్రజలకే కాదు, కవులకు, పండితులకు కూడా వల్లమాలిన ప్రేమ. రాజుల కాలంలో అయితే కనకాభిషేకాలు చేయించుకునేవారు. స్వర్ణ కంకణాలు తొడిగేవారు. గండపెండేరాలు తొడిగి వారి పాండిత్యాన్ని గుర్తించేవారు. ఇప్పుడది లేదనుకో. బంగారం చేరితే, ధరిస్తే మనిషికి విలువ పెరుగుతుందని అనుకుంటారు. ఎంత బంగారం ఉన్నా మనిషంత, మంచి మనసంత ఏదీ తూగలేదు. బంగారం లాంటి మనిషి ఉండొచ్చు, కానీ మనిషిలాంటి బంగారం ఉండదు.

# ఇది గవాయ్‌పై దాడి కాదు.. భారత న్యాయ వ్యవస్థ గౌరవంపై దాడి!



భారతదేశంలోన్యాయవ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికత రాజ్యాంగ మౌలిక సూత్రాలలో ఒకటి. భారత అత్యున్నత న్యాయస్థానంలో కొన్ని రోజుల క్రితం చోటు చేసుకున్న అమానవీయ సంఘటన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కలచి వేసింది. అత్యున్నత న్యాయమూర్తిపై న్యాయవాది షూ విసిరేందుకు ప్రయత్నించడం కేవలం ఒక వ్యక్తిగత దుస్సాహసం మాత్రమే కాదు. ఇది భారత న్యాయ వ్యవస్థ సంస్థాగత అధికారంపై జరిగిన అత్యంత అసాధారణ దాడి. ఈ చర్య న్యాయపరమైన ధిక్కారం స్థాయిని దాటి, రాజ్యాంగ సమగ్ర స్ఫూర్తిని ధ్వంసం చేసే ప్రేరేపిత ప్రయత్నం గా కనిపిస్తుంది. దేశంలోని ప్రతి పౌరుడు, ఈ దారుణ చర్యను సీజేఐ గవాయిపై జరిగిన దాడిగా కాకుండా, భారత న్యాయ వ్యవస్థ సంస్థాగత సమగ్రతపై జరిగిన భయంకరమైన దాడిగా న్యాయ కోవిదులు భావిస్తున్నారు.

### కోర్టులో ఘర్షణలు కొత్తేమీ కాదు..

గత భారత ప్రధాన న్యాయమూర్తి డీ.వై. చంద్రచూడ్ కోర్టులో క్రమశిక్షణ, గౌరవం విషయంలో ఎటువంటి రాజీ పడలేదు. కోర్టు పద్ధతులను ధిక్కరించే వారిపై ఆయన చూపిన ఆగ్రహం చాలాసార్లు వ్యక్తమైంది. 2023లో అప్పటి సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడి బెదిరింపు ధోరణిని తిప్పికొట్టారు. ప్రధాన న్యాయమూర్తిని బెదిరించొద్దు, నా కోర్టు నుంచి వెళ్లిపోండి అంటూ సీజేఐ గట్టిగా హెచ్చరించారు. పలు సందర్భాల్లో కోర్టును బెదిరించే ప్రయత్నం చేసిన వారిని బయటకు పంపేందుకు ఆదేశించారు. పూర్వ సీజేఐ చేసిన వ్యాఖ్యలు, తీసుకున్న చర్యలు అప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందలేదు కానీ ఇప్పటి సందర్భం, వాదన, ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి ఘటన వేరు.

### సీజేఐపై అసాధారణ దాడి

సుప్రీంకోర్టులోని ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలో, కోర్టు కార్యకలాపాలు జరుగుతున్న సమయంలో న్యాయమూర్తిని భౌతికంగా అవమానించడానికి ప్రయత్నించడం అనేది న్యాయ వ్యవస్థ పవిత్రతకు భంగం కలిగించే దారుణ చర్య. అత్యున్నత న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని, మతపరమైన నినాదం చేస్తూ దాడికి ప్రయత్నించడం, ఉద్దేశ పూర్వకంగా చేసినట్లు ఉంది. ఈ చర్యపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (%ూజదీూ%) తక్షణమే స్పందించి, దీనిని న్యాయ స్వాతంత్ర్యంపై ప్రత్యక్ష దాడిగా తీవ్రంగా ఖండించింది. అయితే ఈ దాడి కేవలం సీజేఐ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం కాదు. న్యాయ వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీయడానికి, న్యాయమూర్తులు బెదిరింపులకు లోనవుతారనే సందేశాన్ని పంపడానికి ఈ చర్య ఉద్దేశించబడింది. న్యాయమూర్తులపై గౌరవం అనేది వారి వ్యక్తిగత అహంకారం కోసం కాదు.

### రాజ్యాంగ నైతికతపై దాడి!

న్యాయ వ్యవస్థ నిష్పక్షపాతంగా, నిర్భయంగా పనిచేయడానికి అది ప్రాథమిక అవసరం. ఈ దాడి సంస్థాగత గౌరవాన్ని కూలదోయడం ద్వారా న్యాయ నిర్ణయ ప్రక్రియను ప్రభావితం చేయాలనే అపసవ్య ధోరణిని సూచిస్తుంది. మత రాజకీయాల ద్వారా రాజ్యాంగ సంస్థలను భయపెట్టాలని, న్యాయ వ్యవస్థను మెజారిటీ భావజాలానికి లొంగదీసుకోవాలని ప్రయత్నించే ఒక ప్రమాదకరమైన రాజకీయ ఎజెండాలో ఈ చర్య భాగం. ఈ చర్య రాజ్యాంగ నైతికత స్థానంలో 'మెజారిటీ నైతికత'ను ప్రతిక్షేపించడానికి చేసిన ప్రయత్నంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. సుప్రీంకోర్టు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సామాజిక విప్లవ పత్రంగా పరిగణించబడుతున్న నేపథ్యంలో, ఒక న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకోవడం అనేది, న్యాయ వ్యవస్థను సమాజంలోని అణగారిన వర్గాల రక్షణ బాధ్యత నుండి నిరోధించడానికి చేసే ప్రయత్నమని న్యాయ నిపుణుల వాదన. రాజ్యాంగ 'సమానత్వ సూత్రం' అలాగే 'సామాజిక, ఆర్థిక న్యాయం' అనే భావనలను దెబ్బతీయాలని చూసే ప్రమాదకర ధోరణి ఇది.

### భౌతిక బెదిరింపుల నుండి కాపాడేది ఎలా?

న్యాయ స్వాతంత్ర్యం అనేది ప్రజాస్వామ్యానికి ఆధారం. ప్రతి పౌరునికి న్యాయమైన విచారణకు ప్రాథమిక హామీ. ఈ స్వాతంత్ర్యం రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడింది. భారత న్యాయ వ్యవస్థ అజేయతకు ప్రధాన ఆధారం మూల నిర్మాణం సిద్ధాంతం. ఈ సిద్ధాంతం కార్యనిర్వాహక, శాసన జోక్యం నుండి న్యాయ వ్యవస్థను కాపాడినప్పటికీ, ఈ దాడి, అంతర్గత లేదా సామాజిక-రాజకీయ శక్తుల నుండి వచ్చే భౌతిక బెదిరింపుల నుండి సంస్థాగత రక్షణ గోడలు ఎంత బలంగా ఉండాలో మరోసారి నిరూపించింది. సుప్రీంకోర్టు రాజ్యాంగపు అంతిమ సంరక్షణ కేంద్రం. ఇది ఆర్టికల్ 142 ద్వారా సంపూర్ణ న్యాయం అందించడానికి అపారమైన అధికారాన్ని కలిగి ఉంది. న్యాయమూర్తులను బెదిరించడం, దాడి చేయడం న్యాయవాద వృత్తి అత్యున్నత ప్రమాణాలకు విరుద్ధం. దాడికి పాల్పడిన వ్యక్తి న్యాయవాది కావడంతో, న్యాయవ్యవస్థ సమగ్రతను పరిరక్షించడంలో బార్ కౌన్సిల్ బాధ్యత మరింత పెరిగింది.

### వ్యవస్థ బలహీనపడలేదని నిరూపించి..

ఈ తీవ్రమైన రెచ్చగొట్టే చర్యకు గురైనప్పటికీ, ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ప్రదర్శించిన శాంతమైన సంయమనం, ఆదర్శప్రాయమైన నిగ్రహం వ్యవస్థాగత పరిపక్వతకు నిదర్శనం. తన విధులను గౌరవంగా కొనసాగించడం ద్వారా, వ్యవస్థ బలహీనపడలేదని, సంస్థాగత ధైర్యం చెక్కు చెదరలేదని ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ దాడి భారత న్యాయ వ్యవస్థ ప్రతిఘటన శక్తిని పరీక్షించింది తప్ప, దాని స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేకపోయింది. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవ్యవస్థ ధైర్యం గా తన బాధ్యతలను నిర్వర్తించాలని దేశం కోరుకుంటుంది.

# ఎండ వేడికి గుండె జాగ్రత్త!




గుండెజబ్బు ముప్పు కారకాలనగానే అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు వంటివే గుర్తుకొస్తాయి. అధిక ఉష్ణోగ్రత ప్రభావమూ తక్కువేమీ కాదు. ఇది రోగనిరోధక వ్యవస్థకు చేటు చేస్తుందని.. ఫలితంగా వాపు ప్రక్రియ పెరిగి, గుండెరక్తనాళాల ఆరోగ్యం దెబ్బతింటుందని తాజా అధ్యయన ఫలితాలు చెబుతున్నాయి. వేసవిలో అధిక వేడి మూలంగా వడదెబ్బ, నిస్త్రాణ, పిక్కలు పట్టేయటం, తలనొప్పి, చర్మం కమలటం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఆతే ఇవే కాదు.. ఇతరత్రా సమస్యల ముప్పూ పొంచి ఉంటుంది. ఉదాహరణకు- గుండెజబ్బులు. అప్పటికే గుండె జబ్బులతో బాధపడుతుంటే తీవ్రమవుతాయి కూడా. ఇంతకీ వేడికీ గుండెకూ ఏంటీ సంబంధం? వాపు ప్రక్రియే. గుండెజబ్బుల విషయంలో అధిక వేడిని అంతగా పట్టించుకోరు గానీ ఇదీ ముఖ్యమైన ముప్పు కారకమేనని అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ డేనియల్ డబ్ల్యూ. రిగ్స్ చెబుతున్నారు. వేసవిలో ఎండ ప్రభావానికి గురైనవారి రక్తంలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) సూచికల మోతాదులు పెరుగుతున్నాయని వివరిస్తున్నారు. అలాగే ఇన్‌ఫెక్షన్లతో పోరాడే బి కణాల సంఖ్య తగ్గటమూ గమనార్హం. రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యాలూ తగ్గుతున్నాయనటానికి ఇది నిదర్శనం. ఇన్‌ఫెక్షన్లు, గాలి ద్వారా వ్యాపించే జబ్బుల వ్యాప్తికి ఉష్ణోగ్రత, తేమ దోహదం చేస్తాయి. అంటే అధిక ఉష్ణోగ్రత ప్రభావంతో ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశమే కాకుండా వాపు ప్రక్రియతో ముడిపడిన గుండె జబ్బుల వంటి సమస్యల ముప్పూ పెరుగుతుందన్నమాట.

## నెలసరి నిలిచిందా గుండె మరింత జాగ్రత్త!



నెలసరి నిలిచిన (మెనోపాజ్) తర్వాత ఆడవారిలో గుండె ఆరోగ్యం ఊహించిన దాని కన్నా వేగంగా క్షీణిస్తున్నట్టు తాజా అధ్యయనంలో బయటపడింది. సాధారణంగా మగవారితో పోలిస్తే ఆడవారికి చిన్నవయసులో గుండెపోటు ముప్పు తక్కువ. కానీ నెలసరి నిలిచిన తర్వాత మగవారితో సమానంగా ముప్పు పొంచి ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. అయితే దీని కన్నా చాలా ఎక్కువగా ముప్పు పెరుగుతున్నట్టు ఇప్పుడు బయటపడింది. గుండెజబ్బు ముప్పు కారకాలు గల మగవారిని, నెలసరి నిలిచిన మహిళలను ఎంచుకొని పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. వీరంతా కొలెస్ట్రాల్‌ను తగ్గించే స్టాటిన్స్ వాడుతున్నవారే. గుండె రక్తనాళాల్లో ఎంత క్యాల్షియం పోగుపడిందో తెలిపే స్కోరును పరిశీలించగా.. మగవారిలో కన్నా నెలసరి నిలిచిన మహిళల్లో సగటున రెండు రెట్లు ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. నెలసరి నిలిచిన తర్వాత వీరిలో గుండె ఆరోగ్యం చాలా వేగంగా క్షీణిస్తున్నట్టు ఇది తెలియజేస్తోంది. తీవ్ర గుండె సమస్యల విషయంలో వీరికి స్టాటిన్స్ తగినంత రక్షణం కల్పించటం లేదని ఫలితాలు సూచిస్తున్నాయి. ఇంతకీ నెలసరి నిలిచిన తర్వాత ఆడవారిలో పూడికలు ఏర్పడే వేగం ఎందుకు పెరుగుతోంది? చాలావరకూ ఈస్ట్రోజెన్ మోతాదులు వేగంగా తగ్గటమే. స్త్రీ హార్మోన్‌గా భావించే ఈస్ట్రోజెన్ లైంగిక పరమైన అంశాల్లోనే కాకుండా ఇతరత్రా పనుల్లోనూ పాలు పంచుకుంటుంది. రక్తనాళాలు విప్పారేలా చూడటం వీటిల్లో ఒకటి. ఇలా అధిక రక్తపోటు ముప్పును తగ్గిస్తుంది. అంతేకాదు.. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పోగు పడకుండా, గట్టిపడకుండా కాపాడుతుంది. విశృంఖల కణాలనూ నిర్వీర్యం చేసి వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తలెత్తకుండా చూస్తుంది. నెలసరి నిలిచిన తర్వాత ఈస్ట్రోజన్ మోతాదులు తగ్గటం వల్ల ఇలాంటి రక్షణలన్నీ కొరవడతాయి. కొవ్వు కణజాలం, బరువు పెరగటం.. జీవక్రియల వేగం తగ్గటం, నిద్ర అస్తవ్యస్తం కావటం వంటివీ పొడసూపుతాయి. నిజానికి ఈ విషయం చాలాక్రితమే తెలిసినా ఎంతోమంది మహిళలకు దీని గురించి తెలియదనే చెప్పుకోవాలి. పూడికలు ఏర్పడే వేగం రెట్టింపు అవుతుందనే సంగతి ఇప్పుడు తేలటం మరింత ఆందోళన కలిగిస్తోంది. అందువల్ల గుండెజబ్బు ముప్పు కారకాలు గల పెద్దవయసు మహిళలు ఒక్క స్టాటిన్స్ మీదే ఆధారపడకుండా క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, కొవ్వు పదార్థాలు తగ్గించుకోవటం, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవటం, ఒత్తిడి తగ్గించుకోవటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చర్మంలో పార్కిన్సన్స్ గుట్టు



తల, చేతుల వంటి భాగాలను వణికించే.. నడక, చురుకుదనాన్ని తగ్గించే పార్కిన్సన్స్ జబ్బును, దీంతో ముడిపడిన సమస్యలను చిన్న చర్మం ముక్క పరీక్షతో గుర్తించొచ్చని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధకులు కనుగొన్నారు. త్వరగా చికిత్స చేయటానికి, సమస్య రకాల మధ్య తేడాలను కచ్చితంగా గుర్తించటానికిది తోడ్పడగలదని భావిస్తున్నారు. పార్కిన్సన్స్‌ను, దీంతో ముడిపడిన సమస్యలను నయం చేసే చికిత్సలేవీ లేవు. ఇవి సంక్లిష్టమైనవి కావటం.. వీటి లక్షణాలు ఇతర జబ్బులను పోలి ఉండటం వల్ల తరచూ పొరపడుతుంటారు. గుర్తించటమూ ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం ఆశలు రేకెత్తిస్తోంది. నిజంగా జబ్బుతో బాధపడేవారిని గుర్తించి, ప్రయోగ పరీక్షలు నిర్వహించటానికి.. త్వరగా కొత్త చికిత్సలను ఆవిష్కరించటానికి వీలుంటుందని ఆశిస్తున్నారు. చికిత్స తీసుకునేవారికీ సరైన మందులను సూచించటానికి తోడ్పడగలదు. పార్కిన్సన్స్, దీంతో ముడిపడిన సమస్యలను సైనుక్లీనోపతీస్‌గా పిలుచుకుంటారు. వీటిల్లో అల్ఫా-సైనుక్లీన్ అనే ప్రొటీన్ అస్తవ్యస్తమవుతుంది మరి. ఈ జబ్బులన్నీ భిన్నంగా ఉంటాయి. చికిత్సలూ వేరే. అయితే ఒకదాని లక్షణాలు మరోదానిలా కనిపించటం, వీటిని కచ్చితంగా గుర్తించే జీవ సూచికలు లేకపోవటం పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఇక్కడే కొత్త అధ్యయనం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ జబ్బులు గలవారి చర్మంలోని నాడీకణాల పోచల్లో ఫాస్ఫోరిలేటెడ్ అల్ఫా-సైనుక్లీన్ (పీ-ఎస్‌వైఎన్) ప్రొటీన్ పోగుపడుతుంది. అదీ జబ్బు తొలిదశలో, లక్షణాలు పైకి కనిపించటానికి చాలా ఏళ్ల ముందుగానే. శరీరంలోని వివిధ భాగాల నుంచి చర్మం ముక్కలను తీసి పరీక్షిస్తే ఇది బయటపడుతుంది. దీని ద్వారా 90% కచ్చితత్వంతో పార్కిన్సన్స్, దీంతో ముడిపడిన సమస్యలను గుర్తించొచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

## మహా మెగ్నీషియం!



మెగ్నీషియం గొప్ప పోషకం. ఇది గుండె లయ, కండరాల సంకోచాలు, రక్తపోటు అదుపు, ఎముక పుష్టి, శక్తిని పుట్టించటం వంటి 300కు పైగా అత్యవసర పనుల్లో పాలు పంచుకుంటుంది. అయినా చాలామందిలో మెగ్నీషియం మోతాదులు తక్కువగానే ఉంటుండటం గమనార్హం. దీన్ని తగినంత లభించేలా చూసుకోవటం పెద్ద కష్టమేమీ కాదు. మెగ్నీషియం చాలా ఆహార పదార్థాలతో సహజంగానే లభిస్తుంది. వయసు, లింగ భేదాన్ని బట్టి మనకు సగటున రోజుకు 310 నుంచి 420 మి.గ్రా. మెగ్నీషియం కావాలి. అలాగని మరీ కొలుచుకొని పదార్థాలను తినాల్సిన అవసరమేమీ లేదు. మెగ్నీషియంతో కూడిన పదార్థాల ఎంపికలో కాస్త జాగ్రత్తగా ఉంటే చాలు. గింజ పప్పులు, గింజలు: గింజ పప్పులు (నట్స్), గింజలు చిన్నవే గానీ మంచి పోషకాల గనులు. వీటిల్లో ప్రొటీన్లు, పీచు, ఆరోగ్యకర కొవ్వులతో పాటు మెగ్నీషియం వంటి ఖనిజాలూ దండిగా ఉంటాయి. సుమారు 30 గ్రాముల బాదంతో 80 మి.గ్రా., జీడిపప్పుతో 72 మి.గ్రా., వేరుశనగలతో 49 మి.గ్రా., గుమ్మడి గింజలతో 150 మి.గ్రా. మెగ్నీషియం లభిస్తుంది. చెంచాడు అవిసె గింజలు తీసుకుంటే 40 మి.గ్రా. అందినట్టే. అరకప్పు మొక్కజొన్న గింజలు తింటే 27 మి.గ్రా. లభిస్తుంది. పప్పులు: పప్పు దినుసులూ తక్కువేమీ కాదు. కంది, పెసర, శనగ, మినప వంటి పప్పుల న్నింటిలోనూ మెగ్నీషయం బాగా ఉంటుంది. అరకప్పు ఉడికించిన శనగలతో 60 మి.గ్రా., అనపగింజలతో 40 మి.గ్రా. లభిస్తుంది. పాలు, పెరుగు: పాలు, పెరుగు అనగానే క్యాల్షియమే గుర్తుకొస్తుంది. వీటిల్లో మెగ్నీషియం పాలూ ఎక్కువే. ఒక కప్పు పాలలో 27 మి.గ్రా., పావు కిలో పెరుగులో 42 మి.గ్రా. ఉంటుంది. కూరగాయలు, ఆకు కూరలు: మెగ్నీషియం విషయంలో ముదురు రంగు ఆకు కూరలూ గొప్పవే. అరకప్పు ఉడికించిన పాలకూరతో 78 మి.గ్రా. లభిస్తుంది. అలాగే కూరగాయల్లో అరకప్పు బఠానీల్లో 31 మి.గ్రా., బంగాళా దుంపల్లో 48 మి.గ్రా. ఉంటుంది.




# ఎండ వేడి చల్లగా!



వేసవి అనగానే సెలవుల కాలమే గుర్తుకొస్తుంది. సరదాగా బయటకు వెళ్లటం, షికార్లు చేయటం బాగానే ఉంటుంది గానీ వేడిని తట్టుకోవటమే కష్టం. అప్పుడే ఎండలు ఎలా భగ్గుమంటున్నాయో చూస్తూనే ఉన్నాం. రోజురోజుకీ పెరిగిపోతున్న వేడి కలవర పెడుతోంది. ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వేసవి వెంట బెట్టుకొచ్చే సమస్యలూ సరేసరి. చెమట ఎక్కువగా పోయటం వల్ల ఒంట్లో నీరు, లవణాలు తగ్గిపోతాయి. బలహీనత, నీరసం కమ్ముకొస్తాయి. దాహం తీర్చుకోవటానికి ఎక్కడపడితే అక్కడ తాగే నీటితో.. వేడి మూలంగా త్వరగా చెడిపోయే ఆహారంతో విరేచనాలు, కామెర్ల వంటి జబ్బులూ దాడిచేస్తాయి. విష జ్వరాల బెడదా తక్కువేమీ కాదు. కానీ ఆహార, విహారాల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవి బాధలను నివారించుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. సమస్యలు ఎదురైనా ఔషధాలు, చిట్కాలతో ఉపశమనం పొందొచ్చని భరోసా ఇస్తోంది. 'ఖాదీని యాత్మ మనః కాలో దిశస్య ద్రవ్య సంగ్రహః' అని శాస్త్రం చెబుతుంది. అంటే పంచ మహాభూతాలు (భూమి, జలం, వాయువు, అగ్ని, ఆకాశం), ఆత్మ, మనసు, దిక్కులు, కాలం.. ఇవన్నీ కలిసి మనకు కనిపించే అన్నింటినీ తయారుచేస్తాయని అర్థం. వీటిని కార్య కారణ ద్రవ్యాలనీ అంటారు. సృష్టిలోని ప్రతీదీ వీటితోనే ఏర్పడుతుంది. వీటిల్లో కాలం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆయా కాలాలు మన శరీరం మీద, ఆరోగ్యం మీద గణనీయమైన ప్రభావాన్ని చూపి స్తాయి. అందుకే ఆయా కాలాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయుర్వేదం నిర్దిష్టంగా చెబుతుంది. మనకు సంవత్సరంలో పన్నెండు మాసాలు, రెండు ఆయనాలు, ఆరు రుతువులు. ఉత్తరాయణంలో శిశిర, వసంత, గ్రీష్మ రుతువులు.. దక్షిణాయనంలో వర్ష, శరద్, హేమంత రుతువులు వస్తాయి. మనిషి శరీర బలాన్ని బట్టి ఆయుర్వేదం వీటిని ఆదాన, విసర్గ కాలాలుగానూ విభజిస్తుంది. ఉత్తరాయణాన్ని ఆదాన కాలంగా, దక్షిణా యనాన్ని విసర్గ కాలంగా పేర్కొంటుంది. విసర్గ కాలంలో సూర్యుడు తన శక్తిని భూమ్మీది సమస్త ప్రాణికోటికి అందిస్తాడు. అదే ఆదాన కాలంలో బలాన్ని వెనక్కి గ్రహిస్తుంటాడు. ఆదాన కాలంలో వచ్చే గ్రీష్మ రుతువులో వేడి పెరగటం వల్ల ఒంట్లో జల భూతం తగ్గుతుంది. ఫలితంగా నీరసం, దాహం పెరుగుతాయి. ఎండా కాలంలో ఒంట్లో శ్లేష్మం (కఫం) కరిగిపోయి జఠరాగ్నిని చల్లారుస్తుంది. దీంతో అగ్నిమాంద్యం తలెత్తి ఆకలి తగ్గటం, తిన్నది సరిగా జీర్ణం కాకపోవటం వంటివి మొదలవుతాయి. అన్ని వ్యాధులకూ మూలం అగ్నిమాంద్యమేనని ఆయుర్వేదం చెబుతుండటం గమనార్హం.



### తిండి సరిగా..

ఆహారం రుచిగా, శుచిగా ఉంటేనే ధాతువులకు బలం చేకూరుతుంది. కాబట్టి ఆహారం మీద శ్రద్ధ అవసరం. ఎండా కాలంలో పదార్థాలు త్వరగా చెడిపోతాయి కాబట్టి ఎక్కువసేపు బయట నిల్వ ఉంచివని తినొద్దు. అప్పుడే వండిన ఆహారం తినాలి. ఈ కాలంలో అగ్నిమాంద్యం వచ్చే అవకాశముంది కాబట్టి తేలికగా జీర్ణమయ్యే, నోటికి హితవుగా ఉండే ఆహారం తీసుకోవాలి. మితంగా నెయ్యి, నూనె వంటి స్నిగ్ధ పదార్థాలూ అవసరమే. వేసవిలో మధుర (తీపి) రసం మేలు చేస్తుంది. ఇది ఒంటికి బలాన్ని చేకూరుస్తుంది. కూరల విషయంలో దోసకాయ, పొట్లకాయ, బీరకాయ, సొరకాయ వంటి నీటితో కూడిన కూరగాయలు మేలు. బచ్చలి, పొన్నగంటి వంటి ఆకుకూరలూ శ్రేష్ఠమే. ద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, నారింజ పండ్లు నీటితో పాటు పోషకాలనూ అందిస్తాయి. మితంగా మామిడి పండ్లు, పుచ్చకాయ కూడా తినొచ్చు. పెరుగుతో భోజనం చేయకపోతే అసలు తిన్నట్టే అనిపించదు. అయితే వేసవిలో పుల్లటి పెరుగు తినొద్దు. ఇది పిత్తం ప్రకోపించేలా చేస్తుంది. తీయటి పెరుగు తినాలి. వేసవిలో చాలామంది ఐస్‌క్రీములు తింటుంటారు. ఇలాంటి చల్లటి పదార్థాలు హాయిని కలిగిస్తుండొచ్చు గానీ మరీ చల్లటివి తినొద్దు. అతి శీతల పదార్థాలు జీర్ణశక్తిని తగ్గిస్తాయి.

### పానీయ శక్తి

వేసవిలో చెమట రూపంలో ఒంట్లోంచి నీరు, లవణాలు ఎక్కువగా బయటకు వెళ్లిపోతాయి. అందువల్ల ఎప్పటికప్పుడు నీటిని భర్తీ చేసుకోవాలి. అయితే మరీ చల్లగా ఉండే నీటి కన్నా గది ఉష్ణోగ్రతలో లేదా కాస్త చల్లగా ఉండే కుండలో నీరు తాగటం మంచిది. కొన్నిరకాల పానీయాలూ ఉపయోగపడతాయి.

షడంగ పానీయం: ఇది ఔషధ పానీయం. సాధారణంగా దీన్ని జ్వరం వచ్చినవారికి సూచిస్తారు గానీ ఎండాకాలంలోనూ మేలు చేస్తుంది. తుంగ ముస్తెలు, పర్పాటకం, వట్టివేళ్లు, చందనం, సుగంధిపాల, శొంఠిని రాత్రిపూట నీటిలో నానబెట్టి.. మర్నాడు ఉదయం వేడి చేసి వడగట్టుకోవాలి. దీన్ని అప్పుడప్పుడూ కొద్దికొద్దిగా తాగాలి. ఇప్పుడు షడంగ పానీయం చూర్ణాన్ని కూడా అమ్ముతున్నారు. తీసుకున్న చూర్ణానికి 14 రెట్లు నీళ్లు కలిపి.. సగం మిగిలే వరకు కాచుకోవాలి. చల్లబడిన తర్వాత కొద్దికొద్దిగా తాగాలి. రసాలా: పెరుగులో చక్కెర, కాస్త యాలకుల పొడి కలిపి తీసుకోవటం మంచిది. ఇది ఒంటికి చలువనిస్తుంది. రాగ: దానిమ్మ పండ్ల రసంలో పెరుగు మీదుండే తేట లేదా చిక్కటి పాలు, చక్కెర కలిపి కొద్దికొద్దిగా తాగుతుంటే శరీర తాపం తగ్గుతుంది.

ఖాండవ: దానిమ్మరసంలో బాగా వండిన మాంసరసాన్ని (సూప్) కూడా కలిపి చేస్తే ఖాండవ పానీయం తయార వుతుంది. ఇందులో బెల్లం, కొద్దిగా మిరియాలు, యాలకులు, లవంగ, దాల్చిన చెక్క పొడులు కూడా వేసి.. చల్లగా చేసుకొని సాయంత్రం వేళల్లో తాగొచ్చు. మాంసరసం ఉండటం వల్ల శరీరానికి తగినంత పోషణ కూడా లభిస్తుంది. పుల్లటి దానిమ్మ మూలంగా నోటి హితవు కలుగుతుంది, జీర్ణక్రియ పెరుగుతుంది.

మజ్జిగ: పల్చటి మజ్జిగలో నిమ్మరసం పిండుకొని.. కొద్దిగా మిరియాల పొడి, సైంధవ లవణం కలిపి ఉదయం, సాయంత్రం ఒకో గ్లాసు తాగితే చెమట ద్వారా పోయిన నీరు, లవణాలు భర్తీ అవుతాయి. వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు.

నిమ్మరసం: నీటిలో నిమ్మరసం కలిపి తాగినా మంచిదే. ఇందులో కొద్దిగా ఉప్పు, చక్కెర కలిపితే ఇంకా మంచిది. వీలుంటే జిలకర, యాలకుల పొడులూ వేసుకోవచ్చు.

మామిడి పానీయం: మామిడి కాయను ఉడికించి, గుజ్జును తీయాలి. దీనికి తగినంత చక్కెర కలిపి ఉడికించి, పాకం చేసుకోవాలి. ఇందులో కొద్దిగా సైంధవ లవణం, యాలకుల పొడి కలిపి.. నిల్వ చేసుకోవాలి. అవసరమైనప్పుడు కొద్దిగా తీసుకొని, నీటిలో కలిపి పానీయంగా తాగితే మేలు చేస్తుంది.

పానకం: శ్రీరామనవమికి బెల్లంతో చేసే పానకం అందరికీ తెలిసిందే. ఇది దప్పికను బాగా తీరుస్తుంది. చలువ చేస్తుంది. శరీరానికి బలాన్నిస్తుంది.

ధనియాల నీరు: ముందురోజు రాత్రి ధనియాలను నీటిలో నానేసి, మర్నాడు ఉదయం తాగితే ఒంట్లో వేడి తగ్గుతుంది.

విహారంలో జాగ్రత్త

ఎండలోకి ఎక్కువగా వెళ్లకూడదు. ఒకవేళ వెళ్తే శరీరానికి ఎండ నేరుగా తగలకుండా చూసుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి. తలకు రుమాలు చుట్టుకోవాలి. అలాగే లేత రంగు దుస్తులు ధరించాలి. ఉదయం శరీరానికి నువ్వుల నూనె రాసుకొని, తర్వాత స్నానం చేస్తే చల్లదనం లభిస్తుంది. స్నానం చేసిన తర్వాత అరగదీసిన గంధాన్ని పూసుకోవాలి. నుదురు, పొట్ట, ఛాతీ మీద చందనం రాసుకుంటే శరీరంలోంచి ఉష్ణం త్వరగా బయటకు వెళ్లిపోతుంది. రాత్రి పడుకునే ముందు మాడుకు, పాదాలకు నువ్వుల నూనె రాసుకుంటే మంచి ఉపశమనం కలుగుతుంది. నిద్ర బాగా పడుతుంది. కారులో ప్రయాణించేవారు తుంగ ముస్తల పొడిని ఫిల్టర్ కాగితంలో చుట్టి లోపల పెట్టుకోవచ్చు. ఇది గాలిని సుగంధమయం చేయటమే కాకుండా ఎండదెబ్బ తగలకుండానూ కాపాడుతుంది. ముస్తల పొడికి చందనాన్నీ కలిపితే దోమలు దరిజేరకుండా చూసుకోవచ్చు.

### సమస్యలు- చిట్కాలు, ఔషధాలు

ఎండాకాలంలో కొన్ని జబ్బులు ప్రత్యేకించి కనిపిస్తుంటాయి. కొన్ని చిట్కాలు, ఔషధాలతో వీటిని తగ్గించుకోవచ్చు.

తలనొప్పి: నుదుటికి గంధం పూతను రాసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. చిన్న గుడ్డలో రెండు మూడు చుక్కల జీవనధార తైలాన్ని వేసి వాసన చూసినా మేలే.

అతిసార (విరేచనాలు): దీన్ని అసలే నిర్లక్ష్యం చేయొద్దు. ఎండాకాలంలో మామూలుగానే ఒంట్లో నీరు తగ్గుతుంది. విరేచనాలతో మరింత ఎక్కువగా తగ్గుతుంది. కాబట్టి సత్వర చికిత్స అవసరం. దీనికి గంగాధర చూర్ణం.. కుటజ ఘనవటి, కర్పూర రస మాత్రలు.. బిల్వ అవలేహ్యం, కుటజ అవలేహ్యం ఔషధాలు ఉపయోగపడతాయి.

వడదెబ్బ: మజ్జిగలో ఉల్లిపాయ కలిపి తీసుకుంటే ఎండ దెబ్బ తగలకుండా చూసుకోవచ్చు. చద్దన్నమూ మేలు చేస్తుంది. అయితే రాత్రి అన్నంలో నీరు పోసి పొద్దున లేచి తినటం కాదు. రాత్రిపూట తాజా అన్నంలోనే పాలు పోసి, కొద్దిగా పెరుగు వేసి తోడు పెట్టాలి. అలాగే మిరపకాయ, ఉల్లిపాయ వేసి మూత పెట్టాలి. మర్నాడు ఉదయం ఉప్పు కలిపి తినాలి. ఇది వడదెబ్బ తగలకుండానే కాదు, మానసిక స్థితి అస్తవ్యస్తం కాకుండానూ కాపాడుతుంది.

గులాబీ రెక్కలు, ప్రవాళ భస్మం కలిపి చేసిన గుల్కండ్ విత్ ప్రవాళ కూడా మంచిదే. దీన్ని రోజూ ఉదయం, సాయంత్రం ఒక చెంచా చొప్పున తీసుకుంటే వడదెబ్బతో పాటు చర్మం నలుపెక్కటాన్నీ నివారించుకోవచ్చు.

చర్మ సమస్యలు: ఎండ తగిలిన చోట చర్మం నల్లబడటం చూస్తూనే ఉంటాం. ఇలాంటివారు సాయంత్రం వేళ చెంచాడు పులిసిన పెరుగులో కాస్త పసుపు, చందనం, నిమ్మరసం కలిపి.. ముఖం, చేతులు, మెడ, పాదాలకు రాసుకోవాలి. అరగంట తర్వాత స్నానం చేస్తే నలుపు తగ్గే అవకాశముంది. కొబ్బరినూనెలో గంధాన్ని కలిపి చర్మానికి రాసుకుంటే చెమట కాయల వంటి సమస్యలు తగ్గటానికి తోడ్పడుతుంది.

కామలా (కామెర్లు): ఇది వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారం తినాలి. వేపుళ్లు, నూనె పదార్థాలు తగ్గించాలి. మిరియాలు వాడొద్దు. దీనికి కటుక రోహిణి, గుంట గలకర ఉపయోగపడతాయి. అలాగే నేల ఉసిరి మొక్కను దంచి చిన్న ఉండగా చేసుకొని తీసుకుంటే కామెర్లు తగ్గుతాయి. ఆరోగ్యవర్ధిని మాత్రలూ మేలు చేస్తాయి.

కళ్లకలక: దీనికి త్రిఫల కషాయం ఉపయోగపడుతుంది. గిన్నెలో రెండు చెంచాల త్రిఫల చూర్ణం తీసుకొని.. దీనికి ఏడు రెట్లు నీరు కలపాలి. గిన్నెను పొయ్యి మీద పెట్టి సగం అయ్యేవరకు మరిగించాలి. చల్లబడ్డాక గుడ్డతో కషాయాన్ని వడగట్టి తరచూ కళ్లను కడుక్కోవాలి. సప్తామృత లోహం మాత్రలను ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఒక్కోటి వేసుకోవచ్చు. త్రిఫలా ఘృతాన్ని ఉదయం, రాత్రి ఒకో చెంచా తిన్నా మంచిదే.

విషజ్వరాలు: వేసవిలో విషజ్వరాలూ వస్తుంటాయి. జలుబు (ప్రతిశ్యాయ) తగ్గటానికి శీతోపలాది చూర్ణం, హరిద్రకాండ, లక్ష్మీవిలాస రసం ఉపయోగపడతాయి. జ్వరాలకైతే సుదర్శన చూర్ణం, సుదర్శన ఘనవటి, ఆయుష్ 64, కాలమేఘ వంటి ఔషధాలు మేలు చేస్తాయి.

అన్ని రుతువులకూ కరక్కాయ

ఆరోగ్య సంరక్షణకు కరక్కాయ (హరితకి) చూర్ణం ఎంతో మేలు చేస్తుంది. దీన్ని ఆయా రుతువుల్లో ఆయా అనుపానాలతో తీసుకోవాల్సి ఉంటుంది. శిశిరంలో పిప్పలి, వసంతంలో తేనె, గ్రీష్మంలో బెల్లం, వర్షంలో సైంధవ లవణం, శరద్‌లో చక్కెర, హేమంతంలో శొంఠితో కలిపి తీసుకోవాలి. కరక్కాయ చూర్ణానికి రెండింతల అనుపానాలను కలిపి రోజుకు ఒక్కసారే సాయంత్రం వేళ తీసుకోవాలి. ఇది ఆయా రుతువుల్లో దోషాలు వికృతం కాకుండా కాపాడుతుంది. జబ్బుల బారిన పడకుండా రక్షిస్తుంది. జబ్బులు వచ్చినా త్వర్గా కోలుకునేలా చూస్తుంది. అయితే సంతానం కోసం ప్రయత్నిస్తున్న దంపతులు

# మరగకాగిన నూనెలో వేపుళ్లా... వద్దంటే వద్దు!

మరగకాగిన నూనెలో ముంచి తీసే వేపుడు వంటకాలు ఆరోగ్యానికి అస్సలు మంచివి కావని వైద్యపరిశోధనా రంగం హెచ్చరిస్తోంది. ఎందుకిలా? ఏమిటి వీటితో నష్టం?వివరాలు మీ కోసం! పళ్లెంలో వేపుడు ముక్కలు చూస్తూనే నోట్లో నీళ్లూరిపోతుంటాయి. కమ్మగా కరకరలాడుతూ.. కాస్త కారంకారంగా ఉండే వేపుడు కూర వడ్డిస్తానంటే వద్దనే వాళ్లు ఎవరు? ఈ వేపుళ్లను వేగంగా వండెయ్యొచ్చు. పెద్ద ఖర్చూ అవ్వదు. పైగా అంతా ఇష్టంగా తింటారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా హోటళ్లలో, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఈ వేపుడు వంటకాలదే తొలి దర్శనం! అలూ చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్.. ఫ్రైడ్ ఫిష్.. చికెన్ స్ట్రిప్స్.. చీజ్ స్టిక్స్.. రుచి విషయంలో వీటి గురించి మరో ఆలోచనే అక్కర్లేదు. కానీ మరగకాగిన నూనెలో ముంచి తీసే వేపుళ్లతో చాలా నష్టం ఉంది.



### క్యాలరీల తంటా

వేపుడు కూరల నుంచి వచ్చే క్యాలరీలు చాలా ఎక్కువ. ఎందుకంటే ముక్కలను వేడివేడి నూనెలో ముంచి తీసినప్పుడు వాటిలో ఉండే నీరంతా ఆవిరైపోతుంది, ఇదే సమయంలో అవి నూనెను బాగా పీల్చుకుంటాయి. నూనె వంటి కొవ్వుల నుంచి మనకు అందే శక్తి (అంటే క్యాలరీలు) చాలా చాలా ఎక్కువ. అందుకే ఉడికించటం, నిప్పుల మీద కాల్చటం వంటి ఇతరత్రా పద్ధతుల్లో వండిన వాటికంటే నూనె వేపుళ్ల నుంచి మనకు చాలా ఎక్కువ క్యాలరీల శక్తి అందుతుంది. చిన్న ఉదాహరణ చూద్దాం. 100 గ్రాముల బంగాళదుంప ముక్కలను ఉడికించామనుకోండి. దాన్నుంచి మనకు దాదాపు 93 క్యాలరీల శక్తి అందుతుంది, కొవ్వు పెద్దగా ఉండదు. అదే ఆలూ ముక్కలను వేడివేడి నూనెలో వేసి బాగా కరకరలాడేలా వేయించామనుకోండి (డీప్ ఫ్రై). వాటి నుంచి దాదాపుగా 17 గ్రాముల కొవ్వు, 319 క్యాలరీల శక్తి అందుతాయి. అలాగే 100 గ్రాముల చేప ముక్కలను ఉడికిస్తే వాటి నుంచి 105 క్యాలరీల శక్తి, 1 గ్రాము కొవ్వు మాత్రమే అందుతాయి. అదే చేప ముక్కలను నూనెలో వేయిస్తే 232 క్యాలరీల శక్తి, 12 గ్రాముల వరకూ కొవ్వు అందుతాయి. కాబట్టి మనం వండే పద్ధతి వల్ల కొవ్వు, క్యాలరీలు పెరిగిపోతాయని, తరచూ వేపుళ్లను తింటుంటే దీనివల్ల వూబకాయం, మధుమేహం వంటి చాలా రకాల సమస్యలు పొంచి ఉంటాయని గుర్తించాలి.

### జబ్బులూ రుచి చూడాల్సి రావచ్చు!

గుండె జబ్బులు: వేపుడు పదార్థాలు ఎంత తరచుగా తింటుంటే గుండె జబ్బుల ముప్పు అంత ఎక్కువగా పెరుగుతోందని ఇటీవలి కాలంలో జరిగిన రెండు అతి పెద్ద అధ్యయనాల్లో గుర్తించారు. తరచూ వేపుళ్లు తింటున్న వారిలో హైబీపీ సమస్య ఎక్కువగా ఉంటోంది, మరోవైపు మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) స్థాయులు ఉండాల్సినంత ఉండటం లేదు. ఈ రెండూ గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.

మధుమేహం:వేపుడు పదార్థాలను వారానికి ఒకసారి తింటున్న వారితో పోలిస్తే- వారానికి 4-6 సార్లు తింటున్న వారిలో మధుమేహం వచ్చే ముప్పు 39% అధికంగా ఉంటోంది. వేపుడు పదార్థాల్లో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్ తరహా కొవ్వుల వల్ల బరువు పెరగటంతో పాటు ఆకలిని నియంత్రించే హార్మోన్లు కూడా అస్తవ్యస్తమైపోతున్నాయని, ఇది మధుమేహం, వూబకాయాలకు దారి తీస్తోందని గుర్తించారు.

క్యాన్సర్లు: వండేప్పుడు ఆహారపదార్థాలను అత్యధిక ఉష్ణోగ్రతల వద్దకు తీసుకువెళుతున్నప్పుడు దానిలో 'అక్రిలమైడ్' అనే విషతుల్యం తయారవుతుంది. పొగలొస్తున్న నూనెల్లో వేయించటం, కణకణ మండే నిప్పుల మీద కాల్చటం, మాడ్చటం వంటివన్నీ ఈ రకమైన రసాయనిక చర్యకు ఆస్కారం ఇస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా ఆలుగడ్డల వంటి వాటిలో ఉండే పిండిపదార్థాలు, చక్కెరలు, ఆస్పరాజిన్ అనే అమైనో ఆమ్లం- ఇలాంటి వాటన్నింటి మధ్యా రసాయన చర్యలు జరిగి 'అక్రిలమైడ్' తయారవుతోంది. ఇది చాలా రకాల క్యాన్సర్లకు కారణమవుతోందని జంతువులపై జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది. దీని ప్రభావం మనుషుల మీద ఎలా ఉంటోందన్న దిశగా ప్రస్తుతం పరిశోధనలు జరుగుతున్నాయి. వేపుళ్ల వల్ల క్యాన్సర్ రాదని మాత్రం ఇంత వరకూ ఎవరూ నిర్ధారించలేదు.

### ట్రాన్స్ ఫ్యాట్స్ తిప్పలు

వంట నూనెలను మరగ కాచినప్పుడు అధిక ఉష్ణోగ్రతల వద్ద దానిలో రసాయనిక స్వభావం మారిపోయి అవి 'ట్రాన్స్ ఫ్యాట్స్' రకం కొవ్వులుగా మారిపోతాయి. ఈ తరహా కొవ్వులను మన శరీరం తేలికగా అరిగించుకోలేదు. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి చాలా రకాల ఆరోగ్య సమస్యలు బయల్దేరతాయి. బయట ప్యాకెట్లలో దొరికే వేపుడు పదార్థాలతో కూడా ఈ రకం సమస్య తప్పదు. పైగా ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు తయారీదారులు వాటిని అధిక పీడనంతో హైడ్రోజెన్ వాయువును ఉపయోగించి ప్రత్యేక పద్ధతిలో వండుతారు. దీన్నే 'హైడ్రోజినేషన్' అంటారు. దీనివల్ల కూడా ఆయా వేపుడు పదార్థాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్ తరహా కొవ్వుల స్థాయి పెరిగిపోతుంది. మరో పెద్ద సమస్య ఏమంటే- వంట నూనెలను మన ఇళ్లలోనూ, హోటళ్లలో కూడా ఒక్కసారే వాడరు. అవసరమైనప్పుడల్లా మరగకాచి వండుతుంటారు, మళ్లీ భద్రపరుస్తుంటారు. ఇలా ఒకసారి కాచిన నూనెనే మళ్లీ మళ్లీ వేడి చేస్తుండటం వల్ల వాటిలోని ప్రమాదకర ట్రాన్స్ ఫ్యాట్స్ స్థాయులు మరింతగా పెరిగిపోతున్నాయని పరిశోధకులు స్పష్టంగా గుర్తించారు. వేపుళ్లు వండాలంటే నూనెను విపరీతంగా కాచక తప్పదు, ఆ నూనెతో ఈ తరహా అనారోగ్యకరమైన ముప్పులూ తప్పవు.

### మనమేం చెయ్యాలి

వేపుడు పదార్థాలను మరీ తరచుగా తినకుండా ఉండటం అత్యుత్తమం. ఎప్పుడన్నా ఒకసారి తింటే ముప్పు మరీ అంత ఎక్కువగా ఉండదు.పని తేలిక అవుతుందని, వంటకాలు రుచిగానూ ఉంటాయని ప్రతి కూరనీ నూనెలో పోసి వేయించెయ్యకుండా... ఇతరత్రా వంట పద్ధతులపైనా దృష్టి పెట్టాలి. ముఖ్యంగా ఇగురు కూరలు, ఉడికించిన వంటకాలను కూడా రుచికరంగా చేసుకునే పద్ధతులు తెలుసుకోవాలి. మరీ ఎప్పుడన్నా కావాలనుకుంటే వేపుళ్లను ఓవెన్‌లోనో, ఎయిర్ ఫ్రైయర్ల వంటి వాటిలోనో చేసుకుంటే- నూనెలో ముంచి తియ్యాల్సిన పని లేకుండానే ముక్కలు కరకరలాడతాయి!

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620